సమస్త ప్రక్షాళనం

# సత్యమేవ జయతే

తెలుగు దినపత్రిక

- ధర్మం నిలబడాలి, సత్యం గెలవాలి, సత్యం మాత్రమే గెలవాలి జైహింద్

ప్రచురణ : సంగారెడ్డి, సంపుటి : 01 సంచిక : 145, ఎడిటర్ : జె. భాస్కర్, మంగళవారం23-06-2026 పేజీలు : 12 వెల : 2/-



## అన్ని వసతులతో ఆదిలాబాద్

# ఎయిర్‌పోర్ట్‌ను అభివృద్ధి చేయండి...

- కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్ తో సీఎం రేవంత్ రెడ్డి భేటీ
- కార్గో.. ఎంఆర్‌వో వసతులు కల్పించాలి...
- హ్యాంగర్ ఏర్పాటుకు అత్యంత అనుకూలం..
- దేవరకద్రలో డీఆర్‌డీవో ప్రాజెక్టు మంజూరు చేయండి..
- రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వినతి
- గాంధీ సరోవర్ ప్రాజెక్టుకు భూములు బదలాయించినందుకు కృతజ్ఞతలు తెలిపిన సీఎం




ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిల్లీ పర్యటన కొనసాగుతోంది. పర్యటనలో భాగంగా రైల్వే మంత్రి అశ్వీనీ వైష్ణవ్‌తో సీఎం భేటీ అయ్యారు. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డితో కలిసి ఆయన రైల్వేమంత్రితో రైల్‌భవన్‌లో సమావేశం అయ్యారు. హైదరాబాద్ మెట్రో ఫేజ్-2 అనుమతుల అంశంపై ఆయనతో చర్చించారు. ఐఆర్‌ఎఫ్‌సీ రుణ నిధుల విడుదలకు సంబంధించిన అంశాలపై కూడా సమీక్షించినట్లుగా సమాచారం. ఇటీవల కేంద్రమంత్రి కిషన్ రెడ్డికి సీఎం రేవంత్ రెడ్డి బహిరంగ లేఖను రాసిన విషయం తెలిసిందే. హైదరాబాద్ నగరంలో మెట్రో రైలుకు ఐఆర్‌ఎఫ్‌సీ రుణం త్వరగా వచ్చేవిధంగా చూడాలని లేఖలో కోరిన విషయం తెలిసిందే. రైల్వేమంత్రి అశ్వీనీ వైష్ణవ్‌తో భేటీ ఏర్పాటు చేయించాలని విజ్ఞప్తి చేశారు. ఈ క్రమంలోనే ముగ్గురు సమావేశం అవ్వడం ప్రాధాన్యం సంతరించుకుంది.

రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో సీఎం రేవంత్ రెడ్డి భేటీ : అంతకు ముందు, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు. ఆయనతో దాదాపు 20 నిమిషాల పాటు పలు అంశాలపై చర్చించారు. గాంధీ సరోవర్ ప్రాజెక్టుకు సంబంధించిన రక్షణభూములు బదలాయించినందుకు రేవంత్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. దేశ సమగ్రత, రక్షణకు సంబంధించిన అంశమైనందువల్ల ఆదిలాబాద్‌లో వాయుసేన విమానాశ్రయానికి

మిగతా 2లో

సమస్త ప్రక్షాళనం -ఢిల్లీ

భారత వాయు సేన ఆధ్వర్యంలో నిర్మించనున్న ఆదిలాబాద్ ఎయిర్‌పోర్ట్‌ను అన్ని వసతులతో అభివృద్ధి చేయాలని రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఢిల్లీలోని రక్షణ శాఖ కార్యాలయం కర్తవ్య భవన్‌లో రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ తో ముఖ్యమంత్రి రేవంత్ సోమవారం భేటీ అయ్యారు. ఈ సందర్భంగా గాంధీ సరోవర్ ప్రాజెక్టుకు రక్షణ శాఖ భూములు బదలాయించినందుకు కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.



2లో

## లఖ్‌నవూలో ఘోర అగ్నిప్రమాదం

# 15 మంది మృతి!

-మరికొందరు అభ్యర్థులు భవనంలోపల చిక్కుకున్నారని భావిస్తున్న పోలీసులు

పూర్నియాలోని కోచింగ్ సెంటర్‌లో చెలరేగిన మంటలు..

పూర్తిగా కాలిపోయిన రెండు అంతస్తుల భవనం..

ప్రాణభయంతో కోచింగ్ సెంటర్ భవనం పైనుంచి దూకిన విద్యార్థులు..

## 'వెయ్యేళ్ల భవిష్యత్తుకు పునాది వేస్తున్నాం- భారత్ ఒక నమ్మకమైన శక్తి'- ప్రధాని మోదీ



2

- - భారత్ ఒక నమ్మకమైన శక్తి'
- ప్రధాని మోదీ కీలక వ్యాఖ్యలు
- రిపబ్లిక్ టీవీ సమిట్ 2026లో ప్రధాని నరేంద్ర మోదీ కీలక వ్యాఖ్యలు
- 'నేషన్ ఫస్ట్' విధానంతోనే భారత్ ఎదుగుతోందన్న ప్రధాని-

## రోప్‌వేతో భువనగిరి కోటకు కొత్త ఆకర్షణ.. అక్టోబర్ నాటికి సిద్ధం



2లో

- భువనగిరి కోటలో మంత్రి జూపల్లి పర్యటన
- అక్టోబర్ 2లోగా పనులు పూర్తి చేయాలని ఆదేశం
- రూ.56.81 కోట్లతో అభివృద్ధి పనులు
- 1,020 మీటర్ల పొడవైన రోప్‌వే నిర్మాణం




2లో

## నేను కేసీఆర్ అంత మంచోణ్ని కాదు.. వచ్చే ఐదేళ్లు సినిమా చూపిస్తా: కేటీఆర్

## క్యాన్సర్‌పై ఉమ్మడి పోరాటం


## జరపాలి: దామోదర రాజనర్సింహ



-క్యాన్సర్‌పై సమిష్టి పోరాటానికి మంత్రి దామోదర పిలుపు

-తెలంగాణలో ఏటా 55 వేల కొత్త క్యాన్సర్ కేసులు నమోదు

-క్యాన్సర్‌ను నోటిఫైయబుల్ వ్యాధిగా ప్రకటించిన ప్రభుత్వం



## నీటి వాటాపై రాజీపడే ప్రసక్తే లేదు: ఆర్డీఎస్, తుంగభద్ర జలాలపై ఉత్తమ్ కుమార్ రెడ్డి

-నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులతో ఉత్తమ్ సమీక్ష

-తెలంగాణ రైతుల ప్రయోజనాలను కాపాడుకునేందుకు అన్ని చర్యలు తీసుకుంటామన్న ఉత్తమ్

-జలవివాదాలపై సమగ్ర నివేదిక సిద్ధం చేయాలని ఆదేశాలు


## ఖతార్ గ్యాస్ ప్లాంట్ పేలుడులో 12 మంది భారతీయుల సజీవ దహనం

-బర్జన్ గ్యాస్ ప్లాంట్‌లో రాత్రి భారీ పేలుడు

మృతి చెందిన 13 మందిలో 12 మంది భారతీయులే

-మరో 66 మంది కార్మికులకు తీవ్ర గాయాలు

-మృతదేహాలను స్వదేశానికి రప్పించేందుకు భారత రాయబార కార్యాలయం చర్యలు



2లో

# అన్ని వసతులతో ఆదిలాబాద్ ఎయిర్‌పోర్ట్‌ను అభివృద్ధి చేయండి...

దిల్లీ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి నేడు రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో భేటీ అయ్యారు. ఆయనతో దాదాపు 20 నిమిషాల పాటు పలు అంశాలపై చర్చించారు. గాంధీ సరోవర్ ప్రాజెక్టుకు సంబంధించిన రక్షణభూములు బదలాయించినందుకు రేవంత్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. దేశ సమగ్రత, రక్షణకు సంబంధించిన అంశమైనందువల్ల ఆదిలాబాద్‌లో వాయుసేన విమానాశ్రయానికి సహకరిస్తామని రక్షణ మంత్రి హామీ ఇచ్చారు. వాయుసేన టెర్మినల్‌తోపాటు కార్గో, హ్యాంగర్, ఎమ్ఆర్‌వో సౌకర్యాలు కల్పించాలని సీఎం విజ్ఞప్తి చేశారు. హ్యాంగర్స్ ఏర్పాటుకు ఆదిలాబాద్ విమానాశ్రయం అనుకూలంగా ఉంటుందని తెలిపారు. దేవరకద్ర సమీపంలో డీఆర్‌డీవో ప్రాజెక్టును త్వరగా మంజూరు చేయాలని ఆయన కోరారు.

సహకరిస్తామని రక్షణ మంత్రి హామీ ఇచ్చారు. వాయుసేన టెర్మినల్‌తోపాటు కార్గో, హ్యాంగర్, ఎమ్ఆర్‌వో సౌకర్యాలు కల్పించాలని సీఎం విజ్ఞప్తి చేశారు. హ్యాంగర్స్ ఏర్పాటుకు ఆదిలాబాద్ విమానాశ్రయం అనుకూలంగా ఉంటుందని తెలిపారు. దేవరకద్ర సమీపంలో డీఆర్‌డీవో ప్రాజెక్టును త్వరగా మంజూరు చేయాలని ఆయన కోరారు.

# లఖ్‌నవూలో ఘోర అగ్నిప్రమాదం- 15 మంది మృతి!

ఉత్తర్‌ప్రదేశ్ రాజధాని లఖ్‌నవూలో సోమవారం భారీ అగ్నిప్రమాదం సంభవించింది. అలీగంజ్ ప్రాంతంలోని ఓ కోచింగ్ సెంటర్‌లో జరిగిన అగ్ని ప్రమాదంలో మొదట 8 మంది మృతి చెందగా, ఇప్పుడు ఆ సంఖ్య 15కు పెరిగింది. ఇద్దరు చిన్నారులతో సహా ఏడుగురు గాయపడ్డారు. ప్రస్తుతం వారిని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. కాగా మంటలు నుంచి తప్పించుకునేందుకు భవనంలోపల ఉన్న విద్యార్థులు కిందకు దూకేసిన దృశ్యాలు స్థానికులను భయాందోళనలకు గురిచేశాయి. సహాయక చర్యలను యూపీ డిప్యూటీ సీఎం బ్రిజేశ్ పాఠక్ స్వయంగా పర్యవేక్షిస్తున్నారు.

ఇంతకీ ఏం జరిగింది?

ఉత్తర్‌ప్రదేశ్ రాజధాని లఖ్‌నవూ అలీగంజ్ ప్రాంతంలో భారీ అగ్నిప్రమాదం సంభవించింది. మూడు అంతస్తుల వాణిజ్య భవనంలో ప్రమాదవశాత్తు మంటలు చెలరేగాయి. మంటలు వేగంగా వ్యాపించి అదే భవనంలోని రెండో అంతస్తులో ఉన్న కోచింగ్ సెంటర్, గేమింగ్ జోన్, సాఫ్ట్‌వేర్ ఆఫీసులను చుట్టుముట్టాయి. మంటల్లో చిక్కుకుని కోచింగ్ సెంటర్‌లోని పలువురు సజీవదహనం అయ్యారు. తీవ్ర భయాందోళనకు గురైన విద్యార్థులు ప్రాణభయంతో పరుగులు తీశారు. కొందరు ప్రాణాలను రక్షించుకునేందుకు భవనం పైనుంచి కిందకు దూకే ప్రయత్నం చేశారు. ఈ ఘటనలో ఇప్పటి వరకు 15 మంది ప్రాణాలు కోల్పోగా పలువురికి గాయాలయ్యాయి. క్షతగాత్రులను సమీప ఆస్పత్రికి తరలించారు.

సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది, పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ఏకంగా 14 ఫైర్ ఇంజిన్లు, ఒక హైడ్రాలిక్ ప్లాట్‌ఫారమ్ వాహనంతో మంటలను ఆర్పివేశారు. భవనం లోపల దట్టమైన పొగ కమ్ముకోవడంతో సహాయక చర్యలకు తీవ్ర ఆటంకం కలిగింది. ఈ క్రమంలో పక్కనే ఉన్న మరో భవనం గోడను పగలగొట్టి లోపలికి ప్రవేశించారు.

ఉత్తర్‌ప్రదేశ్ ఉపముఖ్యమంత్రి బ్రిజేశ్ పాఠక్ హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. కొందరు విద్యార్థులను సురక్షితంగా బయటకు తీసుకొచ్చామని చెప్పారు. రెస్క్యూ సిబ్బంది ప్రతి గదిని, బాత్రూమ్‌లను క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నారని తెలిపారు.

ప్రత్యక్ష సాక్షులు ఏం చెప్పారు?

వాణిజ్య భవనంలో మొదట మూడో అంతస్తులో మంటలు అంటుకున్నాయి. అయితే చూస్తుండగానే అవి ఆఫీస్ మొత్తాన్ని చుట్టుముట్టాయని స్థానికులు చెబుతున్నారు. ప్రమాదం జరిగిన సమయంలో కార్యాలయంలో 20 నుంచి 30 మందికి పైగా ఉండొచ్చని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మంటలు ఒక్కసారిగా వ్యాపించడంతో అక్కడ ఒక్కసారిగా తొక్కిసలాట, గందరగోళం ఏర్పడింది. భవనంలో పనిచేస్తున్న వారు, ఇతరులు తమ ప్రాణాలను రక్షించుకోవడానికి అటూఇటూ పరుగులు తీశారు. బయటకు రావడానికి ఎలాంటి దారులు కనిపించకపోవడంతో, పక్కనే వేలాడుతున్న ఒక వైర్‌ను పట్టుకొని కిందకు దూకడం ప్రారంభించారు. ఈ క్రమంలో ఒక యువతి సహా ఇద్దరు వ్యక్తులు తీవ్రంగా గాయపడ్డారు.

ప్రధాని మోదీ దిగ్భ్రాంతి

ఈ ఘటనపై ప్రధాని నరేంద్ర మోదీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతులు కుటుంబాలకు రూ.2 లక్షల రూపాయల ఎక్స్‌గ్రేషియాను ప్రధాని కార్యాలయం ప్రకటించింది. క్షతగాత్రులకు 50వేల రూపాయలు ఇవ్వనున్నట్లు పేర్కొంది. భవనంలో ఎంతమంది చిక్కుకున్నారు? ప్రమాదానికి గల కచ్చితమైన కారణాలు ఏంటనే దానిపై ఇంకా స్పష్టత రావాల్సి ఉంది. ప్రస్తుతం సహాయక చర్యలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి.

సంతాపం వ్యక్తి చేసిన ఖర్గే, రాహుల్

లఖ్‌నవూ అగ్నిప్రమాదంలో 15 మంది ప్రాణాలు కోల్పోవడం పట్ల కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, ఆ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఈ దుర్ఘటనపై సంతాపం తెలిపిన ఖర్గే, బాధితులకు వీలైనంత త్వరగా తగిన పరిహారం, తక్షణ సాయం అందించాలని ప్రభుత్వాన్ని, పరిపాలన యంత్రాంగాన్ని కోరుతున్నానని అన్నారు.

"లఖ్‌నవూలోని ఒక కోచింగ్ సెంటర్‌లో జరిగిన అగ్నిప్రమాదంలో పలువురు మరణించడం, మరికొందరు గాయపడడం అనే వార్త అత్యంత హృదయవిదారకంగా ఉంది. మృతుల కుటుంబాలకు నా ప్రగాఢ సంతాపం తెలియజేస్తున్నాను. గాయపడినవారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నాను."

- రాహుల్ గాంధీ, కాంగ్రెస్ అగ్రనేత

ప్రమాదంపై విచారణకు యోగి ఆదేశం

మరోవైపు యూపీ రాజధానిలో అగ్నిప్రమాదం సంభవించిన వెంటనే, సీఎం యోగి ఆదిత్యనాథ్ అలీగఢ్ పర్యటనను మధ్యలోనే ముగించుకొని లఖ్‌నవూకు తిరిగి వచ్చారు. ఈ ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు తన సంతాపాన్ని తెలియజేశారు. ఘటనా స్థలానికి చేరుకొని నివేదిక సమర్పించాలని డీజీపీ, హోంశాఖకు చెందిన అదనపు ప్రధాన కార్యదర్శిని ఆదేశించారు.

# రోప్‌వేతో భువనగిరి కోటకు కొత్త ఆకర్షణ.. అక్టోబర్ నాటికి సిద్ధం

యాదాద్రి-భువనగిరి-కొలనుపాక టూరిజం సర్క్యూట్ లక్ష్యం భువనగిరి కోట అభివృద్ధి పనులను అక్టోబర్ 2లోగా పూర్తిచేయాలని పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అధికారులను ఆదేశించారు. సోమవారం కోట వద్ద పర్యటించిన ఆయన కొనసాగుతున్న పనుల పురోగతిని సమీక్షించారు. రోప్‌వే, హోటల్, పార్కింగ్, మరుగుదొడ్లు, చిన్నారుల ఆట స్థలం, కోట పునరుద్ధరణ పనులు, కేఫ్, ఇంటర్‌ప్రిటేషన్ సెంటర్ సహా పర్యాటక సదుపాయాలను పరిశీలించారు. అవసరమైతే రాత్రింబవళ్లు పనులు చేపట్టి గడువులోగా పూర్తి చేయాలని సూచించారు.

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం పర్యాటక రంగానికి ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందని జూపల్లి తెలిపారు. చారిత్రక వైభవాన్ని కాపాడుతూ భువనగిరి కోటను ఆధునిక పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతున్నామని చెప్పారు. యాదాద్రి, భువనగిరి కోట, కొలనుపాకలను అనుసంధానిస్తూ సమగ్ర ఆధ్యాత్మిక-వారసత్వ పర్యాటక సర్క్యూట్‌ను అభివృద్ధి చేస్తున్నట్లు వెల్లడించారు.

కేంద్ర ప్రభుత్వం స్వదేశ్ దర్శన్ 2.0 పథకం కింద రూ.56.81 కోట్లతో 'భువనగిరి ఫోర్ట్ ఎక్స్‌పీరియెన్షియల్ జోన్' ప్రాజెక్టుకు ఆమోదం తెలిపింది. ఇందులో రూ.17.91 కోట్లతో 1,020 మీటర్ల పొడవైన రోప్‌వే నిర్మిస్తున్నారు. గంటకు 250 నుంచి 300 మంది ప్రయాణికులు వినియోగించుకునే సామర్థ్యంతో ఈ వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నారు. మిగిలిన నిధులతో రహదారులు, పార్కింగ్, వీక్షణ గ్యాలరీ, కేఫ్, విద్యుదీకరణ, తాగునీటి సదుపాయాలు, సీసీ కెమెరాలు, భద్రతా వ్యవస్థలు, వారసత్వ కట్టడాల పునరుద్ధరణ వంటి పనులు చేపడుతున్నారు.

# అక్రమ సంబంధానికి అడ్డొస్తున్నాడని 6ఏళ్ల కొడుకు హత్య- తల్లికి జీవిత ఖైదు, ఆమె ప్రియుడికి 'డబుల్' పనిష్మెంట్

: తమ అక్రమ సంబంధానికి అడ్డంగా ఉన్నాడనే నెపంతో ఆరేళ్ల కన్న కొడుకునే దారుణంగా హతమార్చిన ఘటనపై కోయంబత్తూరులోని ఒక ప్రత్యేక కోర్టు సంచలన తీర్పు ఇచ్చింది. ఈ కేసులో కన్నతల్లికి జీవిత ఖైదు, ఆమె ప్రియుడికి 2 జీవిత ఖైదు (డబుల్ లైఫ్ సెంటెన్స్) శిక్షలు విధించింది. పోలీసుల కథనం ప్రకారం, తమిళనాడు రాష్ట్రం, కోయంబత్తూరులోని సాయిబాబా కాలనీ, కోవిల్‌మేడు ప్రాంతానికి చెందిన దివ్యకు 6 ఏళ్ల కుమారుడు అభిషేక్, 3 ఏళ్ల కుమార్తె వర్షిణి ఉన్నారు. మనస్పర్థల కారణంగా దివ్య భర్త ఆమెను వదిలేసి విడిగా ఉంటున్నారు. ఈ క్రమంలో దివ్యకు అదే ప్రాంతానికి చెందిన ఆటో డ్రైవర్ రాజాదురై (35 ఏళ్లు)తో పరిచయం ఏర్పడింది. అది కాస్తా అక్రమ సంబంధానికి దారి తీసింది. అయితే దివ్య కుమారుడైన అభిషేక్ వీరి అక్రమ సంబంధానికి అడ్డుగా మారాడు. దీనితో తీవ్ర ఆగ్రహానికి లోనైన రాజాదురై, దివ్యలు కలిసి ఆ పసివాడిని శారీరకంగా హింసించడం, వేధించడం మొదలుపెట్టారు. కోవిడ్-19 లాక్‌డౌన్ సమయంలో అంటే 2020 ఏప్రిల్ 19న రాజాదురై, దివ్యలు కలిసి ఆ అభిషేక్‌ను కర్రతో విచక్షణారహితంగా కొట్టారు. అంతటితో ఆగకుండా వేడి చేసిన ఇనుప రాడ్‌తో బాలుడి శరీరంపై వాతలు పెట్టారు. ఆ తీవ్రమైన నొప్పిని భరించలేక బాలుడు స్పృహతప్పి పడిపోయాడు. దీంతో కంగారుపడిన దివ్య, రాజాదురై బాలుడిని ఆసుపత్రికి తరలించారు. కానీ మార్గం మధ్యలోనే ఆ పసివాడు ప్రాణాలు కోల్పోయాడు. ఈ ఘటనపై సాయిబాబా కాలనీ పోలీసులు హత్య కేసు నమోదు చేసి, దివ్యతోపాటు ఆమె ప్రియుడు రాజాదురైని అరెస్టు చేశారు. కోయంబత్తూరులోని ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల ప్రత్యేక కోర్టులో ఈ కేసు విచారణ జరిగింది. అంతిమ విచారణ ముగిసిన తర్వాత, కోర్టు ఐజీవిత దివ్య, రాజాదురైలను నేరస్థులుగా నిర్ధారించింది. అయితే శిక్షకు సంబంధించిన పూర్తి వివరాలను తర్వాత ప్రకటిస్తామని న్యాయమూర్తి పేర్కొన్నారు. కాగా, ఈ రోజు న్యాయమూర్తి జస్టిస్ వివేకానందన్ తుది శిక్షను ఖరారు చేశారు. రాజాదురైకి రెండు జీవిత ఖైదులు, 13 ఏళ్ల జైలు శిక్ష, రూ.1.10 లక్షల జరిమానా విధించారు. తల్లి దివ్యకు 10 ఏళ్ల జైలు శిక్షతోపాటు జీవిత ఖైదును విధించారు. అయితే





ఈ శిక్షలను ఒకేసారి అనుభవించడానికి వీల్లేదని, ఒకదాని తర్వాత ఒకటిగా అనుభవించాలని న్యాయమూర్తి స్పష్టం చేశారు. దీని ప్రకారం, రాజాదురై ముందుగా 13 ఏళ్ల జైలు శిక్షను పూర్తి చేయాలి. ఆ తర్వాతే అతని జీవిత ఖైదు ప్రారంభమవుతుంది. అలాగే దివ్య మొదట 10 ఏళ్ల జైలు శిక్ష అనుభవించాలి. ఆ తర్వాతే ఆమె జీవిత ఖైదు శిక్ష అమలవుతుందని న్యాయమూర్తి తన తీర్పులో పేర్కొన్నారు.

7 ఏళ్ల బాలుడి గొంతుకోసి చంపిన బ్యాంక్ మేనేజర్!

మరోవైపు, ఉత్తరప్రదేశ్ రాష్ట్రం మీరట్ జిల్లాలోని బహసుమా పోలీస్ స్టేషన్ పరిధిలో గుండెల్ని పిండేసే ఘోరమైన ఘటన వెలుగుచూసింది. హాపుర్‌లో ఓ ప్రముఖ బ్యాంకులో మేనేజర్‌గా పనిచేస్తున్న అర్పిత్ శర్మ జూన్ 16న తన ప్రియురాలు గురుప్రీత్ కౌర్ కొడుకైన 7 ఏళ్ల అంగద్‌వీర్‌ను అత్యంత క్రూరంగా హత్యచేశాడు. ఆ తర్వాత తనకు ఏమీ తెలియనట్లుగా తన భార్య గౌరీతో కలిసి గదినా గ్రామంలో జరిగిన 'మాతా జాగరణ్' (భజన కార్యక్రమం)కు వెళ్లాడు. అయితే పోలీసులు సీసీటీవీ ఫుటేజీ ఆధారంగా బ్యాంకు మేనేజర్‌ను అదుపులోకి తీసుకున్నారు. ఆ తర్వాత నిందితుడిని తమదైన శైలిలో విచారణ చేశారు. దీనితో అతను చంపిన ఆనవాళ్ల ఆధారంగా అడవి నుంచి బాలుడి మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు. కాగా, సౌదీ అరేబియాలో డ్రైవర్‌గా పనిచేస్తున్న బాలుడి తండ్రి గురుసేవక్ సింగ్ ఈ వార్త తెలిసి, జూన్ 18న స్వగ్రామానికి చేరుకొన్నారు. తన ఏకైక కుమారుడి శవాన్ని చూసి తట్టుకోలేకపోయాడు. అతని ఆరోగ్యం తీవ్రంగా క్షీణించింది. దీనితో వైద్యులు అతనికి అత్యవసర చికిత్స అందించారు. "గురుప్రీత్, అర్పిత్ శర్మ గత కొంతకాలంగా అక్రమ సంబంధంలో ఉన్నారు. గుర్‌సేవక్ ఉద్యోగరీత్యా విదేశాల్లో ఉండడంతో, అర్పిత్ తరచూ ఆమె ఇంటికి వెళ్తుండేవాడు. అయితే వారి బంధానికి 7ఏళ్ల బాలుడు అంగద్‌వీర్ అడ్డుగా ఉన్నాడని అర్పిత్ శర్మ భావించాడు. దీనితో అతను చూసి బాలుడిని హతమార్చాలని అనుకున్నాడు. ఇందుకోసం గురుప్రీత్, అర్పిత్ శర్మ ఒక ప్రణాళిక వేసుకున్నారు. బాలుడు భయం లేకుండా అర్పిత్‌తో కలిసి వెళ్లేందుకు, తల్లి స్వయంగా తన కొడుకుకి అతనిని పరిచయం చేసింది. హత్య జరిగిన రోజు (జూన్ 16) అర్పిత్ తన కారులో గురుప్రీత్ ఇంటికి వచ్చాడు. చాక్లెట్లు కొనిస్తానని, కారులో తిప్పుతానని నమ్మించి అంగద్‌వీర్‌ను కారు ఎక్కించుకున్నాడు. ఆ తర్వాత హస్తినాపూర్ పరిధిలోని కాళీ ఆలయం సమీపంలో ఉన్న అడవికి బాలుడిని తీసుకెళ్లాడు. అక్కడే ఆ పసివాడి గొంతు, చేతి మణికట్టును కోసి క్రూరంగా హత్యచేశాడు. అయితే బేకరిలో బాలుడితోపాటు గురుప్రీత్, అర్పిత్ శర్మ ఉన్న సీసీటీవీ ఫుటేజ్ ఆధారంగా నిందితుడిని అరెస్టు చేశాం" అని పోలీసులు తెలిపారు.

## క్యాన్సర్‌పై ఉమ్మడి పోరాటం జరపాలి: 'బసవతారకం' రజతోత్సవ సభలో దామోదర రాజనర్సింహ

తెలంగాణలో పెరుగుతున్న క్యాన్సర్ కేసుల నియంత్రణకు ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థలు, వైద్య నిపుణులు కలిసికట్టుగా పనిచేయాలని రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహా పిలుపునిచ్చారు. హైదరాబాద్‌లోని బసవతారకం ఇండో-అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ అండ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ రజతోత్సవ వేడుకలకు ఆయన హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. మారుతున్న జీవనశైలి, ఆహారపు అలవాట్లు, పర్యావరణ కాలుష్యం, జన్యుపరమైన కారణాలతో క్యాన్సర్ మహమ్మారి విజృంభిస్తోందన్నారు. రాష్ట్రంలో ఏటా 50,000 నుంచి 55,000 వరకు కొత్త క్యాన్సర్ కేసులు నమోదవుతున్నాయని, ఒక వ్యక్తికి వ్యాధి సోకితే ఆ కుటుంబం మొత్తం మానసికంగా, సామాజికంగా, ఆర్థికంగా తీవ్రంగా ప్రభావితమవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. క్యాన్సర్‌పై పోరాటంలో భాగంగా ప్రభుత్వం ఇప్పటికే పలు కీలక చర్యలు చేపట్టిందని మంత్రి వివరించారు. క్యాన్సర్‌ను నోటిఫైయబుల్ వ్యాధిగా ప్రకటించడంతో పాటు, ప్రతి కేసును నమోదు చేసేందుకు స్టేట్ క్యాన్సర్ రిజిస్ట్రీ, క్యాన్సర్ పోర్టల్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నివారణ, ముందస్తు గుర్తింపుపై ప్రజల్లో అవగాహన కల్పించడంపై దృష్టి సారించామన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులతో పాటు బసవతారకం వంటి ప్రైవేట్ ఆసుపత్రుల్లోనూ ఆరోగ్యశ్రీ ద్వారా ఉచిత, రాయితీ వైద్యం అందిస్తున్నామని, క్యాన్సర్ చికిత్స కారణంగా ఏ కుటుంబం పేదరికంలోకి జారకూడదన్నదే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. 25 ఏళ్లుగా క్యాన్సర్ రోగులకు అద్భుతమైన సేవలందిస్తున్న బసవతారకం ఆసుపత్రి యాజమాన్యాన్ని మంత్రి అభినందించారు. ఎన్టీఆర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్తున్న ఛైర్మన్ నందమూరి బాలకృష్ణను ప్రత్యేకంగా ప్రశంసించారు.

అమరావతిలో వెయ్యి పడకల బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రి: ఏపీ మంత్రి సత్యకుమార్

ప్రముఖ క్యాన్సర్ చికిత్సా కేంద్రమైన బసవతారకం ఇండో-అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ & రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ ఆంధ్రప్రదేశ్‌లోనూ తమ సేవలను విస్తరించనుంది. రాజధాని అమరావతిలో వెయ్యి పడకల సామర్థ్యంతో కొత్త ఆసుపత్రిని ఏర్పాటు చేయనున్నట్లు ఏపీ వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ప్రకటించారు. హైదరాబాద్‌లోని బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రి 25వ వార్షికోత్సవ వేడుకల్లో ఆయన ఈ కీలక ప్రకటన చేశారు. ఈ సందర్భంగా మంత్రి సత్యకుమార్ మాట్లాడుతూ.. స్వర్గీయ ఎన్టీ రామారావు తన అర్ధాంగి బసవతారకం జ్ఞాపకార్థం అత్యున్నత లక్ష్యంతో ఈ ఆసుపత్రిని స్థాపించారని గుర్తుచేశారు. గత 25 ఏళ్లుగా తెలుగు రాష్ట్రాలతో పాటు దేశ నలుమూలల నుంచి వచ్చే రోగులకు, పేద, ధనిక తేడా లేకుండా నాణ్యమైన వైద్యం అందిస్తున్నారని ప్రశంసించారు. ఆసుపత్రి ఛైర్మన్ నందమూరి బాలకృష్ణ, ట్రస్ట్ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో క్యాన్సర్ నియంత్రణకు కూటమి ప్రభుత్వం పటిష్టమైన చర్యలు తీసుకుంటోందని మంత్రి వివరించారు. బడ్జెట్లు నిలిచిపోయిన గుంటూరు స్టేట్ క్యాన్సర్ సెంటర్‌ను రూ. 120 కోట్లతో ఏడాదిలోనే పూర్తి చేశామన్నారు. దీనిని ఎల్-1 క్యాన్సర్ సెంటర్‌గా అభివృద్ధి చేసి, పెట్ స్కానర్, లీనాక్ మెషిన్ వంటి ఆధునిక పరికరాలు సమకూర్చినట్లు తెలిపారు. అలాగే కడప, విశాఖపట్నంలోనూ క్యాన్సర్ సెంటర్లను ఏర్పాటు చేశామని చెప్పారు. రాష్ట్రంలో ఏటా 40 వేల కొత్త క్యాన్సర్ కేసులు నమోదవుతున్నాయని, దీన్ని దృష్టిలో పెట్టుకుని 'ప్రివెంటివ్' విధానంపై దృష్టి సారించామన్నారు. క్యాన్సర్‌పై అవగాహన, ఉచిత స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహిస్తున్నామని, ఎన్టీఆర్ వైద్యసేవ కింద చికిత్స వ్యయం రూ. 746 కోట్లకు పెరిగిందని పేర్కొన్నారు. 'సంజీవని' డిజిటల్ ప్లాట్‌ఫామ్ ద్వారా వ్యాధి తీవ్రతను ముందుగానే అంచనా వేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అమరావతిలో బసవతారకం ఆసుపత్రి ఏర్పాటు కావడం హర్షణీయమని, క్యాన్సర్‌పై ప్రభుత్వ పోరాటానికి ఇది మరింత బలాన్నిస్తుందని మంత్రి సత్యకుమార్ ఆశాభావం వ్యక్తం చేశారు.

## నేను కేసీఆర్ అంత మంచోణ్ని కాదు.. వచ్చే ఐదేళ్లు సినిమా చూపిస్తా: కేటీఆర్

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తన రాజకీయ ప్రత్యర్థులపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. తాను తన తండ్రి కేసీఆర్ అంత మంచివాడిని కాదని, తమ పార్టీ కార్యకర్తలను ఇబ్బంది పెట్టిన వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని హెచ్చరించారు. వర్ధన్నపేట నియోజకవర్గంలో జరిగిన బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.

ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. "వచ్చే ఐదేళ్లు ఏదీ మర్చిపోము. మనల్ని ఇబ్బంది పెట్టినోళ్ని, మనపై కేసులు పెట్టినోడిని మర్చిపోం. అదే సమయంలో మనతో నిలబడిన వాళ్లను కూడా మర్చిపోం. నేను కేసీఆర్ సారంత మంచోడినైతే కాదు. వచ్చే ఐదేళ్లు చిట్టినాయుడు, ఆయన బృందానికి సినిమా చూపెట్టే బాధ్యత నాది. పక్కా వదిలిపెట్టను" అని అన్నారు.

కార్యకర్తలను వేధించిన వారు ఎక్కడున్నా వదలబోమని కేటీఆర్ హెచ్చరించారు. "రిటైరైనా, పారిపోయినా, సప్తసముద్రాల అవతల దాక్కున్నా.. మా కార్యకర్తలను సతాయించిన ఒక్కొక్కడినీ వెతికి తెచ్చి మీ ముందట నిలబెట్టే బాధ్యత నాది. వదిలిపెట్టే సమస్యే లేదు. ఇది ఊరికే చెప్పడం లేదు, గుర్తు పెట్టుకోండి" అని ఆయన వ్యాఖ్యానించారు.

## నీటి వాటాపై రాజీపడే ప్రసక్తే లేదు: ఆర్డీఎస్, తుంగభద్ర జలాలపై ఉత్తమ్ కుమార్ రెడ్డి

తెలంగాణ నీటి హక్కుల పరిరక్షణే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం అంతర్రాష్ట్ర జల వివాదాలపై ఫోకస్ పెట్టింది. సచివాలయంలో నీటిపారుదల శాఖ ఉన్నతస్థాయి అధికారులతో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఈరోజు అత్యవసర సమీక్ష సమావేశం నిర్వహించారు. ముఖ్యంగా రాజోలిబండ డైవర్షన్ స్కీమ్ (ఆర్డీఎస్), తుంగభద్ర డ్యామ్ పరిధిలో తెలంగాణకు రావాల్సిన కృష్ణా నది జలాల వాటాపై ఈ మీటింగ్‌లో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఆర్డీఎస్ కింద తెలంగాణకు దక్కాల్సిన కేటాయింపుల నీటి వాటా విషయంలో ఎవరితోనూ రాజీపడే ప్రసక్తే లేదని ఈ సందర్భంగా ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ఆర్డీఎస్ ఆయకట్టు పరిధిలోని తెలంగాణ రైతుల ప్రయోజనాలను కాపాడేందుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటుందని తెలిపారు. తుంగభద్ర జలాల వినియోగంలో ఎగువ రాష్ట్రాలు (కర్ణాటక, ఏపీ) తీసుకునే ఏకపక్ష నిర్ణయాల వల్ల తెలంగాణ రైతులకు నష్టం జరగకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని అధికారులను ఆదేశించారు. ట్రిబ్యునళ్లు, కృష్ణా నదీ యాజమాన్య బోర్డు, అంతర్రాష్ట్ర సమావేశాల వేదికగా తెలంగాణ హక్కులను చాలా బలంగా వినిపించాలని స్పష్టం చేశారు. కృష్ణా పరీవాహక ప్రాంత రైతుల సాగునీటి అవసరాలకు తొలి ప్రాధాన్యం ఇవ్వాలని ఆదేశిస్తూ.. రాష్ట్ర ప్రయోజనాలకు భంగం కలిగించే ఏ నిర్ణయాన్నైనా తీవ్రంగా వ్యతిరేకిస్తామన్నారు. ఈ అంతర్రాష్ట్ర జల వివాదాలపై చట్టపరమైన, సాంకేతిక, పరిపాలనా అంశాలతో కూడిన ఒక సమగ్ర నివేదికను వెంటనే సిద్ధం చేయాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు.

## ఖతార్ గ్యాస్ ప్లాంట్ పేలుడులో 12 మంది భారతీయుల సజీవ దహనం

ఖతార్‌లోని ప్రముఖ ఇంధన ఉత్పాదక కేంద్రమైన రాస్ లఫాన్ ఇండస్ట్రియల్ సిటీలో ఆదివారం అర్ధరాత్రి జరిగిన భారీ పేలుడులో మరణించిన 13 మందిలో 12 మంది భారతీయులు ఉన్నట్లు అధికారులు ధ్రువీకరించారు. మరొకరు పాకిస్తాన్ జాతీయుడని తెలిపారు. పేలుడు తీవ్రతకు ప్లాంట్‌లో పనిచేస్తున్న మరో 66 మంది కార్మికులు తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘోర ప్రమాదంపై ఖతార్ ఇంధన శాఖ సహాయ మంత్రి, 'ఖతార్ ఎనర్జీ' సీఈవో సాద్ అల్-కాబీ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. గతంలో ఇరాన్ క్షిపణి దాడి కారణంగా ఈ ప్లాంట్ కార్యకలాపాలకు అంతరాయం కలగడంతో, మరమ్మతుల అనంతరం ప్లాంట్‌ను పునఃప్రారంభించే సమయంలో ఈ ప్రమాదం జరిగిందని ఆయన పేర్కొన్నారు. అయితే ఇది ఎలాంటి విద్రోహ చర్య లేదా శత్రుదేశాల దాడి కాదని, కేవలం సాంకేతిక లోపం వల్ల జరిగిన ప్రమాదం మాత్రమేనని ఆయన స్పష్టం చేశారు. ఈ పేలుడు వల్ల ఖతార్ అంతర్జాతీయ ఎల్ఎన్‌జీ ఉత్పత్తికి గానీ, ఎగుమతులకు గానీ ఎలాంటి ఆటంకం కలగలేదని, పర్యావరణ ముప్పు కూడా లేదని ప్రకటించారు. మరోవైపు దోహాలోని భారత రాయబార కార్యాలయం ఈ ఘటనపై తక్షణమే స్పందించింది. మరణించిన 12 మంది భారతీయుల వివరాలను సేకరించి, వారి కుటుంబాలకు సమాచారం అందించేందుకు కసరత్తు ప్రారంభించింది. గాయపడిన భారతీయ కార్మికులందరికీ స్థానిక ఆసుపత్రులలో మెరుగైన వైద్యం అందుతోందని, ప్రస్తుతం వారి పరిస్థితి స్థిరంగా ఉందని రాయబార కార్యాలయం ఎక్స్ ద్వారా వెల్లడించింది. బాధిత కుటుంబాలకు అవసరమైన చట్టపరమైన సాయం అందించడంతో పాటు, మృతుల భౌతిక కాయాలను వీలైనంత త్వరగా భారతదేశానికి తరలించేందుకు ఖతార్ ప్రభుత్వ అధికారులతో నిరంతరం సమన్వయం చేసుకుంటున్నట్లు అధికారులు తెలిపారు.

# మెదక్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మీడియా సమావేశం

### మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్

మెదక్ జిల్లా, జూన్ 22, సమస్త పక్షాళనం న్యూస్, నర్సాపూర్ తాలూకా రిపోర్టర్ ( పోతరాజు బిక్షపతి ):
మెదక్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ మీడియా సమావేశం ఏర్పాటు చేసి ఈ సందర్భంగా మాట్లాడుతూ మెదక్ నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక రాష్ట్ర నాయకులు మైనంపల్లి హన్మంతరావు పై కేటీఆర్ బ్యాచ్ గ్లోబల్ ప్రచారం చేస్తుందని ఆరోపించారు. మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తు మీలా కమిషన్లు తీసుకొని,బ్రోకర్ బ్రోకర్ వ్యవహారం కాంగ్రెస్ పార్టీ నేతలకు రాదని అన్నారు.మెదక్లో ధాన్యం కొనుగోళ్లు చేయడం లేదని ఆరోపించడం సరి కాదు అన్నారు. జిల్లాలో ఎన్నడూ లేని విధంగా ఈ యాసంగిలో 4.18 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం వచ్చిందని, రికార్డు స్థాయిలో ధాన్యం రావడం వల్ల కొంత ఆలస్యం అయిందన్నారు. రైతుల సమస్య కోసం కాంగ్రెస్ పార్టీయే ముందుగా ధర్నా చేసిన విషయాన్ని గుర్తు చేశారు. అప్పటి వరకు 90 శాతం మంది రైతులకు ధాన్యం డబ్బులు ఖాతాల్లో జమ చేసినట్టు చెప్పారు. ఇప్పటి వరకు మెదక్లో వెయ్యి కోట్ల అభివృద్ధి జరిగిందని, కావాలంటే నిధుల వివరాలు బీఆర్ఎస్ నేతలకు పంపిస్తామని చెప్పారు. గతంలో వారి పాలనలో జరిగినట్టు ఇసుక అమ్మకోలేదని, మెదక్లో ఉన్న ప్రభుత్వ కార్యాలయాలు తరలిపోలేదన్నారు. అప్పుడు మీరు మీ షాడో ఎమ్మెల్యే ఏమి చేశారని ప్రశ్నించారు. ఎమ్మెల్యే టిక్కెట్ పరేషాన్ వల్ల ఆమె మాట్లాడుతుందని ఎద్దేవా చేశారు. వర్షాకాలంలో ప్రాణాలకు తెగించి వరదల్లో చిక్కుకున్న వారిని మా నేత దగ్గర ఉంది కాపాడదని, తమంత వెంటే ఉన్నామన్నారు. సాక్షాత్తు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మెదక్ వచ్చి రివ్యూ చేసిన విషయం బీఆర్ఎస్ నేతలు మరచిపోయినట్లు ఉన్నారని, అందుకే వరదలు వచ్చిన పట్టించుకోనట్లు మాట్లాడుతున్నారని అన్నారు. ప్రభుత్వం కార్యాలయాలు తరలిపోతుంటే చేతులు ముడుచుకు కూర్చున్న మీరు ఇప్పుడు అభివృద్ధి లేదని ఆరోపణలు చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు. మెదక్ నియోజక వర్గంలో జరిగిన అభివృద్ధిపై చర్చించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని, చర్చకు రావాలని పిలుపునిచ్చారు. మెదక్లో జరిగిన అభివృద్ధి వివరాలు బీఆర్ఎస్ నేతలకు పంపిస్తామని, అప్పుడే జరిగిన అభివృద్ధి తెలుస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో మెదక్ మున్సిపల్ చైర్ పర్సన్ రాధిక భూపతి రాజ్, వైస్ చైర్మన్ నరేశ్ గౌడ్,మెదక్ పట్టణ అధ్యక్షులు గంగాధర్, మాజీ చైర్మన్ రాగి అశోక్,హఫీజ్,నాగరాజు, రమేష్, మహిపాల్ రెడ్డి, శ్రీకాంత్,తాహెర్, విశ్వం, రాజశేఖర్, కౌన్సిలర్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొనారు.





# ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారానికి అధికారులు ప్రత్యేక చొరవ చూపాలి::



### జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

సమస్త ప్రక్షాళనం– సంగారెడ్డి, సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యక్రమంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి అందుతున్న ప్రతి ఫిర్యాదును సత్వరంగా, పారదర్శకంగా పరిష్కరించే దిశగా అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఆదేశించారు.
ప్రజల సమస్యల పరిష్కారంలో జాప్యానికి తావులేకుండా నిర్ణీత గడువులోపు చర్యలు పూర్తి చేయాలని సూచించారు.సోమవారం జిల్లా కలెక్టరేట్లోని గ్రీవెన్స్ హాల్లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్లు సంగీత, పాండు లతో కలిసి జిల్లా కలెక్టర్ ప్రజల నుంచి వినతిపత్రాలను స్వీకరించారు.
వివిధ సమస్యలతో వచ్చిన ప్రజల వివరాలను తెలుసుకుని సంబంధిత శాఖల జిల్లా అధికారులకు వినతులను పంపిస్తూ తగిన సూచనలు జారీ చేశారు.
ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారంలో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.
ప్రజావాణిలో మహిళా మరియు శిశు, వికలాంగులు వయోవృద్ధుల సంక్షేమ శాఖ, వ్యవసాయ శాఖ, గృహ నిర్మాణ శాఖ, పంచాయతీరాజ్ శాఖ, మున్సిపల్ శాఖ, కార్మిక శాఖ, కాలుష్య నియంత్రణ మండలి (పీసీబీ), వైద్య ఆరోగ్య శాఖ, ఇంటర్మీడియట్, వైద్య ఆరోగ్య, విద్యాశాఖ, సాంఘిక సంక్షేమ శాఖ, బీసీ సంక్షేమ శాఖ, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్, రెవెన్యూ శాఖ, డీఆర్డీఓ తదితర శాఖలకు సంబంధించిన వినతులు అందాయి.
జిల్లాలో డివిజన్ వారీగా నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమాల్లో మొత్తం 57 ఫిర్యాదులు అందినట్లు అధికారులు తెలిపారు. వాటిలో జిల్లా కలెక్టరేట్లో 34, సంగారెడ్డి డివిజన్లో 12, ఆందోల్ డివిజన్లో 0, నారాయణఖేడ్ డివిజన్లో 1, జహీరాబాద్ డివిజన్లో 10 ఫిర్యాదులు అందినట్లు వెల్లడించారు.
ఈ కార్యక్రమంలో జిల్లా స్థాయి అధికారులు, రెవెన్యూ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# ఆదిలాబాద్ రైతులకు తీపి కబురు...

### మొక్కజొన్నకు రూ.11.22 కోట్లు, జొన్నకు రూ.83.46 కోట్ల

### -జిల్లా కలెక్టర్ రాజర్షి షా



సమస్త ప్రక్షలనం– ఆదిలాబాద్జిల్లాలోని రైతాంగానికి జిల్లా కలెక్టర్ రాజర్షి షా శుభవార్త అందించారు. ప్రభుత్వం మద్దతు ధరతో కొనుగోలు చేసిన మొక్కజొన్న, జొన్న పంటలకు సంబంధించి పెండింగ్లో ఉన్న నిధులను విడుదల చేస్తున్నట్లు ఆయన సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.

జిల్లాలో 3,819 మంది రైతుల నుంచి ప్రభుత్వం మద్దతు ధరతో 2.19 లక్షల క్వింటాళ్ల మొక్కజొన్నను కొనుగోలు చేసింది. దీని మొత్తం విలువ రూ.52.63 కోట్లు. ఇందులో మొదటి విడతగా రూ.31.08 కోట్లను 2,624 మంది రైతుల బ్యాంకు ఖాతాల్లోకి నేరుగా జమ చేసినట్లు కలెక్టర్ తెలిపారు.

మిగిలిన రూ.21.55 కోట్లలో భాగంగా తాజాగా రెండో విడతగా రూ.11.22 కోట్లు ప్రధాన కార్యాలయం నుంచి జిల్లాకు విడుదలయ్యాయని పేర్కొన్నారు. మిగిలిన రూ.10.33 కోట్లు కూడా అతి త్వరలో విడుదల కానున్నాయని తెలిపారు.

జిల్లాలో 25,591 మంది రైతుల నుంచి రూ.270.59 కోట్ల విలువైన 7.31 లక్షల క్వింటాళ్ల జొన్న పంటను ప్రభుత్వం కొనుగోలు చేసిందని, ఇందులో భాగంగా మొదటి విడతగా రూ.83.46 కోట్లను విడుదల చేసినట్లు కలెక్టర్ వెల్లడించారు. మిగిలిన బకాయిలను కూడా దశలవారీగా త్వరలోనే చెల్లించేందుకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.

తాజాగా విడుదలైన మొక్కజొన్న నిధులు రూ.11.22 కోట్లు, జొన్న నిధులు రూ.83.46 కోట్లు నేటి (జూన్ 22) నుంచే రైతుల బ్యాంకు ఖాతాల్లోకి నేఫ్ట్ (చీజుఖీ), ఆర్టీజీఎస్ (=+ూ) ద్వారా నేరుగా జమ చేయడం ప్రారంభించినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు.

రైతులందరూ తమ బ్యాంకు ఖాతాలను పరిశీలించాలని, ఏవైనా సందేహాలు ఉంటే సంబంధిత కొనుగోలు కేంద్రాలు లేదా మార్క్ఫెడ్ అధికారులను సంప్రదించాలని ఆయన సూచించారు.

## కొన్యాలలో ఘనంగా పస్కా పండుగ వేడుకలు

### దైవ సేవకులు రెవరెడ్ ఎన్ అమృతయ్య





సమస్త ప్రక్షాళనం/హత్నూర: సంగారెడ్డి జిల్లా హత్నూర మండల పరిధిలోని కొన్యాల గ్రామంలో దక్షిణ ఇండియా సంఘం మెదక్ అధ్యక్ష మండలం సి ఎస్ ఐ చర్చి పాస్టరేట్ లో ఘనంగా పస్కా పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు. క్రైస్తవ సాంప్రదాయాలతో స్త్రీలు పురుషులు యవ్వనస్తులు ఉదయాన్నే లేచి స్నానాలు చేసుకొని వివిధ రకాల వంటలతో పూలియని రొట్టెలు తీసుకొని ఊరి పొలిమేర గట్టున అందరూ చేరుకొని క్రైస్తవ సాంప్రదాయ భక్తిశ్రద్ధలతో ప్రత్యేక ప్రార్థనలు చేశారు.ఇట్టి కార్యక్రమంలో దైవ సేవకులు రెవరెంట్ ఎన్ అమృతయ్య వాక్యోపదేశించారు. క్రైస్తవ సాంప్రదాయాలలో పస్కా పండుగ కూడా ప్రత్యేకమైనదని అన్నారు.ఇది బైబిల్ చరిత్ర నుండి వచ్చిన ఒక ముఖ్యమైన ఆచారంగా క్రైస్తవులు భావిస్తూ పస్కా పండుగను చేసుకుంటారని ఆయన అన్నారు.
కొన్ని ప్రాంతాల్లో హిందూ సాంప్రదాయాల్లో కూడా ఈ పండగను చేసుకుంటారని వర్షాకాలం మొదలై భూమిపై పచ్చని పస్కా ఏర్పడగనే వివిధ గ్రామాల్లోని రైతులు గ్రామ ప్రజలు పెద్దలు చిన్నలు ఆనందోత్సవంతో వలస అనే పేరుతో ఊరు పొలిమేర అడవి ప్రాంతానికి వెళతారు అక్కడే వంటలు వండుకొని ఎవరు నమ్మిన దైవానికి వారు ప్రార్థించుకొనీ ఈ సంవత్సరం వర్షాలు బాగా పడి పంటలు సమృద్ధిగా పండాలని ఎవరు నమ్మిన దైవానికి వారు ప్రార్థించుకుంటారని అన్నారు.
ఇట్టి కార్యక్రమంలో దైవ సేవకురాలు ఎన్ ప్రమీలమ్మ, పాస్టేట్ కమిటీ సభ్యులు క్రైస్తవ సంఘస్తులు చిన్నలు పెద్దలు స్త్రీలు యూత్ యవ్వనస్తులు పాల్గొన్నారు

## ఆరుద్ర కార్తె, ఆరుద్ర పురుగు, మరియు గురువు (తొలకరి ప్రారంభం)



సమస్త ప్రక్షాళన– తెలంగాణ వ్యవసాయానికి మరియు పల్లెటూరి వాతావరణానికి సంబంధించిన ముఖ్యమైన అంశాలు:ఆరుద్ర కార్తె: ఇది సూర్యుడు ఆరుద్ర నక్షత్రంలో ప్రవేశించే సమయం. ప్రతి సంవత్సరం జూన్ 22 లేదా 23వ తేదీ ప్రాంతంలో ఈ కార్తె ప్రారంభమవుతుంది.ఆరుద్ర పురుగు: తొలకరి చినుకులు పడగానే, నేలలపై ఎర్రటి వెల్వెట్ గుడ్డను పరిచినట్లు కనిపించే పురుగులను 'ఆరుద్ర పురుగులు' అంటారు. ఇవి పొలాల్లో కనిపించడం వల్ల ఆ సంవత్సరం వర్షాలు బాగా కురుస్తాయని, పంటలు సమృద్ధిగా పండుతాయని రైతులు శుభ సూచికంగా భావిస్తారు.వెదట (వెదజల్లడం): 'వెదట' అనగా విత్తనాలు వెదజల్లడం లేదా భూమిని దుక్కి చేయడం. ఆరుద్ర కార్తెలో ఎర్రపురుగులు కనిపించిన వెంటనే రైతులు పొలాల్లో విత్తనాలు వేయడం ప్రారంభిస్తారు.

## నాంపల్లి కోర్టు సమన్లు - వర్చువల్గా విచారణకు హాజరైన అల్లుఅర్జున్

నాంపల్లి కోర్టుకు హాజరుకావాలని ఇటీవల అల్లు అర్జున్కు నాంపల్లి కోర్టు సమన్లు – షూటింగ్ వల్ల వ్యక్తిగత హాజరు నుంచి మినహాయింపు కోరిన బన్నీ – నేడు వర్చువల్గా విచారణకు హాజరు
: పుష్ప–2 సినిమా బెనిఫిట్ షో తొక్కిసలాట కేసుపై నాంపల్లి కోర్టులో వాదనలు జరిగాయి. ఈ కేసులో వ్యక్తిగతంగా హాజరు కావాలంటూ న్యాయస్థానం సమన్లు జారీ చేసినప్పటికీ సినీ నటుడు అల్లు అర్జున్ సినిమా షూటింగ్ షెడ్యూల్స్ కారణంగా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కోర్టుకు హాజయ్యారు. తనకు వ్యక్తిగత హాజరు నుంచి మినహాయింపు ఇవ్వాలని ఆయన కోర్టును అభ్యర్థించారు. ఇందుకు కోర్టు అనుమతించడంతో వర్చువల్గా విచారణకు హాజరయ్యారు. అల్లుఅర్జున్ మినహా మిగతా నిందితులంతా వ్యక్తిగతంగా న్యాయమూర్తి ఎదుట హాజరయ్యారు.
2024 డిసెంబర్ 4వ తేదీన హైదరాబాద్లోని ఆర్టీసీ క్రాస్ రోడ్స్లో గల సంధ్య థియేటర్లో పుష్ప–2 సినిమా బెనిఫిట్ షో ప్రదర్శించారు. ఈ సందర్భంగా నటుడు అల్లు అర్జున్ను చూసేందుకు అభిమానులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. థియేటర్ వద్ద సరైన రక్షణ చర్యలు, ముందస్తు ఏర్పాట్లు లేకపోవడంతో ఒక్కసారిగా తొక్కిసలాట జరిగింది. ఈ దురదృష్టకర ఘటనలో రేవతి అనే మహిళ ఊపిరాడక ప్రాణాలు కోల్పోగా, ఆమె కుమారుడు శ్రీతేజ్ తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన చిక్కడపల్లి పోలీసులు లోతుగా దర్యాప్తు జరిపారు.ఏ–11గా అల్లుఅర్జున్ : థియేటర్ యాజమాన్యం నిర్లక్ష్యాన్ని వేలెత్తి చూపుతూ సంధ్య థియేటర్ యాజమాన్య సభ్యులను ఏ–1 నుంచి ఏ–10 నిందితులుగా చేర్చారు. అలాగే శాంతిభద్రతల సమస్యకు కారణమయ్యారనే ఆరోపణలతో నటుడు అల్లు అర్జున్ను ఈ కేసులో ఏ–11 నిందితుడుగా పేర్కొంటూ పోలీసులు ఇప్పటికే 23 మందిపై ఛార్జ్షీట్ దాఖలు చేశారు. ఈ కేసులో ట్రయల్ ప్రారంభించడానికి ముందే నిందితులందరినీ వ్యక్తిగతంగా పరిశీలించాల్సి ఉండటంతో, నాంపల్లి కోర్టు అల్లుఅర్జున్తో సహా 19 మంది నిందితులకు వ్యక్తిగతంగా హాజరుకావాలని సమన్లు జారీ చేసింది. జులై 6న తదుపరి విచారణ : అయితే ముందస్తు షూటింగ్ ఒప్పందాల కారణంగా తాను రాలేకపోతున్నానని, హాజరు నుంచి మినహాయింపు ఇవ్వాలని అల్లు అర్జున్ తరఫు న్యాయవాదులు కోర్టుకు విన్నవించారు. ఆయన మినహా మిగిలిన నిందితులంతా ఈరోజు న్యాయస్థానం ముందు హాజరయ్యారు. అనంతరం ఇంఛార్జ్ జడ్జి సమక్షంలో నిందితులంతా కమిటెడ్ బాండ్లపై సంతకాలు చేశారు. నిందితుల హాజరు ప్రక్రియ ముగియడంతో నాంపల్లి కోర్టు ఈ కేసు తదుపరి విచారణను జులై 6వ తేదీకి వాయిదా వేసింది.

# నియోజకవర్గాల సమస్యల పరిష్కారం కోరుతూ కలెక్టర్ ప్రతీక్ జైన్ కలిసిన సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు

సమస్త ప్రక్షాళన–సంగారెడ్డి, జహీరాబాద్ నియోజకవర్గాల్లో నెలకొన్న పలు ప్రజా సమస్యల పరిష్కారం కోసం జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్‌ను సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు కలిసి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా అభివృద్ధి పనులు, రైతు సమస్యలు, తాగునీటి సౌకర్యం, రోడ్లు, విద్యా సంస్థలు, గ్రామీణ మౌలిక వసతులు తదితర అంశాలను కలెక్టర్ గారి దృష్టికి తీసుకువచ్చాం..

సదాశివపేట మండలం బొబ్బిలిగామ గ్రామ ప్రభుత్వ పాఠశాల ఆవరణలో ఉన్న వాటర్ ట్యాంక్ శిథిలావస్థకు చేరుకుందని, అలాగే పాఠశాల భవన గోడలు దెబ్బతినడంతో కరెంట్ షాక్ వచ్చే ప్రమాదం ఉందని విద్యార్థులు ఆందోళన చెందుతున్నారని తెలిపారు. వెంటనే మరమ్మతులు చేపట్టాలని కోరడంతో పాటు గ్రామంలో సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణాలకు నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి




ాణఖీ కింద రూ.5 కోట్లతో నియోజకవర్గ పరిధిలోని రెండు పట్టణాలు, నాలుగు మండలాల్లో చేపట్టాల్సిన అభివృద్ధి పనులకు సంబంధించిన ప్రతిపాదనల పురోగతిని కలెక్టర్ ను అడిగి తెలుసుకున్న..

మల్కాపూర్ గ్రామంలో అక్రమంగా వెంచర్ ఏర్పాటు చేయడంతో పాటు ఇంటి నంబర్లు జారీ చేసిన విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి, సంబంధిత వారిపై చర్యలు తీసుకోవాలి

కంది మండలం ఉత్తర్‌పల్లి గ్రామ పరిధిలో పణ్యాల నాగరాజు ఫీల్డ్ నుంచి చిట్యాల అఖిల్ ఫీల్డ్ వరకు రోడ్డు నిర్మాణానికి రూ.23 లక్షల అంచనా వ్యయంతో పరిపాలనా అనుమతులు మంజూరు చేసి నిధులు విడుదల చేయాలని విజ్ఞప్తి

సూరారం గ్రామంలోని యూపీఎస్ పాఠశాలలో నిర్మించిన మరుగుదొడ్లకు సంబంధించిన పెండింగ్ బిల్లులు చెల్లించాలని కోరగా, జిల్లాలోని పెండింగ్ బిల్లుల వివరాలను పరిశీలించి చెల్లింపులు చేయాలని కలెక్టర్ గారు సంబంధిత అధికారులను ఆదేశించారు.

గిర్మాపూర్ గ్రామంలో రీజినల్ రింగ్ రోడ్డు (===) భూ బాధితులకు నష్టపరిహారం చెల్లింపులో బయోమెట్రిక్ విధానాన్ని సడలించాలని కోరడం జరిగింది. అధిక వయస్సు కలిగిన రైతులకు వేలిముద్రలు సరిగా నమోదు కాకపోవడంతో నష్టపరిహారం చెల్లింపులు ఆలస్యం అవుతుంది.

ా×= ప్రక్రియలో భాగంగా బీఎల్‌ఓలు పట్టణ ప్రాంతాల్లో డోర్ టు డోర్ సర్వే సక్రమంగా నిర్వహించడం లేదని, బీఎల్ఏలకు సరైన సమాచారం అందడం లేదని, దీంతో నివేదికల్లో పొరపాట్లు జరిగే అవకాశం ఉందని కలెక్టర్ గారికి చెప్పడం జరిగింది. దీనిపై స్పందించిన కలెక్టర్ గారు సంబంధిత అధికారులకు తగిన ఆదేశాలు జారీ చేస్తామని తెలిపారు.

2026-27 సంవత్సరానికి రూ.1.98 కోట్లతో బోర్‌వెల్ పనులకు అనుమతులు మంజూరుచేయాలని కోరడం జరిగింది.

# ఘనంగా కొండకల్ల శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు





కుత్బుల్లాపూర్, జూన్ 22 (సమస్త ప్రక్షాళనం ప్రతినిధి): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సూరారం డివిజన్ విశ్వకర్మ కాలనీ అధ్యక్షుడు, పార్టీ సీనియర్ నాయకుడు కొండకల్ల శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు సోమవారం సూరారం గ్రామంలోని ఆయన నివాసంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు హాజరై శ్రీనివాస్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్య అతిథులుగా శ్రీశైలం యాదవ్, ఎరుకల రాజు, జిమ్ వేణు, గజానంద్, పృథ్వి, బబన్, విక్కీ రెడ్డి, జోసెఫ్, కిరణ్, అనుదీప్ తదితరులు పాల్గొని కేక్ కట్ చేయించి వేడుకలను నిర్వహించారు.

ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ, కొండకల్ల శ్రీనివాస్ రెడ్డి పార్టీ బలోపేతానికి, ప్రజా సేవకు అంకితభావంతో పనిచేస్తున్న నాయకుడని కొనియాడారు. సమాజ సేవలో ఆయన మరింత ముందుకు సాగాలని, ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షిస్తూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

అనంతరం ఆయనకు పుష్పగుచ్ఛాలు అందజేసి శాలువాలతో సన్మానించారు. కార్యక్రమం ఆత్మీయ వాతావరణంలో జరిగింది.

# మీ ఉద్యోగులకు ఎర్లీ లాగౌట్ ఇవ్వండి : వర్షం హెచ్చరికలతో పోలీసుల కీలక సూచనలు

నైరుతి రుతుపవనాలు, ద్రోణి ప్రభావంతో రాష్ట్ర వ్యాప్తంగా ఐదు రోజుల పాటు విస్తారంగా వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది. అక్కడక్కడా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. పలు జిల్లాలకు ఎల్లో హెచ్చరికలను జారీ చేసింది. ఉమ్మడి ఆదిలాబాద్ మినహా రాష్ట్రమంతా నైరుతి రుతుపవనాలు విస్తరించాయని రేపటికల్లా పూర్తిస్థాయిలో విస్తరిస్తాయని వాతావరణ శాఖ అధికారి శ్రీనివాస్ రావు తెలిపారు. ఇవాళ నిజామాబాద్, పెద్దపల్లి, జగిత్యాల, కరీంనగర్ జిల్లాల్లో ఉరుములు మెరుపులు ఈదురుగాలులతో కూడిన వడగండ్ల వర్షం కురిసే అవకాశం ఉందన్నారు. ఈ జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేశామంటున్న వాతావరణ శాఖ అధికారి శ్రీనివాస్ రావుతో మా ప్రతినిధి జ్యోతికిరణ్ ముఖాముఖి.

నైరుతి రుతుపవనాలు ప్రవేశించి 15 రోజులవుతున్నా, వర్షాలు ఎందుకు కురవట్లేదు?

నైరుతి రుతుపవనాలు ఈనెల 8న రాష్ట్రంలో ప్రవేశించాయి. సాధారణంగా రుతుపవనాల ఆగమనం తర్వాత మూడు, నాలుగు రోజుల్లో 33 జిల్లాల వ్యాప్తంగా ముందుకు సాగుతాయి. ఈసారి స్తబ్ధుగా ఉండి హైదరాబాద్ దాటి మందగమనంలో ఉండిపోవడం వల్ల ఉత్తర తెలంగాణ ప్రాంతంలో తేమ గాలులు పోలేదు. దీనికి తోడు ఉత్తర భారతదేశం నుంచి ఉత్తర గాలులు, వాయువ్యగాలులు, వేడిగాలులు రాజస్థాన్ ప్రాంతం నుంచి ఉత్తర తెలంగాణకు వీస్తుంటాయి. ఆ ప్రాంతంలో హీట్‌వేవ్, సివియర్ హీట్‌వేవ్ పరిస్థితులు గత వారం రోజులుగా ఉన్నాయి.

దక్షిణ తెలంగాణలో రుతుపవనాలు వ్యాప్తి చెందిన ప్రాంతంలో తేమ కూడా అంత ఎక్కువగా లేకపోవడంలో వేడిమి, సాయంత్రం సమయంలో తేమ కారణంగా పలుచోట్ల క్యుములోనింబస్ మేఘాల కారణంగా ఈదురుగాలులతో వర్షాలు కురిశాయి. ఈ వర్షం ముఖ్యంగా ఉత్తర తెలంగాణ, తూర్పు తెలంగాణ జిల్లాలకే ఈ 15 రోజులు పరిమితమైంది. నిన్నటి నుంచి రుతుపవనాల్లో చురుకుదనం కనిపించింది. ఈరోజు ఉదయానికి ఉమ్మడి ఆదిలాబాద్ మినహా రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లోకి నైరుతి రుతుపవనాలు వ్యాప్తి చెందాయి. రుతుపవనాల్లో పురోగతి, ద్రోణి ప్రభావంతో అన్ని జిల్లాల్లో విస్తృతంగా వర్షాలు పడే అవకాశం ఉందని అంచనా వేయడం జరిగింది. కొన్ని జిల్లాల్లో భారీ వర్షాలు పడేందుకు అవకాశం ఉందని ఎల్లో అలర్ట్ జారీ చేశాం.

ఏ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది? ఎలాంటి హెచ్చరికలు జారీ చేశారు?

ఈ రోజు ఉత్తర తెలంగాణలోని నిర్మల్, నిజామాబాద్, పెద్దపల్లి, జగిత్యాల, జయశంకర్ భూపాలపల్లి, మహబూబాబాద్ దక్షిణ తెలంగాణలో మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్ జిల్లాలకు 7 సెం.మీ -12 సెం.మీ వర్షాపాతం ఉంటుందని అలర్ట్ ఇచ్చాం. రాగల ఐదు రోజులు కొన్ని జిల్లాలకు అలర్ట్ జారీ చేశాం. ఉత్తర తెలంగాణలో వేడిమి గత ఐదు రోజులుగా కొనసాగుతున్నందున అకస్మాత్తుగా తేమ గాలులు ప్రవేశించినప్పుడు క్యుములోనింబస్ మేఘాల తీవ్రత ఎక్కువ ఉండే అవకాశం ఉంది. కొన్ని చోట్ల ఉరుములు, మెరుపులు, పిడుగుపాట్లు ఉండే అవకాశం ఉన్నందున ఐదు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేయడం జరిగింది.

భారీ వర్షాలు కురుస్తాయని చెబుతున్నారు? కానీ గతంలో అంచనాలు తప్పాయి కదా?

ఎల్‌నినో సమయంలో వాతావరణ అంచనాలు కూడా కొంచెం మార్పులు చెందుతుంటాయి. దానిని రుతుపవనాల పురోగతిలో కూడా చూశాం. మనకు రెగ్యులర్ అంచనాలకు కూడా అవాంతరాలు ఉండే అవకాశం ఉంది. ప్రస్తుతం సూచిస్తున్న అంచనాల ప్రకారం రాగల ఐదు రోజులు తెలంగాణలో విస్తృత వర్షాలు, కొన్నిచోట్ల భారీ వర్షాలు పడే అవకాశం ఉందని సూచిస్తున్నాయి. రుతుపవనాల పురోగతి ఎలా ఉంటుందనేది మనం కూడా గమనించాల్సి ఉంటుంది.

హైదరాబాద్‌లో ఇవాళ వాతావరణ పరిస్థితులు ఏవిధంగా ఉన్నాయి?

ఇవాళ ఉష్ణోగ్రతలు పెరిగాయి. సాయంత్రం నుంచి నగరంలో వాతావరణం మారి వర్షం పడే సూచనలు కనిపిస్తున్నాయి. కొన్ని ప్రాంతాల్లో 5 నుంచి 7 సెంటీమీటర్ల వరకు వర్షం పడే అవకాశం కనిపిస్తోంది.

విద్యాసంస్థలు, ఐటీ కంపెనీలకు ట్రాఫిక్ పోలీసుల సూచన : సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో ఈ రోజు సాయంత్రం మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో పోలీసులు కీలక సూచనలు జారీ చేశారు. ట్రాఫిక్ రద్దీని తగ్గించేందుకు, అత్యవసర సేవలకు అంతరాయం కలగకుండా ఉండేందుకు కంపెనీలు, విద్యాసంస్థలు, ఇతర సంస్థలు ఉద్యోగులు, సిబ్బందికి మధ్యాహ్నం 3:30 గంటల నుంచే దశల వారీగా ఎర్లీ లాగౌట్ ఇవ్వాలని సైబరాబాద్ పోలీస్ కమిషనర్ కోరారు. ప్రజల భద్రత దృష్ట్యా కంపెనీలు, విద్యాసంస్థలు సహకరించాలని సైబరాబాద్ పోలీసు కమిషనర్ విజ్ఞప్తి చేశారు.

## ధరల దెబ్బకు ప్రజల జీవనం దెబ్బతింటోంది

**-- ప్రజా సమస్యల పరిష్కారంపైనే కేంద్రం దృష్టి సారించాలి:శ్రీమతి చింతల నిర్మల గోవర్ధన్ రెడ్డి,వైస్ ప్రెసిడెంట్,తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ మహిళ.**



మస్త ప్రక్షాళనం–హైదరాబాద్‌దేశంలో రోజురోజుకు పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలు సామాన్య ప్రజల జీవితాలపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ మహిళ వైస్ ప్రెసిడెంట్ శ్రీమతి చింతల నిర్మల గోవర్ధన్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ద్రవ్యోల్బణం కారణంగా మధ్యతరగతి, పేద కుటుంబాల పొదుపులు వేగంగా కరిగిపోతున్నాయని పేర్కొన్నారు. ఆహార పదార్థాలు, కూరగాయలు, వంటగ్యాస్, విద్యుత్, విద్య మరియు వైద్య ఖర్చులు గణనీయంగా పెరగడంతో కుటుంబాలపై అదనపు ఆర్థిక భారం పడుతోందన్నారు.

ప్రస్తుత పరిస్థితుల్లో ఉద్యోగ అవకాశాలు తగ్గిపోవడం, నిరుద్యోగం పెరగడం, ఆర్థిక అసమానతలు అధికమవడం వల్ల యువతలో నిరాశ, ఆందోళన పెరుగుతున్నాయని ఆమె తెలిపారు. యువత భవిష్యత్తుకు భరోసా కల్పించే విధానాలను కేంద్ర ప్రభుత్వం అమలు చేయాల్సిన అవసరం ఉందన్నారు.

దేశ అభివృద్ధి అంటే కేవలం గణాంకాల పెరుగుదల మాత్రమే కాదని, ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడటమే నిజమైన అభివృద్ధి అని శ్రీమతి నిర్మల గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. ప్రజల దైనందిన సమస్యలు, ధరల నియంత్రణ, ఉపాధి కల్పన, మహిళల ఆర్థిక సాధికారత వంటి అంశాలపై కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని ఆమె డిమాండ్ చేశారు.

ప్రజల సంక్షేమమే ప్రభుత్వాల ప్రధాన లక్ష్యంగా ఉండాలని, సామాన్య ప్రజల జీవితాలను సులభతరం చేసే నిర్ణయాలు తీసుకోవాలని ఆమె కోరారు.

-- శ్రీమతి చింతల నిర్మల గోవర్ధన్ రెడ్డి,వైస్ ప్రెసిడెంట్,తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ మహిళ.

## గుంతపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు బ్యాగుల పంపిణీ





సమస్త ప్రక్షాళనం- కొండాపూర్ సోమవారం గుంతపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో 1వ తరగతి నుండి 7వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులందరికీ సర్పంచ్ పడమటి అనంత్ రెడ్డి బ్యాగులను పంపిణీ చేయడం జరిగింది.

ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ పడమటి అనంతరెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తు బాధ్యత మాది విద్యార్థులకు ఏ లోటు లేకుండా చదివించడం కోసం నా వంతు ప్రయత్నం చేస్తానని వారు అన్నారు.

విద్యార్థుల విద్యాభివృద్ధికి అవసరమైన అన్ని సౌకర్యాలను అందించాలనే లక్ష్యంతో త్వరలోనే షూస్, టైలు మరియు యూనిఫాం డ్రెస్సులు కూడా పంపిణీ చేయనున్నాము.

“విద్యార్థుల అభివృద్ధే మా లక్ష్యం -- వారి భవిష్యత్తే మా బాధ్యత.”

ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం మరియు గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## డీటీఓ వెంకన్న మృతిపై హరీశ్‌రావు అనుమానాలు!

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో వాహనాల తనిఖీలు చేస్తుండగా బొగ్గు టిప్పర్ లారీ ఢీకొని జిల్లా రవాణా శాఖ అధికారి (ఱూ) వెంకన్న దుర్మరణం చెందిన ఘటన ఇప్పుడు తెలంగాణ రాజకీయాల్లో సంచలనంగా మారింది. ఈ ఘోర ప్రమాదంపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ కీలక నేత హరీశ్‌రావు తీవ్రస్థాయిలో స్పందించారు. ఈ రోడ్డు ప్రమాదంపై అనుమానాలు వ్యక్తం చేశారు.

డీటీఓ వెంకన్న మరణం కేవలం ఒక యాక్సిడెంట్ మాత్రమే కాదనే బలమైన సందేహాన్ని హరీశ్‌రావు లేవనెత్తారు. “రాష్ట్రంలో అధికారులను బెదిరిస్తూ అక్రమ దందాలు సాగిస్తున్న ఇసుక మాఫియా, బొగ్గు మాఫియాల ఆటలు మితిమీరిపోయాయి. నిజాయతీగా పనిచేసే అధికారులు వారి అక్రమాలకు అడ్డొస్తే... ఇలా లారీలతో తొక్కించి ప్రాణాలు తీస్తారా?” అంటూ కాంగ్రెస్ ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు.

భూపాలపల్లి ఏరియాలో సాగుతున్న అక్రమ ఇసుక, బొగ్గు రవాణా వెనుక ఉన్న అసలు శక్తులు ఎవరు? వారికి సహకరిస్తున్న లీడర్స్ ఎవరు? అనే పూర్తి వివరాలను ప్రభుత్వం తక్షణమే బయటపెట్టాలని డిమాండ్ చేశారు. వెంకన్న ప్రమాదం వెనుక దాగిన నిజాన్ని పూర్తిగా వెలికితీయాల్సిన బాధ్యత ముమ్మాటికీ రాష్ట్ర సర్కార్ పైనే ఉందన్నారు. కేవలం డ్రైవర్‌ను అరెస్ట్ చేసి చేతులు దులుపుకుంటే కుదరదని... ఈ కేసుపై ఒక ఉన్నత స్థాయి సమగ్ర విచారణ జరిపించి, దీని వెనుక ఎవరి ప్రేరేపణ అయినా ఉందా? అనే కోణంలో దర్యాప్తు చేయాలన్నారు. దోషులను గుర్తించి కఠినంగా శిక్షించడంతో పాటు, భవిష్యత్తులో విధుల్లో ఉండే అధికారులకు ఇలాంటి దారుణాలు జరగకుండా పకడ్బందీ రక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు.

# పద్మశ్రీ ఇచ్చారు.. కానీ పట్టా ఇవ్వరా?..

## కిన్నెర మొగిలయ్య ఆవేదన



పద్మశ్రీ అవార్డు గ్రహీత కిన్నెర మొగిలయ్యకు ప్రభుత్వం కేటాయించిన 600 గజాల నివాస స్థలానికి ఇప్పటికీ పట్టా అందకపోవడంతో ఆయన తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణలోని అబ్దుల్లాపూర్‌మెట్ మండలం కుంట్లూరు గ్రామంలో కేటాయించిన స్థలం కోర్టు వివాదంలో చిక్కుకుపోవడంతో సమస్య మరింత జటిలమైందని తెలిపారు. సమస్య పరిష్కారం కోసం రంగారెడ్డి కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్‌కు వినతిపత్రం అందించారు.

: దేశ అత్యున్నత పౌర పురస్కారాల్లో ఒకటైన పద్మశ్రీ అందుకున్న ప్రముఖ జానపద కళాకారుడు దర్శనం మొగిలయ్య (కిన్నెర మొగిలయ్య) తనకు ప్రభుత్వం కేటాయించిన స్థలానికి ఇప్పటికీ పట్టా అందకపోవడంపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. సమస్య పరిష్కారం కోసం రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డిను కలిసి వినతిపత్రం సమర్పించారు. మొగిలయ్యకు గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అబ్దుల్లాపూర్ మేట్ మండలం కుంట్లూరు గ్రామంలో 600 గజాల నివాస స్థలం కేటాయించారు. అనంతరం ప్రస్తుత ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి చేతుల మీదుగా సంబంధిత జీవో ప్రతిని కూడా అందుకున్నారు. అయితే రెండేళ్లు గడిచినా ఆ స్థలం ఇంకా తన చేతికి రాలేదని మొగిలయ్య వాపోయారు.

తనకు కేటాయించిన భూమి కోర్టు వివాదంలో చిక్కుకోవడంతో సమస్య మరింత జటిలంగా మారిందన్నారు. కేసు పరిష్కారం కోసం న్యాయవాదుల ఫీజులు, కోర్టు ఖర్చుల నిమిత్తం ఇప్పటివరకు సుమారు రూ.9 లక్షల వరకు అప్పులు చేసినట్లు తెలిపారు. అయినప్పటికీ సమస్యకు పరిష్కారం కనిపించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇబ్రహీంపట్నం ఆర్డీఓ కార్యాలయం, అబ్దుల్లాపూర్ మేట్ తహసీల్దార్ కార్యాలయం సహా అనేక ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగినా ఫలితం లేకపోయిందన్నారు. గత రెండేళ్లలో పలువురు కలెక్టర్లు మారినా తన సమస్య మాత్రం అలాగే ఉందని పేర్కొన్నారు.

తనకు వయస్సు పైబడిందని, జీవితంలో మిగిలిన కొద్దిరోజుల్లో అయినా ఆ స్థలాన్ని స్వాధీనం చేసుకుని తన నలుగురు పిల్లలకు పంచి ఇవ్వాలనే కోరిక ఉందన్నారు కిన్నెర మొగిలయ్య.. పట్టా రాకపోవడంతో కుటుంబ సభ్యుల వద్ద కూడా అవమానాలు ఎదుర్కొంటున్నానని చెప్పారు. స్థానిక స్థాయిలో సమస్య పరిష్కారం కాకపోతే నేరుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి న్యాయం చేయాలని కోరతానని కిన్నెర మొగిలయ్య స్పష్టం చేశారు. పద్మశ్రీ అవార్డు అందుకున్న కళాకారుడికి ప్రభుత్వం కేటాయించిన స్థలం ఇప్పటికీ అందకపోవడం చర్చనీయాంశంగా మారింది.







# ఏనుగు పేడతో కాఫీ.. ఒక్క కప్పు ధర రూ.4,700!

**ఏనుగు పేడ నుంచి సేకరించిన గింజలతో కాఫీ తయారీ**
**'బ్లాక్ ఐవరీ కాఫీ'గా ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు**
**ఒక్క కప్పు ధర దాదాపు రూ.4,700**
**కిలో ధర 2,000 డాలర్ల వరకు ఉండొచ్చు**
**థాయ్‌లాండ్‌లో పరిమిత స్థాయిలో ఉత్పత్తి**
**ఏనుగుల జీర్ణవ్యవస్థలో సహజ ప్రాసెసింగ్**

కాఫీ అంటే చాలా మందికి ఇష్టం. ఉదయం ఓ కప్పు కాఫీతో రోజును ప్రారంభించే వాళ్లు కోట్లలో ఉంటారు. కానీ ఒక కప్పు కాఫీ ధర రూ.4,700 దాటితే? అదీ ఏనుగు పేడ నుంచి సేకరించిన గింజలతో తయారైతే? వినడానికి ఆశ్చర్యంగా ఉన్నా.. ఇదే ప్రపంచంలో అత్యంత అరుదైన, ఖరీదైన కాఫీల్లో ఒకటిగా గుర్తింపు పొందింది.

ఏంటీ బ్లాక్ ఐవరీ కాఫీ?

థాయ్‌లాండ్‌లో తయారయ్యే 'బ్లాక్ ఐవరీ కాఫీ' ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన కాఫీ రకాలలో ఒకటి. దీని ధర కిలోకు దాదాపు 2,000 డాలర్ల వరకు ఉంటుంది. ఒక్క



కప్పు కాఫీ ధరే సుమారు 50 డాలర్లు. అంటే భారత కరెన్సీలో దాదాపు రూ.4,700కు పైమాటే. ఈ కాఫీ ప్రత్యేకత ఏంటంటే... గింజలను ఏనుగుల జీర్ణవ్యవస్థ ద్వారా ప్రాసెస్ చేస్తారు.

తయారీ విధానం ఇదే

కాఫీ గింజలను బియ్యం, అరటిపండ్లు, ఇతర పండ్లతో కలిపి ఏనుగులకు ఆహారంగా ఇస్తారు. ఆహారం జీర్ణమయ్యే సమయంలో కాఫీ గింజలు కూడా ప్రత్యేక ప్రక్రియకు లోనవుతాయి. 15 నుంచి 17 గంటల తర్వాత ఏనుగుల మల విసర్జన నుంచి ఆ గింజలను సేకరించి శుభ్రపరుస్తారు. అనంతరం వాటిని ప్రాసెస్ చేసి కాఫీ తయారు చేస్తారు. ఈ ప్రక్రియ వల్ల కాఫీకి ప్రత్యేకమైన రుచి, సువాసన వస్తుందని కాఫీ ప్రియులు చెబుతున్నారు.

అంత ఖరీదెందుకు?

ఈ కాఫీ తయారీ ప్రక్రియ చాలా నెమ్మదిగా సాగుతుంది. గింజల సేకరణ నుంచి ప్రాసెసింగ్ వరకు ప్రతి దశలో అధిక శ్రమ అవసరం. అలాగే ఉత్పత్తి పరిమితంగా ఉండటం కూడా ధర పెరగడానికి కారణం. కాఫీలో చాక్లెట్, నట్స్, మట్టి వాసనల మిశ్రమ రుచి ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. ఏనుగుల ఆరోగ్యానికి హాని కలగకుండా ఈ ప్రక్రియ నిర్వహిస్తున్నామని తయారీ సంస్థలు పేర్కొంటున్నాయి.

# ఈసారి ఈ 7 రకాల సన్నాలకే ప్రభుత్వ బోనస్ - విత్తనాలు కొనే ముందు ఓసారి చూసుకోండి

: రాష్ట్రంలో ఏటా రైతులు 33 రకాలైన సన్న వరి సాగు చేసేవారు. వీటిల్లో కొన్ని ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో సేకరిస్తుండగా, మిగతావి ప్రైవేటు మిల్లర్లు కొంటున్నారు. రైస్ మిల్లర్లు, ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు అన్నదాతలను ఇబ్బందులు పెడుతున్నారు. కొంతమంది మీరు పండించిన ధాన్యం రకం కొనలేమని చేతులెత్తేస్తున్నారు. మరి కొంతమంది 50 కిలోల బస్తాకు రెండు నుంచి 4 కేజీల తరుగును తీస్తున్నారు.

వీటిని గుర్తించిన ప్రభుత్వం ఏడు రకాల సన్నాలనే పండించాలని రైతులకు సూచిస్తోంది. రైతు వేదికల్లో ఈ నెల 23 నుంచి విత్తన మేళాలను నిర్వహించి, వాటి ప్రయోజనాలపై అన్నదాతలకు విస్తృత ప్రచారం కల్పించాలని నిర్ణయించింది. వీటికి మాత్రమే కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన కనీస మద్దతు ధరకు (ఎంఎస్‌పీ) అదనంగా రూ.500 బోనస్‌ను చెల్లించాలని భావిస్తోంది.

ఆ 7 రకాలు ఇవే :

తెలంగాణ సోన రకం (ఆర్ఎన్ఆర్-15048) : పంట కాలం వ్యవధి 120నుంచి 125రోజులు ఉంటుంది. ఇవి బ్లాస్ట్ వ్యాధిని తట్టుకోగలిగే సామర్థ్యాన్ని కలిగి ఉంటాయి. హెడ్ రైస్ రికవరీ 67 శాతంపైనే ఉంటుందని అధికారులు చెబుతున్నారు.

సాంబ మసూరి రకం (బీపీటీ-5204) : ఈ పంట కాలపరిమితి 145 నుంచి 150 రోజులు ఉంటుంది. సుగంధబరితమైన ధాన్యం గింజ. ఎగుమతులకు అనుకూలంగా ఉంటుంది.

కేఎన్ఎం (1638) : కేఎన్ఎం పంట కాలపరిమితి 125 నుంచి 130 రోజులు ఉంటుంది. వ్యాధులను తట్టుకొనగలిగే శక్తి ఉంటుంది.



హెచ్ఎంటీ సోన : ఈ పంట కాలపరిమితి 135 నుంచి 145 రోజులు ఉంటుంది. సూపర్ ఫైన్ రకం తెల్లని గింజ. అద్భుతమైన రుచి. మార్కెట్‌లో ఈ రకం ధాన్యానికి మంచి డిమాండ్ ఉంది.

జైశ్రీరాం : ఈ రకం పంట కాలపరిమితి 125 నుంచి 130 రోజులు. అధిక దిగుబడినిస్తుంది. వర్షాకాలం, యాసంగి సీజన్‌లో సాగుకు అనుకూలం.

వీజీఎల్-44 : వీజీఎల్ పంట కాలవ్యవధి 130 నుంచి 145 రోజులు ఉంటుంది. స్థిరమైన దిగుబడి. అన్నిరకాల నేలలకు అనుకూలం.

కేఎన్ఎం (7715) : ఈ పంట కాలపరిమితి 125 నుంచి 130 రోజులు. సూపర్ ఫైన్ రకం. మార్కెట్‌లో వీటిని మంచి డిమాండ్ ఉంది. సాగులోనూ స్థిరత్వం ఉంటుంది.

సన్నాలకే పెద్దపీట : ఎల్‌నినో నేపథ్యంలో క్రయవిక్రయాలు, ఎగుమతులు, వినియోగ అవసరాల నిమిత్తం తెలంగాణ రాష్ట్రంలో వరి సాగులో సన్నాలకే పెద్దపీట వేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. వానాకాలం సీజన్‌లో 1.34 కోట్ల ఎకరాల విస్తీర్ణంలో సాగు చేయాలని వ్యవసాయశాఖ భావించగా ఇందులో 69 లక్షల ఎకరాల్లో వరి సాగు జరుగుతుందని ప్రాథమికంగా అంచనా వేసింది. వాటిల్లో 7 సన్న రకాలనే 38.19 లక్షల ఎకరాల్లో సాగు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం పేర్కొంది. ఈ 7 రకాలే గత సీజన్‌లో 27.88 లక్షల ఎకరాల్లో సాగయ్యాయి. నిరుటి కంటే 10.31 లక్షల పెంచి ప్రభుత్వం లక్ష్యాన్ని నిర్దేశించింది. బోనస్ వర్తింపు, సాగు విస్తీర్ణం పెంపుదల, పంపిణీ, సబ్సిడీ, విత్తనాల లభ్యత, తదితర అంశాలను వ్యవసాయ శాఖ మంత్రిమండలి ఆమోదానికి సమర్పించింది.

# ఉద్ధవ్ వర్గానికి కోలుకోలేని దెబ్బ

:శివసేన-ఖదీు అధినేత ఉద్ధవ్ ఠాక్రేకు కోలుకోలేని దెబ్బ తగిలింది. ఆ పార్టీకి చెందిన ఆరుగురు తిరుగుబాటు ఎంపీలు అధికారికంగా మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ శిందే నేతృత్వంలో శివసేనలో చేరారు. దక్షిణ ముంబయిలోని వై.బి.చవాన్ సెంటర్‌లో ఏకనాథ్ శిందే సమక్షంలో వీరు పార్టీ కండువా కప్పుకున్నారు. లోక్‌సభలో శివసేన ఖదీుకి మొత్తం తొమ్మిది మంది ఎంపీలు ఉండగా, అందులో ఏకంగా ఆరుగురు పార్టీ మారారు. ఈ పరిణామంతో లోక్‌సభలో శిందే వర్గం శివసేన ఎంపీల బలం 7 నుంచి 13కి పెరిగింది. మూడింట రెండొంతుల మెజారిటీ ఎంపీలు శివసేన-ఖదీుని వీడటంతో వీరిపై పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం కింద అనర్హత వేటు పడే అవకాశం లేదు.

ఊహాగానాలకు తెర

గత కొన్ని రోజులుగా సాగుతున్న రాజకీయ ఉత్కంఠకు, ఊహాగానాలకు తెరదించుతూ, శివసేన (ఉద్ధవ్ బాలాసాహెబ్ ఠాక్రే) వర్గానికి చెందిన ఆరుగురు ఎంపీలు- సంజయ్ హరిభావూ జాదవ్, సాహెబ్ రాజారామ్ వాక్‌చౌరే, ఓంప్రకాశ్ భూపాల్ సింగ్ , నింబాల్కర్, సంజయ్ దినా పాటిల్, సంజయ్ ఉత్తమ్‌రావ్ దేశ్ ముఖ్, నగేశ్ బాపూరావ్ పాటిల్ అస్తికర్ సోమవారం ఏక్‌నాథ్ శిందే వర్గంలో చేరారు. ఈ సందర్భంగా ఏక్‌నాథ్ శిందే విలేకరులతో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు.

"శివసేన (యూబీటీ)కి చెందిన ఆరుగురు ఎంపీలు ఇవాళ మా పక్షంలో చేరారు. అసలైన శివసేనను కాపాడుకునేందుకు 2022లో జరిగిన రాజకీయ చీలికకు ఇది కొనసాగింపు. ఈ ఎంపీలు తమ స్వార్థ ప్రయోజనాల కోసం కాకుండా, తమ నియోజకవర్గాల అభివృద్ధి కోసమే మా పార్టీలో చేరారు. బాలాసాహెబ్ ఠాక్రే, ఆనంద్ దిఘేల అసలైన శివసేనలోకి ఈ ఆరుగురు కట్టర్ శివసైనిక్ ఎంపీలను మేము స్వాగతిస్తున్నాం. 2022లో బాలాసాహెబ్ శివసేనను రక్షించుకోవడానికి 40 మంది ఎమ్మెల్యేలతో కలిసి మేము తిరుగుబాటు చేశాం. ఇది అదే ఉద్యమానికి చెందిన రెండో దశ. శివసేన సిద్ధాంతాలను, బాలాసాహెబ్ ఆశయాలను కాపాడడమే మా లక్ష్యం. అందుకే ఈ ఎంపీలు అసలైన శివసేనలోకి రావాలని నిర్ణయించుకున్నారు. దీనితో ఆపరేషన్ టైగర్ సక్సెస్ అయ్యింది."

– ఏక్‌నాథ్ శిందే, మహారాష్ట్ర ఉపముఖ్యమంత్రి



మా దగ్గర చాలా మంది 'సంజయ్'లు ఉన్నారు!

ఇదే సమయంలో తిరుగుబాటు ఎంపీలపై విమర్శలు గుప్పిస్తున్న శివసేన (యూబీటీ) నేత సంజయ్ రౌత్‌పై శిందే తనదైన శైలిలో చమత్కార బాణాలు వదిలారు. "ఈ రోజు ఆరుగురు ఎంపీలు మాతో చేరారు. కాబట్టి ఇప్పుడు మా వద్ద ముగ్గురు 'సంజయ్'లు ఉన్నారు. వీరితోపాటు మా ఎమ్మెల్యే సంజయ్ రాథోడ్ కూడా ఇక్కడే ఉన్నారు. మా వద్ద ఇంత మంది సంజయ్‌లు ఉన్నప్పుడు, ఇక వేరే సంజయ్ (రౌత్) గురించి మాట్లాడాల్సిన అవసరం లేదు. నేను ఎవరి గురించి మాట్లాడుతున్నానో మీకు తెలుసు కదా?" అని అన్నారు.

మాకు ప్రజల మద్దతు ఉంది!

2022లో తాము చేసిన తిరుగుబాటుకు ప్రజల మద్దతు లభించిందని, ప్రస్తుతం శివసేనకు 60 మంది ఎమ్మెల్యేలు ఉన్నారని ఏక్‌నాథ్ శిందే పేర్కొన్నారు. "ఓంరాజే నింబాల్కర్ తన కార్యకర్తలతో చర్చించిన తర్వాత, పెద్ద మనస్సుతో మా వద్దకు వచ్చారు. ప్రజలు ఆయన్ను రీల్ స్టార్ అంటారు. కానీ నా దృష్టిలో ఆయన రియల్ స్టార్. వీరంతా తమ వ్యక్తిగత ప్రయోజనాల కోసం రాలేదు. తమ నియోజక వర్గాల బాగు కోసం వచ్చారు. 2022లో మేము తీసుకున్న నిర్ణయాన్ని ప్రజలు అంగీకరించారు. ఆ తర్వాత మేము ప్రజా కోర్టులో(ఎన్నికల్లో)కి వెళ్లినప్పుడు ప్రజలు మమ్మల్ని ఆదరించారు. మేము తిరుగుబాటు చేసినప్పుడు మా వద్ద కేవలం 40 మంది ఎమ్మెల్యేలు మాత్రమే ఉన్నారు. కానీ ఆ తర్వాత జరిగిన ఎన్నికల్లో మా బలం 40 నుంచి 60కి పెరిగింది" అని శిందే గుర్తుచేశారు.

ఆపరేషన్ టైగర్ సక్సెస్

2022లో శిందే పలువురు ఎమ్మెల్యేలతో కలిసి ఉద్ధవ్ ఠాక్రే నుంచి విడిపోయి, పార్టీని రెండుగా చీల్చిన సంగతి తెలిసిందే. లోక్‌సభలో శివసేన (యూబీటీ)కి 9 మంది ఎంపీలు ఉన్నారు. కానీ గతవారం శివసేన (యూబీటీ) పిలిచిన పార్లమెంటరీ పార్టీ సమావేశానికి కేవలం 3 లోక్‌సభ ఎంపీలు మాత్రమే హాజరయ్యారు. దీనితో తిరుగుబాటు చేసిన ఆరుగురు ఎంపీలపై క్రమశిక్షణా చర్యలు చేపట్టినట్లు ఉద్ధవ్ ఠాక్రే వర్గం ప్రకటించింది. ఈ నేపథ్యంలో వారు శిందే వర్గంలో చేరడంతో ఆపరేషన్ టైగర్ సక్సెస్ అయ్యిందని చెప్పవచ్చు.

# నీట్ యూజీ 202రీ-ఎగ్జామ్‌లో భారీ స్కామ్.. పరీక్ష రాసిన డమ్మీగాళ్లు! 24 మంది అరెస్ట్

నీట్ యూజీ 2026 రీ-ఎగ్జామ్‌కు సంబంధించిన భారీ మోసాన్ని బిహార్ పోలీసులు ఛేదించారు. లఖిసరాయ్ జిల్లాలో ప్రాక్సీ అభ్యర్థులతో పరీక్షలు రాయించే రాకెట్‌ను బట్టబయలు చేసి 24 మందిని అరెస్ట్ చేశారు. అరెస్టైన వారిలో ప్రముఖ వైద్య కళాశాలలకు చెందిన మెడికల్ విద్యార్థులు కూడా ఉన్నట్లు సమాచారం. ఒక్కో అభ్యర్థి నుంచి రూ.30 నుంచి రూ.40 లక్షల వరకు వసూలు చేసి ప్రాక్సీలతో పరీక్షలు రాయించినట్లు దర్యాప్తులో వెలుగులోకి వచ్చింది. ఈ ఘటన నీట్ పరీక్షల భద్రత, పారదర్శకతపై మరోసారి చర్చకు దారితీసింది..నీట్ యూజీ 2026 రీ-ఎగ్జామ్‌కు సంబంధించిన భారీ మోసాన్ని బీహార్ పోలీసులు చేధించారు. బిహార్‌లోని లఖిసరాయ్ జిల్లాలో నిర్వహించిన దాడుల్లో నకిలీ అభ్యర్థులతో పరీక్షలు రాయించే ముఠాను పోలీసులు ఛేదించారు. ఈ కేసులో మొత్తం 24 మందిని అరెస్ట్ చేశారు. ఇందులో దేశంలోని ప్రముఖ వైద్య విద్యాసంస్థలకు చెందిన మెడికల్ విద్యార్థులు కూడా ఉండటం కలకలం రేపుతోంది. జూన్ 21న దేశవ్యాప్తంగా రీ-టెస్ట్ నిర్వహించిన మరుసటి రోజే ఈ దాడులు జరిగాయి. పెద్ద మొత్తంలో అసలు అభ్యర్థుల తరపున డబ్బు తీసుకుని ఇతరులు వైద్య ప్రవేశ పరీక్షకు హాజరయ్యేలా ఏర్పాటు చేస్తున్న ఒక మోసపూరిత ప్రాక్సీ పరీక్షల నెట్‌వర్క్‌ను దర్యాప్తు అధికారులు పట్టుకున్నారు. మోసపూరిత మార్గాల ద్వారా ప్రవేశాలు ఇప్పించడానికి ఒక్కో అభ్యర్థి నుంచి రూ. 30 లక్షల నుంచి రూ. 40 లక్షల వరకు డీల్ కుదిరినట్లు ప్రాథమిక విచారణలో వెల్లడైంది.అరెస్టు అయిన వారిలో పాట్నా మెడికల్ కాలేజ్ అండ్ హాస్పిటల్ (ావీజఎ), గయా మెడికల్ కాలేజ్, ఎయిమ్స్ రాయ్‌బరేలి, బనారస్ హిందూ విశ్వవిద్యాలయం (దీఎఖ)కు చెందిన వైద్య విద్యార్థులు ఉన్నారని తెలిపారు. పరీక్ష సమయంలో నిజమైన నీట్ (చీజుఙు) అభ్యర్థులుగా నటింపజేయడానికి ఈ విద్యార్థులను నియమించారని పోలీసులు భావిస్తున్నారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాల హసన్‌పూర్, కేఆర్‌కే ఉన్నత సెకండరీ పాఠశాల, లఖిసరాయ్‌లోని కేంద్రీయ విద్యాలయంతో సహా పలు పరీక్షా కేంద్రాలలో నిర్వహించిన దాడులలో ఈ అరెస్టులు జరిగాయి. బయోమెట్రిక్ తనిఖీ సమయంలో లోపాలు ఉండవచ్చనే అనుమానంతో.. పలు పరీక్షా కేంద్రాలలో బయోమెట్రిక్ ధృవీకరణకు బాధ్యత వహించే ఏజెన్సీకి చెందిన 14 మంది ఉద్యోగులను కూడా పోలీస్ అధికారులు అదుపులోకి తీసుకున్నారు.




ఈ ఆపరేషన్ వెనుక సూత్రధారిగా భావిస్తున్న వ్యక్తిని కూడా దర్యాప్తు అధికారులు అరెస్టు చేశారు. ఈ దాడుల సమయంలో పోలీసులు మొబైల్ ఫోన్‌లు, అనేక ముఖ్యమైన పత్రాలను స్వాధీనం చేసుకున్నారు. ఇవి దర్యాప్తులో కీలక పాత్ర పోషించనున్నాయి. ఈ నెట్‌వర్క్.. ఇతర కేంద్రాలలో కూడా ఇలాంటి కార్యకలాపాలు జరిపాయా లేదా? అనే కోణంలో దర్యాప్తు పరిశీలిస్తోందని లఖిసరాయ్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ ప్రేరణ కుమార్ తెలిపారు. ఈ రాకెట్‌కు సంబంధం మధ్యవర్తులను గుర్తించేందుకు అధికారులు నిందితుల నుంచి స్వాధీనం చేసుకున్న డిజిటల్ ఆధారాలను కూడా విశ్లేషిస్తున్నారు. నీట్-యూజీ 2026 పేపర్ లీక్ నేపథ్యంలో ఆదివారం (జూన్ 2) నీట్ రీటెస్ట్ నిర్వహించారు. అన్ని అవాంతరాలు దాటుకుని పరీక్ష సజావుగా నిర్వహించామని ఎన్టీయే ఓపక్క ప్రగడ్భాలు పోతున్న సమయంలో ఈ పరిణామం చోటుచేసుకోవడం దేశ వ్యప్తంగా చర్చకు దారి తీసింది.


కాగా కట్టుదిట్టమైన భద్రతా చర్యల నడుమ దేశంలో ఇప్పటివరకు నిర్వహించిన అతిపెద్ద పరీక్షలలో నీట్ రీ ఎగ్జాం ఒకటి. దేశంలోని 551 నగరాలు, 14 అంతర్జాతీయ ప్రదేశాలలో ఉన్న 5,440 కేంద్రాలలో ఈ పరీక్షకు 22 లక్షలకు పైగా అభ్యర్థులు హాజరయ్యారు. ఈ పరీక్షను మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5.15 గంటల వరకు నిర్వహించారు. అర్హత కలిగిన దివ్యాంగ అభ్యర్థులకు అదనపు సమయం కూడా కల్పించారు.

# యుద్ధానికి సిద్ధం' అంటున్న పాక్ మంత్రి.. సింధు జలాలపై కొత్త డ్రామా..!

ఉగ్రవాదంపై చర్యలు తీసుకోవాలన్న భారత డిమాండ్‌ను పక్కనబెట్టి పాకిస్థాన్ మరోసారి యుద్ధ భాష మాట్లాడింది. సింధు జలాల అంశాన్ని కారణంగా చూపుతూ భారత్‌ను రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేసింది. నీటి ప్రవాహానికి ముప్పు వాటిల్లుతోందని భావిస్తే యుద్ధానికైనా వెనుకాడబోమని ఆ దేశ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ కవ్వించారు. ఇప్పటికే ఉగ్రవాదం, సరిహద్దు ఉద్రిక్తతలను సాకుగా వాడుకున్న పాక్.. ఇప్పుడు సింధూ జలాల అంశాన్ని రాజకీయం చేస్తోంది.పాక్‌కు చెందిన ఏఆర్‌వై న్యూస్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఖవాజా ఆసిఫ్ ఈ వ్యాఖ్యలు చేశారు. సింధు నదీ జలాల విషయంలో తమ దేశ ప్రయోజనాలకు ముప్పు ఏర్పడుతోందని భావిస్తే సైనిక చర్యకు దిగే అవకాశాన్ని కొట్టిపారేయలేమన్నారు. నీటి హక్కులు తమ జాతీయ భద్రతలో భాగమని పేర్కొన్నారు. అయితే భారత్ మాత్రం అంతర్జాతీయ నిబంధనల ప్రకారమే వ్యవహరిస్తోందని, పాక్ చేస్తున్న ఆరోపణలు వాస్తవాలకు దూరంగా ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు.

పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత భారత్ సింధు జలాల ఒప్పందాన్ని నిలిపివేసిన విషయం తెలిసిందే. ఆ దాడిలో 26 మంది అమాయకులు ప్రాణాలు కోల్పోయారు. దాడికి పాకిస్థాన్ మద్దతు ఉన్న ఉగ్రవాద సంస్థలే కారణమని భారత్ స్పష్టం చేసింది. సరిహద్దు దాటి జరిగే ఉగ్రవాదానికి చెక్ పెట్టకుండా పాక్ బాధిత దేశంలా వ్యవహరించడం విడ్డూరంగా ఉందని విశ్లేషకులు అంటున్నారు. ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తూ, మరోవైపు ఒప్పందాల గురించి మాట్లాడటం ద్వంద్వ వైఖరికి నిదర్శనమని పేర్కొంటున్నారు.ఇటీవల కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్ చేసిన వ్యాఖ్యలు పాక్‌లో కలకలం రేపాయి. భారత హక్కులకు చెందిన నీటిని పూర్తిగా వినియోగించుకునే దిశగా చర్యలు తీసుకుంటామని ఆయన సంకేతాలు ఇచ్చారు. దీనిని పాక్ తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. అయితే భారత భూభాగంలో లభించే జల వనరులను దేశ అవసరాలకు అనుగుణంగా వినియోగించుకోవడం సహజమేనని నిపుణులు చెబుతున్నారు.పాక్ ప్రస్తుతం తీవ్ర నీటి సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. వాతావరణ మార్పులు, నీటి నిర్వహణలో వైఫల్యాలు, పాతబడిన సాగునీటి వ్యవస్థల కారణంగా సమస్య మరింత తీవ్రమైంది. ఈ అంతర్గత వైఫల్యాలను పక్కనబెట్టి భారత్‌పై నిందలు మోపడం ద్వారా ప్రజల దృష్టిని మళ్లించే ప్రయత్నం జరుగుతోందన్న విమర్శలు వినిపిస్తున్నాయి. జలాల అంశాన్ని అంతర్జాతీయ వేదికలపైకి తీసుకెళ్లినా, ఉగ్రవాదంపై తన వైఖరిని మార్చకపోతే పాక్ వాదనలకు పెద్దగా మద్దతు లభించే అవకాశం లేదని దౌత్య వర్గాలు భావిస్తున్నాయి.

# ఖదీజా'గా మారిన బబిత.. పాకిస్తాన్ వెళ్లేందుకు యత్నం.. జైష్ లింకులతో మహిళ అరెస్ట్!



రాజస్థాన్‌లో ఉగ్రవాద సంబంధాల అనుమానాలపై యాంటీ టెర్రరిజం స్క్వాడ్ (ూఖా) కీలక చర్య చేపట్టింది. సవాయ్ మాధోపూర్ జిల్లాకు చెందిన బబిత ధాకడ్ అనే మహిళను అరెస్ట్ చేసింది. మిలిటరీ ఇంటెలిజెన్స్ అందించిన సమాచారంతో ఈ ఆపరేషన్ నిర్వహించినట్లు అధికారులు వెల్లడించారు. అనుమానిత యువతిని అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టడంతో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి.రాజస్థాన్‌లో ఉగ్రవాద సంబంధాల అనుమానాలపై యాంటీ టెర్రరిజం స్క్వాడ్ కీలక చర్య చేపట్టింది. సవాయ్ మాధోపూర్ జిల్లాకు చెందిన బబిత ధాకడ్ అనే మహిళను అరెస్ట్ చేసింది. మిలిటరీ ఇంటెలిజెన్స్ అందించిన సమాచారంతో ఈ ఆపరేషన్ నిర్వహించినట్లు అధికారులు వెల్లడించారు. అనుమానిత యువతిని అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టడంతో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి.దర్యాప్తులో భాగంగా బబిత సోషల్ మీడియా ద్వారా జైష్-ఎ-మొహమ్మద్ ఉగ్రవాద సంస్థకు చెందిన హ్యాండ్లర్లతో సంబంధాలు కొనసాగించినట్లు గుర్తించినట్లు సమాచారం. ఆన్‌లైన్ ద్వారా తీవ్రవాద భావజాలానికి ఆకర్షితురాలై, క్రమంగా బ్రెయిన్‌వాష్‌కు గురైనట్లు ఏజెన్సీలు అనుమానిస్తున్నాయి. పోలీసుల వివరాల ప్రకారం, బబిత ఆన్‌లైన్‌లో కల్మా పఠించి ఇస్లాం మతంలోకి మారినట్లు గుర్తించారు. మత మార్పిడి అనంతరం ఆమె తన పేరును "ఖదీజా"గా మార్చుకున్నట్లు విచారణలో తేలింది. అలాగే పాకిస్తాన్‌కు వెళ్లేందుకు ప్రయత్నాలు చేసినట్లు, ఆ దిశగా కొన్ని ఏర్పాట్లు కూడా చేసుకున్నట్లు అధికారులు అనుమానిస్తున్నారు.జైపూర్‌లో ఆమె స్లీపర్ సెల్‌గా పనిచేసి ఉండొచ్చనే కోణంలో ఏటీఎస్ అధికారులు దర్యాప్తు ముమ్మరం చేశారు. ఆమె మొబైల్ ఫోన్లు, సోషల్ మీడియా ఖాతాలు, కమ్యూనికేషన్ వివరాలను స్వాధీనం చేసుకుని విశ్లేషిస్తున్నారు. ఆమెకు స్థానికంగా లేదా విదేశాల్లో మరెవరితోనైనా సంబంధాలు ఉన్నాయా అనే అంశాన్ని కూడా పరిశీలిస్తున్నారు.ఈ కేసు జాతీయ భద్రతకు సంబంధించిన అంశం కావడంతో కేంద్ర భద్రతా సంస్థలు రంగంలోకి దిగాయి. ప్రస్తుతం బబిత ధాకడ్‌ను ఏటీఎస్ కస్టడీలో ఉంచి విచారిస్తున్నారు. ఆమె ద్వారా మరిన్ని కీలక వివరాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు. ఈ ఘటన రాజస్థాన్‌లో భద్రతా వర్గాలను అప్రమత్తం చేసింది.

# మంటల మధ్య చిక్కుకున్నా భయం లేదు.. ఈ పరికరం ఉంటే సేఫ్‌గా బయటపడొచ్చు! 30 అంతస్తుల ఎత్తు నుంచైనా




దేశంలోని ప్రధాన నగరాల్లో ఎత్తైన భవనాల్లో నివసించే ప్రజల సంఖ్య వేగంగా పెరుగుతోంది. అయితే, అగ్నిప్రమాదం వంటి అత్యవసర పరిస్థితుల్లో, సురక్షితంగా బయటకు వెళ్లడానికి ప్రజలకు పరిమిత మార్గాలు మాత్రమే ఉంటాయి. లిఫ్టులు తరచుగా పనిచేయవు, మెట్ల మార్గాలు పొగతో నిండిపోతాయి. ఈ ప్రమాదాన్ని ముందుగానే ఊహించి, ఢిల్లీకి చెందిన ఒక స్టార్టప్ సంస్థ, ప్రజలను బాల్కనీల నుండి నేరుగా కింది అంతస్తుకు సురక్షితంగా తరలించగల ఒక ప్రత్యేకమైన భద్రతా వ్యవస్థను అభివృద్ధి చేసింది. ఈ వ్యవస్థకు సంబంధించిన ఒక వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.మెట్రో నగరాల్లో బహుళ అంతస్తుల భవనాలు వేగంగా పెరుగుతున్నాయి. అయితే, ఈ ఎత్తైన భవనాలలో అగ్ని ప్రమాదాలు లేదా భూకంపాలు వంటి అత్యవసర పరిస్థితులు ఏర్పడినప్పుడు ప్రాణనష్టం ఎక్కువగా జరుగుతోంది. అలాంటి సమయాల్లో లిఫ్టులు పనిచేయవు, మెట్లు పూర్తిగా పొగతో నిండిపోతాయి. ఈ తీవ్రమైన సమస్యకు శాశ్వత పరిష్కారాన్ని చూపుతూ ఢిల్లీకి చెందిన సేఫ్ స్కైడ్రాప్ అనే సేఫ్టీ స్టార్టప్ సరికొత్త సాంకేతికతను అందుబాటులోకి తెచ్చింది. భారతదేశపు మొట్టమొదటి సిఈ-ధృవీకృత (జజు-ఎవతీఅటఅవఐ) పర్సనల్ వర్టికల్ ఎగ్రెస్ పరికరాన్ని వీరు పరిచయం చేశారు. దీన్నే బాల్కనీ ఎస్కేప్ సిస్టమ్ అని పిలుస్తున్నారు.

ఈ సరికొత్త భద్రతా పరికరం ఎలా పనిచేస్తుందో చూపించే ఒక వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతోంది. ఒక వ్యక్తి బాల్కనీ నుండి చాలా నెమ్మదిగా, సురక్షితంగా కిందకు దిగడం మనం అందులో చూడవచ్చు. ఈ పరికరం అతిపెద్ద ప్రత్యేకత ఏమిటంటే, ఇది పనిచేయడానికి ఎటువంటి విద్యుత్ (జుశ్రీవష్‌తీఱఎఱ్‌ఎ) లేదా బ్యాటరీల అవసరం లేదు. దీనిని బాల్కనీలోని ఒక బలమైన గోడకు శాశ్వతంగా అమర్చుతారు.

సిల్క్,శాటిన్ మధ్య తేడా ఏంటి? ఒరిజినల్ పట్టును గుర్తించే చిట్కాలు

అత్యవసర పరిస్థితి తలెత్తినప్పుడు, భవనంలో ఉన్న వ్యక్తి కేవలం ఈ యూనిట్‌ను తెరిచి, దానిలోని సేఫ్టీ హార్నెస్ (ూఖటవీఎ ఋతీఅవంం) ధరించి, తన్ను తాను కేబుల్‌కు కనెక్ట్ చేసుకోవాలి. ఆ తర్వాత ఈ సిస్టమ్ స్వయంచాలకంగా, అత్యంత సురక్షితమైన, నియంత్రిత వేగంతో వ్యక్తిని కిందకు దించుతుంది. ఇందులో పిల్లల కోసం ఎక్స్‌ట్రా ప్రత్యేకమైన సేఫ్టీ హార్నెస్ సౌకర్యం కూడా ఉంది. ఒకే కేబుల్ సహాయంతో కుటుంబ సభ్యులు ఒకరి తర్వాత ఒకరు వరుసగా కిందకు దిగవచ్చు. ఈ కేబుల్ దాదాపు 99 మీటర్ల ఎత్తు (సుమారు 30 అంతస్తుల వరకు) సమర్థవంతంగా పనిచేస్తుందని కంపెనీ తెలిపింది.ఈ పరికరాన్ని కొనుగోలు చేసే ప్రతి వినియోగదారునికి కంపెనీ ఉచితంగా శిక్షణ ఇవ్వడంతో పాటు, క్రమం తప్పకుండా దీని పనితీరును చెక్ చేస్తూ ఉంటుంది. అత్యవసర సమయాల్లో రెస్క్యూ టీమ్స్ వచ్చే వరకు వేచి చూడకుండా, ప్రజలు తమ ప్రాణాలను తామే స్వయంగా కాపాడుకునేలా చేయడం ఈ ఆవిష్కరణ ముఖ్య ఉద్దేశ్యం. ఈ వైరల్ వీడియోపై నెటిజన్లు పెద్ద ఎత్తున స్పందిస్తున్నారు. అగ్ని ప్రమాదాల సమయంలో ఇలాంటి పరికరాలు ప్రాణదాతలుగా మారుతాయని కొందరు ప్రశంసిస్తుండగా, మరికొందరు అత్యవసర సమయాల్లో ఒకరి తర్వాత ఒకరు ఎంత వేగంగా కిందకు దిగవచ్చనే దానిపై మరిన్ని ప్రాక్టికల్ డెమోలు ఇవ్వాలని కోరుతున్నారు.

# పురుషుల్లో మద్యపానం, మహిళల్లో స్మోకింగ్..
# ఆరోగ్య సర్వేలో ఆందోళనకర విషయాలు

దేశంలో ప్రజారోగ్య ముఖచిత్రంపై జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే-6 (ఎన్ఎఫ్‌హెచ్ఎస్-6, 2023-24) ఆందోళనకర గణాంకాలను వెల్లడించింది. దేశవ్యాప్తంగా పురుషుల్లో మద్యపానం, పలు రాష్ట్రాల్లో మహిళల్లో పొగాకు వినియోగం పెరిగినట్లు ఈ సర్వే స్పష్టం చేసింది. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ సహా పలు రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో పురుషుల మద్యం వినియోగం పెరగడం గమనార్హం.జాతీయ స్థాయిలో 15 ఏళ్లు పైబడిన పురుషుల్లో మద్యపాన అలవాటు ఉన్నవారి సంఖ్య 18.7 శాతం నుంచి 18.9 శాతానికి స్వల్పంగా పెరిగింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, బీహార్, కేరళ, పంజాబ్, ఉత్తరప్రదేశ్ వంటి రాష్ట్రాల్లో ఈ పెరుగుదల స్పష్టంగా కనిపించింది. మద్యపాన నిషేధం అమల్లో ఉన్న బీహార్‌లో సైతం పురుషుల మద్యం వినియోగం 15.4 శాతం నుంచి 16.5 శాతానికి పెరగడం గమనార్హం. ఆంధ్రప్రదేశ్‌లో ఈ శాతం 23.1 నుంచి 23.3కు, తెలంగాణలో 43.4 నుంచి 43.9 శాతానికి చేరింది.

దేశవ్యాప్తంగా మహిళల్లో మద్యపానం అలవాటు 1.3 శాతం నుంచి 1.1 శాతానికి తగ్గింది. అయితే ఆంధ్రప్రదేశ్‌లో (0.5 నుంచి 0.6 శాతం), తెలంగాణలో (6.7 నుంచి 7.1 శాతం) మహిళా మద్యపాన ప్రియుల సంఖ్య పెరిగింది. గుజరాత్‌లో మహిళలు, పురుషుల్లో మద్యం సేవించే వారి సగటు 5.8 శాతం నుంచి 5.2 శాతానికి తగ్గింది.మరోవైపు, దేశవ్యాప్తంగా మహిళల్లో పొగాకు వినియోగం 8.9 శాతం నుంచి 8.4 శాతానికి స్వల్పంగా తగ్గింది. అయినప్పటికీ తెలంగాణ, ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్, పశ్చిమ బెంగాల్ సహా 13 రాష్ట్రాల్లో మహిళలు పొగాకును ఎక్కువగా వినియోగిస్తున్నట్లు నివేదిక తేలింది. పురుషుల్లో పొగాకు




వినియోగం 38 శాతం నుంచి 36.3 శాతానికి తగ్గింది. గ్రామీణ ప్రాంతాల్లో అక్షరాస్యత తక్కువగా ఉండటం, ఆరోగ్య సంరక్షణ సేవలు అందుబాటులో లేకపోవడం వంటి కారణాల వల్ల పొగాకు, మద్యం వాడకం ఎక్కువగా ఉన్నట్లు నివేదిక విశ్లేషించింది.

ఈ గణాంకాలపై ఐసీఎంఆర్-ఎన్ఐసీపీఆర్ డైరెక్టర్ డాక్టర్ షాలిని సింగ్ స్పందించారు. "జాతీయ సగటులు సంతృప్తికరంగా ఉన్నట్లు అనిపించినా, పలు రాష్ట్రాల్లో సమస్య తీవ్రంగా ఉంది. అందువల్ల ప్రతి రాష్ట్రం, జిల్లాకు ప్రత్యేకమైన కార్యాచరణ అవసరం" అని ఆమె అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా గర్భిణుల్లో పొగాకు వాడకం వల్ల కలిగే నష్టాలను వివరిస్తూ, గ్రామీణ ఆరోగ్య కేంద్రాల్లో కౌన్సెలింగ్ సేవలను విస్తృతం చేయాలని ఆమె సూచించారు. క్యాన్సర్, గుండె జబ్బుల వంటి అసంక్రమిత వ్యాధులు పెరగడానికి ఈ వ్యసనాలే ప్రధాన కారణమని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

# రతన్ టాటా ప్రేమ వ్యవహారాలపై ఓ సైకాలజిస్టు ఏమన్నారంటే...!

టాటా గ్రూప్ దిగ్గజం, దివంగత పారిశ్రామికవేత్త రతన్ టాటా తన వ్యక్తిగత జీవితానికి సంబంధించి గతంలో పంచుకున్న పలు ఆసక్తికర విషయాలు మరోసారి చర్చనీయాంశమయ్యాయి. తాను జీవితంలో నాలుగు సార్లు ప్రేమలో పడ్డానని, వివాహానికి అత్యంత చేరువైనప్పటికీ అనివార్య కారణాల వల్ల ఆ అడుగు ముందుకు పడలేదని ఆయన గతంలో ఒక ఇంటర్వ్యూలో వెల్లడించారు.



జీవితాంతం అవివాహితుడిగానే ఉండిపోయిన రతన్ టాటా, అమెరికాలో ఉద్యోగం చేస్తున్న సమయం నాటి తన తొలి ప్రేమను అప్పుడు గుర్తుచేసుకున్నారు. "నా జీవితంలో అది అత్యంత గంభీరమైన ప్రేమ బంధం. నేను భారత్‌కు తిరిగి వచ్చిన తర్వాత ఆమె కూడా ఇక్కడకి రావాల్సి ఉంది. కానీ, సరిగ్గా అదే సమయంలో 1962 ఇండో-చైనా యుద్ధం సంభవించడంతో మా వివాహం నిలిచిపోయింది" అని ఆయన వివరించారు. ఆ తర్వాత కాలంలోనూ మరో మూడుసార్లు వివాహం వరకు వెళ్లినప్పటికీ, కుటుంబ బాధ్యతలు, వృత్తిపరమైన కారణాల వల్ల వెనక్కి తగ్గాల్సి వచ్చిందని పేర్కొన్నారు.

అనారోగ్యంతో ఉన్న బామ్మను చూసుకోవడానికి భారత్‌కు తిరిగి వచ్చిన రతన్ టాటా, తన పూర్తి సమయాన్ని టాటా సామ్రాజ్యాన్ని ప్రపంచ స్థాయికి చేర్చడానికే వెచ్చించారు. కొన్ని సందర్భాల్లో ఒంటరితనం వేధించినా, వృత్తిపరంగా ఉన్నత శిఖరాలను అధిరోహించడానికి అవివాహితుడిగా ఉండటమే మేలు చేసిందని ఆయన అభిప్రాయపడ్డారు.

వివిధ కారణాల వల్ల ప్రేమ బంధాలు విఫలమైనప్పుడు అది వ్యక్తులపై తీవ్ర మానసిక ప్రభావాన్ని చూపుతుందని నిపుణులు విశ్లేషిస్తున్నారు. ఇది కేవలం ఒక వ్యక్తిని కోల్పోవడం మాత్రమే కాదని, వారితో కలిసి నిర్మించుకోవాలనుకున్న భవిష్యత్తును సైతం కోల్పోవడమేనని వారు చెబుతున్నారు. ఏదేమైనా, వృత్తిపరమైన విజయాలతో పాటు వ్యక్తిగత జీవితంలోని ఒడిదొడుకులను రతన్ టాటా హుందాగా ఎదుర్కొన్న తీరు ఆయన పట్ల గౌరవాన్ని మరింత పెంచింది.ప్రముఖ కన్సల్టెంట్, క్లినికల్ సైకాలజిస్ట్ డాక్టర్ పూజా వర్మ ఈ అంశంపై స్పందిస్తూ, జీవితంలో ఒకటి కంటే ఎక్కువసార్లు ప్రేమలో పడటం సహజమైన ప్రక్రియ అని, దాని గురించి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు. ఇది వ్యక్తిగత వికాసానికి, భావోద్వేగ పరిణతికి సంకేతమని ఆమె విశ్లేషించారు."వయస్సు పెరిగే కొద్దీ ప్రేమ పట్ల మన దృక్పథం మారుతుంటుంది. మన భావోద్వేగ పరిపక్వత, గత అనుభవాలు ఇతరులతో మనం ఏర్పరుచుకునే బంధాలపై ప్రభావం చూపుతాయి. ప్రతి సంబంధం మన గురించి, మన విలువలను గురించి కొత్త పాఠాలు నేర్పుతుంది" అని డాక్టర్ వర్మ తెలిపారు.ముఖ్యంగా, అనివార్య పరిస్థితుల వల్ల సంబంధాలు ముగిసిపోయినప్పుడు ఆ మానసిక వేదన తీవ్రంగా ఉంటుందని, అలాంటి సందర్భాల్లో కేవలం ఒక వ్యక్తిని మాత్రమే కాకుండా, వారితో ఊహించుకున్న భవిష్యత్తును కూడా కోల్పోయామనే భావన కలుగుతుందని ఆమె అన్నారు. పరిస్థితులు అనుకూలించి ఉంటే బాగుండేదనే ఆలోచనలు మనసును వెంటాడుతూ ముందుకు సాగనివ్వవని వివరించారు.ఇలాంటి విడిపోవడాల వల్ల కలిగే భావోద్వేగ సంఘర్షణ.. నిద్రలేమి, నీరసం, కొత్త బంధాలపై అపనమ్మకం వంటి సమస్యలకు దారితీయవచ్చు. ఇలాంటి సమయాల్లో మనసు తరుచుగా గతాన్నే నెమరువేసుకుంటుందని, ఆ బంధంలోని వెచ్చదనాన్ని, భద్రతా భావాన్ని కోరుకుంటుందని డాక్టర్ వర్మ పేర్కొన్నారు.అయితే, గత జ్ఞాపకాలను నెమరువేసుకోవడం అంటే ఇంకా అదే ప్రేమలో ఉండిపోయినట్లు కాదని డాక్టర్ పూజా వర్మ స్పష్టం చేశారు. అవి కేవలం గడిచిపోయిన మధుర స్మృతులు మాత్రమేనని అన్నారు. పాత జ్ఞాపకాలను గౌరవిస్తూనే, వర్తమానంలో కొత్త బంధాలను ఆహ్వానించడం లేదా నూతన జీవితాన్ని ప్రారంభించడం నిజమైన భావోద్వేగ పరిణతికి, మానసిక ఆరోగ్యానికి నిదర్శనమని ఆమె ముగించారు.

# ఊరి పేరు ఇంగ్లిష్.. అంతా ఒకే కుటుంబం..

ప్రస్తుతం 125 కుటుంబాలు, 600 మంది నివాసం

గ్రామం అంటే అనేక కుటుంబాలు, వేర్వేరు వర్గాల ప్రజలు ఉండటం సహజం. కానీ బీహార్‌లోని ఓ ఊరు మాత్రం ఈ విషయంలో చాలా భిన్నంగా ఉంది. అక్కడ నివసిస్తున్న వారంతా ఒకే వంశానికి చెందినవారు. అదే తూర్పు చంపారన్ జిల్లాలోని 'ఇంగ్లిష్' గ్రామం. పేరు ఆసక్తికరంగా ఉండటమే కాదు.. మొత్తం గ్రామం ఒకే కుటుంబ వారసులతో నిండిపోవడం మరింత ప్రత్యేకతగా మారింది.

బ్రిటిష్ కాలంలో మొదలైన కథ

గ్రామస్థుల కథనం ప్రకారం 18వ శతాబ్దంలో ఫాలీ సింగ్ అనే వ్యక్తి బ్రిటిష్ పాలనలో సుబేదార్‌గా పనిచేశారు. ఓ యుద్ధ విజయానికి గుర్తింపుగా బ్రిటిష్ అధికారులు ఆయనకు కొంత భూమిని బహుమతిగా ఇచ్చారు. ఆ నేలపైనే ఈ గ్రామం ఏర్పడింది. మొదట ఆయన కుమారుడు మహిపత్ సింగ్ అక్కడ స్థిరపడగా, తరువాత ఇతర కుటుంబ సభ్యులు కూడా చేరడంతో గ్రామం రూపుదిద్దుకుంది. దానికి 'ఇంగ్లిష్'గా నామకరణం చేసుకున్నట్లు స్థానికులు చెబుతున్నారు.

అందరూ ఒకే వంశం

ఫాలీ సింగ్‌కు నలుగురు కుమారులు ఉన్నారని స్థానికులు చెబుతున్నారు. వారిలో ముగ్గురు కుమారుల వారసులే ప్రస్తుతం గ్రామంలో నివసిస్తున్నారు. ప్రస్తుతం గ్రామంలో సుమారు 125 ఇళ్లు, వాటిలో దాదాపు 600 మంది ఒకే కుటుంబ వంశానికి చెందినవారు. దీంతో ఈ గ్రామం దేశంలోనే ప్రత్యేక గుర్తింపును సంపాదించింది.



ఇప్పటికీ కొనసాగుతున్న వారసత్వం

బ్రిటిష్ పాలకులు ఫాలీ సింగ్‌కు 'రాయ్' అనే బిరుదు కూడా ఇచ్చినట్లు గ్రామస్థులు చెబుతున్నారు. స్వాతంత్ర్యం తర్వాత భూ సంస్కరణలతో కొంత భూమి ఇతరులకు వెళ్లినా గ్రామ చరిత్ర మాత్రం మారలేదు. శతాబ్దాల క్రితం ప్రారంభమైన ఓ కుటుంబ కథ నేటికీ మొత్తం గ్రామాన్ని ఒకే బంధంతో కట్టిపడేసింది.

## మూడేళ్ల తర్వాత ఇంటికి.. యువతికి కుటుంబం అదిరిపోయే స్వాగతం!



దాదాపు మూడున్నర సంవత్సరాల సుదీర్ఘ విరామం తర్వాత స్వగృహానికి చేరుకున్న ఓ యువతికి ఆమె కుటుంబ సభ్యులు అత్యంత ఆప్యాయంగా, సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. ఈ భావోద్వేగభరితమైన ఘట్టానికి సంబంధించిన వీడియో ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారుతూ నెటిజన్ల మనసు గెలుచుకుంటోంది. కుటుంబ అనుబంధాల విశిష్టతను ఈ వీడియో కళ్లకు కట్టినట్లు వివరిస్తోంది.కెన్నీ పటేల్ అనే ఇన్‌స్టాగ్రామ్ వినియోగదారుడు షేర్ చేసిన ఈ వీడియోలో, యువతి రాక కోసం కుటుంబ సభ్యులంతా ఇంటి బయట ఆత్రుతగా నిరీక్షించడం కనిపిస్తుంది. ఆమె రాగానే కుటుంబంలోని ఓ వృద్ధురాలు దిష్టి తీసి, ఎంతో ప్రేమగా లోపలకి ఆహ్వానించారు. పుష్పాలతో అలంకరించిన గృహంలోకి అడుగుపెట్టిన ఆమెకు ఆత్మీయ ఆలింగనాలతో ఘనస్వాగతం లభించింది.ఇంట్లో 'ఎట్టకేలకు తిరిగొచ్చారు' అని రాసి ఉన్న ఒక స్టాండీని కూడా ఏర్పాటు చేశారు. ఆమె నడుస్తుంటే ఒక బాలుడు గంట వాయించడం, హారతి పళ్లెంతో స్వాగతం పలకడం, తెల్లటి వస్త్రంపై ఎర్రటి పాదముద్రలు వేయించడం వంటి దృశ్యాలు విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. అనంతరం ఆమె తన తల్లిదండ్రులు, నానమ్మతో కలిసి కేక్ కట్ చేసి ఆనందాన్ని పంచుకున్నారు.ఈ వీడియో చూసిన నెటిజన్లు ముగ్ధులవుతున్నారు. "ఇంతకంటే మధురమైన క్షణం మరొకటి ఉండదు", "ఎంతో గొప్ప సంప్రదాయ కుటుంబం" అంటూ ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. సుదీర్ఘ విరామం తర్వాత ఆత్మీయులను కలుసుకున్నప్పుడు కలిగే ఆ అనిర్వచనీయమైన ఆనందానికి ఈ వీడియో నిలువెత్తు నిదర్శనంగా నిలుస్తోంది.

## భారత్‌లో డేటా సెంటర్ల విప్లవం.. ఏఐతో భారీ డిమాండ్!




ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), క్లౌడ్ కంప్యూటింగ్ వినియోగం గణనీయంగా పెరుగుతున్న నేపథ్యంలో, ఆసియాలోనే అత్యంత వేగంగా వృద్ధి చెందుతున్న డేటా సెంటర్ మార్కెట్‌గా భారత్ అవతరిస్తోందని ప్రముఖ అంతర్జాతీయ ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంక్ గోల్డ్‌మన్ సాక్స్ తన తాజా నివేదికలో వెల్లడించింది. దేశంలోని యువ జనాభా, అపారమైన ఇంజినీరింగ్ నైపుణ్యం కలిగిన మానవవనరులు, ప్రభుత్వ సానుకూల విధానాలు ఈ రంగానికి మరింత ఊతమిస్తున్నాయని వివరించింది.దేశంలో ముంబై, చెన్నై నగరాలు డేటా సెంటర్లకు ప్రధాన గమ్యస్థానాలుగా మారాయి. సబ్‌మెరైన్ కేబుల్ ల్యాండింగ్ స్టేషన్ల లభ్యత ఇందుకు ప్రధాన కారణం కాగా, ఆ తర్వాతి స్థానాల్లో ఢిల్లీ-ఎన్‌సీఆర్, బెంగళూరు నగరాలు కొనసాగుతున్నాయి. వీటికి తోడు పశ్చిమాసియా దేశాలకు వ్యూహాత్మకంగా చేరువలో ఉండటం కూడా భారత్‌కు కలిసొచ్చే అంశమని నివేదిక పేర్కొంది.ఈ రంగానికి సంబంధించిన తాజా గణాంకాలు కూడా ఇదే వృద్ధిని ధ్రువీకరిస్తున్నాయి. నైట్ ఫ్రాంక్ ఇండియా నివేదిక ప్రకారం, దేశంలోని డేటా సెంటర్ల సామర్థ్యం గత ఏడాది చివరి నాటికి 1.6 గిగావాట్లకు చేరుకుంది. ప్రస్తుతం మరో 0.32 గిగావాట్ల సామర్థ్యం కలిగిన డేటా సెంటర్లు నిర్మాణ దశలో ఉండగా, 2.92 గిగావాట్ల సామర్థ్యం పనుల కోసం వివిధ సంస్థల మధ్య చర్చలు జరుగుతున్నాయి.

## 11 ఏళ్ల పిల్లలకు స్మార్ట్‌ఫోన్ ఇవ్వొచ్చా? అంటే ఏఐ సమాధానం ఇదీ!

పదకొండేళ్ల ప్రాయంలో పిల్లలకు స్మార్ట్‌ఫోన్‌లు ఇవ్వాలా వద్దా అనే అంశంపై తల్లిదండ్రులలో ప్రస్తుతం తీవ్ర చర్చ జరుగుతోంది. తోటి స్నేహితుల ఒత్తిడి, పాఠశాల గ్రూప్ చాట్స్ వంటి కారణాలతో పిల్లలు ఫోన్ల కోసం పట్టుబడుతుండగా, ఇది వారి ఎదుగుదలపై ప్రతికూల ప్రభావం చూపుతుందని నిపుణులు, ఇటీవలి పరిశోధనలు హెచ్చరిస్తున్నాయి.

కేవలం వయసును మాత్రమే కాకుండా, పిల్లల ప్రవర్తనా సంసిద్ధతను ప్రామాణికంగా తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. "11 ఏళ్ల లోపు పిల్లలకు స్మార్ట్‌ఫోన్ ఇవ్వవచ్చా?" అని ఏఐ టూల్ 'చాట్‌జీపీటీ'ని బెంగళూరుకు చెందిన ఉద్యోగి ఒకరు విశ్లేషించగా, పిల్లల్లో ఈ క్రింది ఐదు సంకేతాలను గమనించాలని అది సూచించింది.

1. మారాం చేయకుండా డివైజ్‌ను తిరిగి ఇచ్చేయడం
2. స్క్రీన్ అందుబాటులో లేకపోయినా సమయాన్ని ఉల్లాసంగా గడపగలగడం
3. స్నేహితుల ఒత్తిడికి తలొగ్గకుండా ఉండటం
4. తమ ఫోన్ వాడకం గురించి ఏ విషయాలూ దాచకుండా బహిరంగంగా చెప్పడం
5. సమయ పరిమితులను అంగీకరించడం...

వీటిలో కనీసం మూడు అంశాల్లో ప్రతికూలతలు కనిపిస్తే, పిల్లలకు స్మార్ట్‌ఫోన్ ఇచ్చే విషయంలో తల్లిదండ్రులు పునరాలోచించుకోవాలని చాట్‌జీపీటీ పేర్కొంది.

ఈ అభిప్రాయాలకు ఇటీవలి పరిశోధనలు సైతం బలం చేకూరుస్తున్నాయి. 11 ఏళ్లలోపే వయసులోనే స్మార్ట్‌ఫోన్ వాడటం మొదలుపెట్టిన పిల్లల్లో డిప్రెషన్, ఊబకాయం, నిద్రలేమి వంటి సమస్యలు అధికంగా ఉన్నట్లు ఓ అధ్యయనంలో తేలింది. ముఖ్యంగా బాలికలలో ఆత్మహత్య ఆలోచనలు, మానసిక అస్థిరత వంటి ఆందోళనకర ధోరణులు పెరుగుతున్నట్లు ఈ నివేదికలు వెల్లడిస్తున్నాయి.

ఈ నేపథ్యంలో, పిల్లలకు నేరుగా స్మార్ట్‌ఫోన్ ఇచ్చే కంటే సమాచార మార్పిడి కోసం తొలుత బేసిక్ ఫోన్ లేదా స్మార్ట్‌వాచ్‌లను అందించడం సురక్షితమని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. రాత్రి వేళల్లో ఫోన్‌ను బెడ్‌రూమ్‌కు దూరంగా ఉంచడం, భోజన సమయంలో ఫోన్ వాడకాన్ని నిషేధించడం, వినోదం కోసం రోజుకు 60 నుంచి 90 నిమిషాలకు మించి అనుమతించకపోవడం వంటి కఠినమైన నిబంధనలను తప్పనిసరిగా అమలు చేయాలని వారు తల్లిదండ్రులకు సూచిస్తున్నారు.

# క్లాసు పెరిగితే బాక్సూ పెరగాల్సిందే
# మీ పిల్లాడి లంచ్ మెనూ మార్చాల్సిందే

క్లాసు పెరిగితే బాక్సూ పెరగాల్సిందే – మీ పిల్లాడి లంచ్ మెనూ మార్చాల్సిందే
క్లాసులు పెరుగుతున్నా ఆహారం అంతే పరిమాణంలో – రొటీన్ ఫుడ్ మెనూతో అందని పోషకాలు – చదవుపై ప్రభావం చూపుతుందంటున్న వైద్య నిపుణులు – తరగతులకు అనుగుణంగా ఆహారంలో మార్పులు చేయాలని తల్లిదండ్రులకు సూచన

: విద్యార్థులు కింది తరగతుల నుంచి పైతరగతులకు వెళ్తున్న కొద్దీ వారిలో మానసిక, శారీరక మార్పులు వస్తూ ఉంటాయి. ఇలా ఎదిగే క్రమంలో చిన్నారులకు సరైన పోషకాలు అందించడం ఎంతో కీలకం. లేదంటే పోషకాహార లోపంతో పిల్లల్లో రకరకాల సమస్యలు వస్తుంటాయి. ఈ విషయం గురించి చాలా మంది తల్లిదండ్రులకు తెలియకపోవడంతో తమ చిన్నారులకు యథావిధిగా గతేడాది పరిమాణంలోనే ఆహారాన్ని పంపిస్తుంటారు. కొన్నేళ్ల తరబడి ఒకే లంచ్ బాక్స్‌లో అంతే సైజులో, రొటీన్ ఫుడ్‌ను అందిస్తుంటారు. దీంతో వయసుకు తగిన పోషకాలు అందవు. ఈ ప్రభావం చదవుపైనా పడుతుందని, తప్పనిసరిగా పిల్లల మెనూలో తగిన జాగ్రత్తలు పాటించాలని వైద్య నిపుణులు సూచిస్తున్నారు.

తిండి గురించి ఎవరూ అడగటం లేదు : తమ పిల్లలకు నాణ్యమైన విద్య అందించాలన్న ఉద్దేశంతో ప్రైవేట్ స్కూళ్లలో రూ.లక్షలు వెచ్చించి చేర్పిస్తుంటారు. కానీ వారి ఫుడ్ పట్ల మాత్రం అరకొరగానే దృష్టి పెడుతున్నారు. తమ చిన్నారులు ఎలా చదువుతున్నారు? ఎంత ర్యాంకు సాధించారనే ఆరా తీస్తున్నారు తప్ప, ఎలా తింటున్నారు? ఆహారం పట్ల సంతృప్తికరంగా ఉన్నారా? అని ఏ విద్యాసంస్థల్లోనూ ప్రశ్నించడం లేదని స్వయంగా ఉపాధ్యాయులే వెలిబుచ్చుతుండటం గమనార్హం.

పొద్దున్నే సమయం సరిపోవట్లేదనో, మరే ఇతర కారణాలతోనో కొందరు రాత్రి వండిన పదార్థాలతోనే సరిపెడుతున్నారు. మరి కొందరు ప్రతి వారం ఒకే రకమైన మెనూను సిద్ధం చేస్తున్నారు. కొందరేమో స్నాక్స్ గురించి పట్టించుకోవడం లేదు. దీంతో చిన్నారులు నచ్చని ఆహారాన్ని అయిష్టంగానే ఆరగిస్తున్నారు.
స్పెషల్ క్లాసులుంటే ప్రత్యేక శ్రద్ధ వహించాలి : తరగతులు పెరుగుతూ వెళ్తున్న క్రమంలో విద్యార్థులు క్లాసు రూముల్లో కేటాయించే సమయం కూడా పెరుగుతూ వస్తుంది. విద్యాలయాల్లో సాధారణంగా ప్రీ ప్రైమరీ (నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీ), ప్రైమరీ, హై స్కూల్ తరగతుల సమయాల్లో వ్యత్యాసం ఉంటుంది. ఉన్నత పాఠశాల స్థాయిలో మ్యాథ్స్, సైన్స్ తరహా సబ్జెక్టులపై ఎక్కువగా శ్రద్ధ వహించాల్సి ఉంటుంది. ఈ క్రమంలో మధ్యాహ్నం లంచ్ చేసిన రెండు గంటల తర్వాత ఆకలి వేయడం మొదలవుతుంది. దీంతో విద్యార్థులు చదువుపై అంతలా ఏకాగ్రత పెట్టరంటున్నారు నిపుణులు.

ఇక నీట్, ఐఐటీ వంటి ఫౌండేషన్ కోర్సుల్లో చేరిన విద్యార్థులు ఉదయం 7.30కు మొదలుకొని సాయంత్రం 6.30 దాకా క్లాసు రూముల్లోనే గడిపేస్తుంటారు. వారి వయసు, క్లాసులకు కేటాయిస్తున్న సమయానికి అనుగుణంగా ఆహారాన్ని అందించాలంటున్నారు నిపుణులు. తప్పని సరిగా భోజనంలో రొట్టె లేదా అన్నం, పప్పు, నెయ్యి లేదా నూనె, ఆకుకూరలు, పసుపు లేదా నారింజ రంగు కూరగాయలు, గుడ్లు లేదా మాంసం, పాలు లేదా పెరుగు ఉండాలని సూచిస్తున్నారు.



బడికి వెళ్తున్న చిన్నారుల్లో 18 శాతం మంది వారి వయసుకు తగిన బరువు లేనట్లు జాతీయ సర్వేలు వెల్లడిస్తున్నాయి. శరీరానికి అవసరమైనంత పోషకాలు కొరవడటంతో వారి ఎదుగుదలపైన తీవ్ర ప్రభావం చూపుతుంది. పోషకాహార లోపంతో ఇబ్బంది పడే చిన్నారుల్లో తరచూ రక్తహీనత, జ్వరం, నీరసం వంటి సమస్యలు వేధిస్తున్నాయి. సమతుల ఆహారం అందకపోవడంతో విటమిన్లూ లభించడం లేదు. దీంతో పలు ఆరోగ్య రుగ్మతలతో సతమతమవుతున్నారు. చాలా మంది విద్యార్థులకు చిన్నతనంలోనే కంటిచూపు మందగిస్తోంది. దీనికి విటమిన్ ఏ లోపమే కారణమని స్పష్టమవుతోంది. ఎల్లప్పుడూ ఒకే రకమైన ఆహారం భుజిస్తే ప్రయోజనం ఉండదు. సంపూర్ణ పోషకాలు అందించే పాలు, గుడ్లను తల్లిదండ్రులు వారి పిల్లల మెనూలో భాగం చేయాలి

# స్కూల్ బ్యాగ్ బరువుతో పిల్లల
# గుండెపైనా ఒత్తిడి - హెచ్చరిస్తున్న నిపుణులు!



: స్కూల్ పిల్లల బ్యాగ్ ఎంత బరువు ఉండాలో మీకు తెలుసా? ప్రతిరోజు పిల్లలు చాలా బరువున్న బ్యాగ్‌ను మోయడం వల్ల వారిలో శారీరక సమస్యలతో పాటు మానసిక సమస్యలు కూడా తలెత్తుతాయని పలు అధ్యయనాలు చెబుతున్నాయి. వయసు పెరిగే కొద్ది ఇవి పరోక్షంగా మరిన్ని సమస్యలకు దారి తీయొచ్చట. ఈ క్రమంలో పిల్లలు అధిక బరువు మోయడం వల్ల వచ్చే సమస్యలు ఏంటీ? ఇవి పిల్లలపై ఎలాంటి ప్రభావం చూపుతాయో ఇప్పుడు తెలుసుకుందాం!స్కూల్ బ్యాగ్ బరువు : ఎదుగుతున్న పిల్లల్లో కండరాలు, ఎముకల వ్యవస్థ అత్యంత సున్నితంగా ఉంటుంది. అధికమైన బ్యాగ్ బరువు వీటి నిర్మాణంలో ప్రభావం చూపుతుంది. అందువల్ల, పిల్లలు ఉండే బరువులో 10 శాతం లేదా 15 శాతం మాత్రమే వారి స్కూల్ బ్యాగ్ బరువు ఉండాలని అధ్యయనాలు చెబుతున్నాయి. ఒకవేళ ఈ పరిధి దాటితే పిల్లల్లో వెన్నెముక సమస్యలు తలెత్తుతాయంటున్నారు నిపుణులు. నెమ్మదిగా ఒళ్లు నొప్పులు, నడుము నొప్పి వంటి ఇబ్బందులు చిన్న వయస్సులోనే వస్తాయని చెబుతున్నారు. అంతేకాదు, మానసికంగా కూడా ఈ ప్రభావం ఉంటుందట. పదేపదే అసౌకర్యంగా ఫీల్ అవ్వడం, సరిగా నిద్ర పట్టకపోవడం, అలసట, చిరాకు, ఏకాగ్రత కోల్పోవడం వంటి సమస్యలకు దారితీస్తుంది. బరువైన స్కూల్ బ్యాగులను మోయడం పాఠశాలకు వెళ్లే పిల్లల శారీరక, మానసిక ఆరోగ్యంపై గణనీయమైన ప్రతికూల ప్రభావాన్ని చూపుతుందని పేర్కొంది.
స్కూల్ బ్యాగ్ బరువు అనేది పిల్లల బరువులో 10 నుంచి 15 శాతం ఉండాలి. అంటే, ఒక పిల్లవాడు బరువు 40 కేజీలు ఉంటే, స్కూల్ బ్యాగ్ బరువు 4 నుంచి 5 కిలోల కంటే ఎక్కువ దాటకూడదు. అంతకంటే మించి ఉన్నట్లయితే తప్పనిసరిగా దాని ప్రభావం పిల్లల నడుము, భుజాల మీద పడే అవకాశం ఉంది. ఈ లక్షణాలను నిర్లక్ష్యం చేసి, స్కూల్ బ్యాగ్ బరువును అలాగే కంటిన్యూ చేసినట్లయితే, వెన్నుపూసల మధ్యలో ఉన్న డిస్క్ డామేజ్ అవుతుంది. దీనివల్ల దీర్ఘకాలిక నడుము నొప్పులు వచ్చే అవకాశం ఉంది . – వైద్య నిపుణులు
వెన్నెముక సమస్యలు : ఎక్కువ బరువు మోయడానికి అదనపు శక్తి అవసరమవుతుంది. దీనివల్ల గుండెపై ఒత్తిడి పెరిగే ప్రమాదం ఉందంటున్నారు నిపుణులు. తరచు అధిక బరువులు ఎక్కువ సేపు మోయడం వల్ల శరీరాకృతిపై ప్రభావం పడుతుందని చెబుతున్నారు. శరీర ఆకృతి మారడంతో పాటు నడకలో కూడా మార్పు ఏర్పడుతుందట. ఒకవేళ వీటిని నిర్లక్ష్యం చేయడం ప్రమాదకరమని హెచ్చరిస్తున్నారు. ఈ క్రమంలో కొంతమందికి వెన్ను ఒక పక్కకు వంగిపోయి ఉంటుంది. దీన్ని స్కోలియోసిస్ అంటారు. మరికొందరికి వెన్ను ముందుకు వంగిపోయి ఉండటాన్ని గూని లేదా కైఫోసిస్ అని పిలుస్తారు. ఈ క్రమంలో అధిక బరువు వల్ల పిల్లలు మందుకు వంగడం లేదా పక్కకు వంగడం కానీ చేస్తారు. వీటిని సరిచేయవచ్చని నిపుణులు చెబుతున్నారు. కానీ, ఈ స్టేజ్ లో అశ్రద్ధ చేసినట్లయితే, ఆ సమస్య దీర్ఘకాలికంగా ఉండిపోవచ్చని హెచ్చరిస్తున్నారు. పిల్లలకు, ప్రతిరోజూ ఎక్కువ బరువు ఉన్న బ్యాగ్ మోయడం వల్ల కేవలం అసౌకర్యంగా ఉండటమే కాదు---ఇది వారి ఎముకల ఆరోగ్యంపై కూడా ప్రభావం చూపుతుంది, దీనివల్ల నడుము నొప్పి, అలసట, శరీర భంగిమ సరిగా లేకపోవడం వంటి సమస్యలు వస్తాయని  పేర్కొంది.ముందు నుంచి సైనస్ స్కోలియాసిస్ లేదా శ్వాస సంబంధిత సమస్యలతో బాధపడుతున్న పిల్లలకు అధిక బరువు మరింత ప్రమాదకరమని నిపుణులు చెబుతున్నారు.

# పాకిస్థాన్‌కు చుక్కలు చూపిస్తున్న భారత్..

## 'నీటి కటకట'తో ఉలిక్కి పడుతున్న ఇస్లామాబాద్!

పాకిస్థాన్‌కు చుక్కలు చూపిస్తున్న భారత్.. 'నీటి కటకట'తో ఉలిక్కి పడుతున్న ఇస్లామాబాద్!
సింధు జలాల ఒప్పందాన్ని భారత్ నిలిపివేసిన నేపథ్యంలో ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలు మరింత పెరిగాయి. పాకిస్థాన్ రక్షణ మంత్రి నీటి కోసం యుద్ధానికైనా సిద్ధమని వ్యాఖ్యానించగా, భారత్ మాత్రం ఉగ్రవాదం ఆగే వరకు తన వైఖరిలో మార్పు ఉండదని స్పష్టం చేసింది.భారత్-పాకిస్థాన్ మధ్య దశాబ్దాలుగా ఉన్న సింధు జలాల ఒప్పందం ఇప్పుడు అత్యంత కీలక మలుపు తిరిగింది. సరిహద్దుల్లో ఉగ్రవాద కార్యకలాపాలకు వ్యతిరేకంగా భారత్ తీసుకున్న నిర్ణయాలు, ఇప్పుడు పాకిస్థాన్ ఉనికినే ప్రశ్నిస్తున్నాయి. నీటిని ఆయుధంగా మార్చుకున్న భారత్ నిర్ణయంతో పాకిస్థాన్ రక్షణ మంత్రి ఏకంగా 'యుద్ధం' చేస్తామంటూ బెదిరింపులకు దిగడం గమనార్హం.హిందూ మహాసముద్ర ప్రాంతంలో మారుతున్న వ్యూహాత్మక సమీకరణాల మధ్య, భారత్-పాకిస్థాన్ సంబంధాలు మరో సమస్యాత్మక దశకు చేరుకున్నాయి. గతంలో సరిహద్దులకే పరిమితమైన వివాదం, ఇప్పుడు రెండు దేశాల మధ్య ప్రవహించే నదీ జలాల వరకు చేరింది. 1960 నాటి 'సింధు జలాల ఒప్పందం' (×అ౦బ౦ ఔఫ్వతీ౦ ఎతీమ్ఫ్ఎ)పై భారత్ తీసుకున్న కఠిన నిర్ణయం పాక్ గుండెల్లో రైళ్లు పరిగెత్తిస్తోంది.

'నీటి కోసం యుద్ధం'.. పాక్ మంత్రి హెచ్చరిక!

పాకిస్థాన్ రక్షణ మంత్రి ఖ్వాజా ఆసిఫ్ ఇటీవల ఒక టీవీ ఛానెల్‌తో మాట్లాడుతూ, "మా జాతీయ భద్రతకు ముప్పు వాటిల్లితే, అందులో నీరు కూడా ఒక కీలక భాగం. నీటి కోసం భారత్‌తో యుద్ధం చేసేందుకు కూడా మేము వెనుకాడము" అని వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. సింధు జలాల ఒప్పందాన్ని నిరవధికంగా నిలిపివేయాలన్న భారత్ నిర్ణయంపై ఆయన ఈ ఆగ్రహం వ్యక్తం చేశారు.

అసలు వివాదం ఏంటి?

ఏప్రిల్ 2025లో జమ్మూకశ్మీర్‌లోని పహల్‌గామ్‌లో జరిగిన దారుణమైన ఉగ్రదాడిలో 26 మంది అమాయకులు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటన తర్వాత భారత్ తన వైఖరిని మార్చుకుంది. "ఉగ్రవాదం-చర్చలు కలిసి ప్రయాణం సాగించవు" అని స్పష్టం చేస్తూ, 1960 నాటి సింధు జలాల ఒప్పందాన్ని భారత్ 'సస్పెండ్' చేసింది. సరిహద్దుల అవతల నుంచి ఉగ్రవాదం ఆగిపోయే వరకు నీటి పంపిణీపై ఎలాంటి చర్చలు ఉండవని భారత్ తేల్చిచెప్పింది.

పాకిస్థాన్‌కు ఎందుకు ఈ భయం?

సింధు నదీ వ్యవస్థ పాకిస్థాన్‌కు కేవలం నీటి వనరు మాత్రమే కాదు, ఆ దేశ ఆర్థిక వ్యవస్థకు, ఆహార భద్రతకు 'లైఫ్ లైన్'.

వ్యవసాయ సంక్షోభం: పాకిస్థాన్‌లోని 90% పైగా పంటలు, ఆహార ఉత్పత్తి (గోధుమలు, వరి, పత్తి) సింధు బేసిన్ మీదే ఆధారపడి ఉన్నాయి. భారత్ నీటిని నిలిపివేస్తే అక్కడ కరువు, ఆకలి చావులు తప్పవు.

జీడీపీ (+ఙూ)పై దెబ్బ: పాక్ ఆర్థిక వ్యవస్థలో 25% వాటా వ్యవసాయానిదే. భారత్ నీటిని కట్టడి చేస్తే ఆ దేశ జీడీపీలో 1.5% నుండి 2% వరకు పడిపోయే అవకాశం ఉంది.

విద్యుత్ అంధకారం: పాక్ హైడ్రోపవర్ విద్యుత్ ఉత్పత్తిలో 60% -- 79% సింధు నదిపైనే ఆధారపడి ఉంది. ముఖ్యంగా 'తర్బేలా డ్యామ్' (4,888౦ వీఔ) వంటి ప్రాజెక్టులు నిలిచిపోతే దేశమంతా చీకట్లోకి వెళ్లాల్సిందే.



చినాబ్ నదిపై భారత్ 'ఫాస్ట్ ట్రాక్' ప్రాజెక్టులు

ఒప్పందం నిలిపివేత నేపథ్యంలో, భారత్ ఇప్పుడు చినాబ్ నదిపై తన ప్రాజెక్టులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తోంది:

చినాబ్-బియాస్ లింక్ టన్నెల్: రూ. 2,352 కోట్ల వ్యయంతో 8.7 కి.మీ పొడవైన టన్నెల్ నిర్మాణం.

సావల్‌కోట్ హైడ్రోఎలక్ట్రిక్ ప్రాజెక్ట్: 1,856 వీఔ సామర్థ్యంతో దాదాపు రూ. 5,129 కోట్లతో నిర్మాణం.

కిర్తై-×× (930 వీఔ), దులహస్తీ స్టేజ్-×× (260 వీఔ): ఈ ప్రాజెక్టులకు పర్యావరణ అనుమతులు ఇచ్చి వేగవంతంగా పనులు చేపడుతున్నారు.

ఇతర ప్రాజెక్టులు: పాకల్ దుల్, రత్లే మరియు కవార్ ప్రాజెక్టులు కూడా వేగంగా పూర్తవుతున్నాయి.

అంతర్జాతీయ వేదికలపై పాక్ ఆందోళన

ఈ వ్యవహారంపై పాకిస్థాన్ ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి (ఖచీూజ) తలుపులు తట్టినప్పటికీ, భారత్ మాత్రం తన నిర్ణయంపై వెనక్కి తగ్గేది లేదని స్పష్టం చేస్తోంది. సింధు జలాలను తమ సొంత అభివృద్ధి కోసం, జాతీయ భద్రత కోసం వాడుకునే పూర్తి హక్కు భారత్‌కు ఉందని నిపుణులు పేర్కొంటున్నారు. మొత్తానికి, పాకిస్థాన్ తన ఉగ్రవాద అజెండాను ఆపకపోతే.. నీటి చుక్క కోసం కూడా అల్లాడాల్సిన పరిస్థితి వస్తుందని భారత పాలకులు హెచ్చరిస్తున్నారు.

# ఎంత ప్రీమియం కట్టినా.. సిగరేట్ తాగే అలవాటు ఉంటే ఇన్సూరెన్స్ రాదా? రూల్స్ ఇవే!

ఎంత ప్రీమియం కట్టినా.. సిగరేట్ తాగే అలవాటు ఉంటే ఇన్సూరెన్స్ రాదా? రూల్స్ ఇవే!
బీమా తీసుకునేటప్పుడు ధూమపానం, సామాజిక పొగాకు అలవాట్లను బీమా సంస్థలు ఎలా చూస్తాయో ఈ వ్యాసం వివరిస్తుంది. అప్పుడప్పుడు సిగరెట్లు తాగే సోషల్ స్మోకర్లను కూడా పొగాకు వినియోగదారులుగానే పరిగణించి, అధిక ప్రీమియంలు వసూలు చేస్తాయి. నిజాయితీగా సమాచారం ఇవ్వకపోతే క్లెయిమ్‌ల తిరస్కరణ, పాలసీ రద్దుకు దారితీయవచ్చు.హెల్త్ లేదా లైఫ్ ఇన్సూరెన్స్ తీసుకునే సమయంలో వ్యక్తిగత అలవాట్లు, ఆరోగ్య పరిస్థితులు, వృత్తి వంటి అంశాలను బీమా సంస్థలు క్షుణ్ణంగా పరిశీలిస్తాయి. ముఖ్యంగా ధూమపానం చేసే అలవాటు ఉన్నవారిని అధిక ప్రమాదం ఉన్న వర్గంగా పరిగణించడం సాధారణం. అయితే చాలామందికి.. ఏం అప్పుడప్పుడు మాత్రమే సిగరెట్ తాగుతాం, అంటే సోషల్ స్మోకర్లం కదా మమ్మల్ని కూడా సిగరేట్ తాగేవారిగానే ఇన్సూరెన్స్ కంపెనీలు లెక్కేస్తాయా? అనే డౌట్ ఉంటుంది.

ఇన్సూరెన్స్ రంగంలో ఉన్న నిపుణుల ప్రకారం.. చాలా బీమా సంస్థలు పొగాకు వినియోగాన్ని కేవలం రోజువారీ అలవాటుగా మాత్రమే కాకుండా, ఏ రూపంలోనైనా ఉపయోగిస్తున్నారా లేదా అనే కోణంలో పరిశీలిస్తాయి. స్నేహితులతో పార్టీలు, ప్రత్యేక సందర్భాలు లేదా విహారయాత్రల సమయంలో మాత్రమే సిగరెట్లు కాల్చే వ్యక్తులు తమను తాము ధూమపానం చేసేవారిగా భావించకపోయినా, బీమా సంస్థల దృష్టిలో వారు పొగాకు వినియోగదారులుగానే పరిగణించబడే అవకాశం ఉంది. బీమా దరఖాస్తు



ఫారమ్‌లలో సాధారణంగా పొగాకు ఉత్పత్తుల వినియోగం గురించి ప్రశ్నలు ఉంటాయి. సిగరెట్లు, బీడీలు, సిగార్లు, నమిలే పొగాకు వంటి ఉత్పత్తులను ఉపయోగిస్తున్నారా అని అడుగుతారు. దీనికి నిజాయితీగా సమాధానం ఇవ్వడం అత్యంత కీలకం.ఎందుకంటే ధూమపానం చేసే వారిలో గుండె జబ్బులు, శ్వాసకోశ వ్యాధులు, పక్షవాతం, క్యాన్సర్ వంటి ఆరోగ్య సమస్యలు వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉంటుందని బీమా సంస్థలు భావిస్తాయి. అందుకే వారి ప్రీమియంలు సాధారణంగా ధూమపానం చేయని వారి కంటే ఎక్కువగా ఉండవచ్చు. అధిక విలువ గల పాలసీల విషయంలో లేదా వయోవృద్ధుల కోసం బీమా సంస్థలు వైద్య పరీక్షలు కూడా నిర్వహిస్తాయి. రక్తం, మూత్రం వంటి నమూనాల ద్వారా పొగాకు వినియోగానికి సంబంధించిన ఆనవాళ్లను గుర్తించే అవకాశం ఉంటుంది. ఒకవేళ దరఖాస్తులో ధూమపానం చేయనని పేర్కొని, పరీక్షల్లో భిన్నమైన ఫలితాలు వస్తే భవిష్యత్తులో క్లెయిమ్‌ల సమయంలో వివాదాలు తలెత్తవచ్చు. నిపుణుల అభిప్రాయం ప్రకారం.. తక్కువ ప్రీమియం కోసం ధూమపాన అలవాటును దాచిపెట్టడం కంటే, నిజమైన సమాచారాన్ని వెల్లడించడం మంచిది. ఇది భవిష్యత్తులో పాలసీ రద్దు, క్లెయిమ్ తిరస్కరణ వంటి సమస్యలను నివారించడంలో సహాయపడుతుంది. అలాగే ధూమపానం పూర్తిగా మానేసిన వ్యక్తులకు కొన్ని బీమా సంస్థలు నిర్దిష్ట కాలం తర్వాత ధూమపానం చేయని వారి కేటగిరీలో ప్రీమియం ప్రయోజనాలు కూడా అందించే అవకాశం ఉంది.

# ఆర్టీసీ బస్సు డ్రైవర్‌గా తొలి ట్రాన్స్‌జెండర్.. సరికొత్త చరిత్ర సృష్టించిన శ్రీదేవి..!

సమాజంలో సమాన అవకాశాల కోసం ట్రాన్స్‌జెండర్‌లు ఎన్నో సంవత్సరాలుగా పోరాడుతున్న నేపథ్యంలో తమిళనాడులో ఒక చారిత్రాత్మక ఘట్టం చోటుచేసుకుంది. తమిళనాడు రాష్ట్ర ఎక్స్‌ప్రెస్ రవాణా సంస్థ (ఎచీూజ)లో రాష్ట్రంలోనే తొలిసారిగా ట్రాన్స్‌జెండర్ అయిన శ్రీదేవి బస్సు డ్రైవర్‌గా నియమితులై కొత్త రికార్డు సృష్టించారు. పుదుక్కోట్టయ్ రీజియన్ పరిధిలో ఆమె ఇటీవల విధుల్లో చేరి అందరి ప్రశంసలు అందుకుంటున్నారు.సమాజంలో సమాన అవకాశాల కోసం ట్రాన్స్‌జెండర్‌లు ఎన్నో సంవత్సరాలుగా పోరాడుతున్న నేపథ్యంలో తమిళనాడులో ఒక చారిత్రాత్మక ఘట్టం చోటుచేసుకుంది. తమిళనాడు రాష్ట్ర ఎక్స్‌ప్రెస్ రవాణా సంస్థ (ఎచీూజ)లో రాష్ట్రంలోనే తొలిసారిగా ట్రాన్స్‌జెండర్ అయిన శ్రీదేవి బస్సు డ్రైవర్‌గా నియమితులై కొత్త రికార్డు సృష్టించారు. పుదుక్కోట్టయ్ రీజియన్ పరిధిలో ఆమె ఇటీవల విధుల్లో చేరి అందరి ప్రశంసలు అందుకుంటున్నారు.సాధారణంగా ట్రాన్స్‌జెండర్‌లకు ఉపాధి అవకాశాలు పరిమితంగానే ఉంటున్న పరిస్థితుల్లో, ప్రభుత్వ రవాణా సంస్థలో డ్రైవర్‌గా బాధ్యతలు చేపట్టడం విశేషంగా మారింది. డ్రైవింగ్‌పై ఉన్న ఆసక్తి, పట్టుదలతో శ్రీదేవి అవసరమైన శిక్షణ పూర్తి చేసి అర్హతలు సాధించారు. అనంతరం ఎంపిక ప్రక్రియలో విజయం సాధించి ఎచీూజలో ఉద్యోగాన్ని పొందారు. ఆమె నియామకం ట్రాన్స్‌జెండర్ సమాజానికి కొత్త ఆశలు కలిగించే పరిణామంగా భావిస్తున్నారు.ఇంతకుముందు తమిళనాడు రవాణా శాఖలో కళైయరసి అనే ట్రాన్స్‌జెండర్ కండక్టర్‌గా ఉద్యోగం సంపాదించి గుర్తింపు పొందారు. ఇప్పుడు శ్రీదేవి డ్రైవర్‌గా చేరడంతో రవాణా రంగంలో ట్రాన్స్‌జెండర్‌ల ప్రాతినిధ్యం మరింత విస్తరించినట్లు అయింది. ఇది సమాజంలో లింగ వివక్షను తగ్గించడమే కాకుండా ప్రతిభకు అవకాశాలు కల్పించాలనే ప్రభుత్వ




సంకల్పాన్ని ప్రతిబింబిస్తోందని పలువురు అభిప్రాయపడుతున్నారు. తనకు ఈ అవకాశం కల్పించిన ఎచీూజ అధికారులు, రవాణా శాఖకు శ్రీదేవి కృతజ్ఞతలు తెలిపారు. తన విజయాన్ని వ్యక్తిగత సాధనగా కాకుండా మొత్తం ట్రాన్స్‌జెండర్ సమాజం సాధించిన విజయంగా ఆమె పేర్కొన్నారు. కష్టపడి ప్రయత్నిస్తే ఏ రంగంలోనైనా రాణించవచ్చని యువతకు సందేశం ఇచ్చారు. శ్రీదేవి నియామకం కేవలం ఒక ఉద్యోగ అవకాశం మాత్రమే కాదు, సమానత్వం, సామాజిక న్యాయం, సమగ్ర అభివృద్ధికి ప్రతీకగా నిలిచింది. ఆమె సాధించిన ఈ ఘనత మరెందరో ట్రాన్స్‌జెండర్‌లకు స్ఫూర్తినిస్తూ కొత్త అవకాశాల దారులు తెరవనుంది.

# రైతు పర్మిషన్ లేకుండా పొలంలో కరెంట్, సెల్ టవర్లు వేస్తే ఏం చేయాలి..? చట్టం చెప్పేది తెలుసుకోండి..




రైతుకు భూమి అంటే కేవలం ఒక ఆస్తి మాత్రమే కాదు.. వారి జీవనాధారం. అలాంటి పచ్చని పొలాల్లో ముందస్తు సమాచారం లేకుండా కరెంట్ టవర్లో, టెలికాం టవర్లో వెలిస్తే ఆ బాధ వర్ణనాతీతం. నా అనుమతి లేకుండా నా పొలంలో స్తంభాలు నాటడానికి వీళ్లకు హక్కు ఎక్కడిది? అని ప్రతి రైతు మనసులో తలెత్తే ప్రశ్న ఇది. దీన్నిపై చట్టం ఏం చెబుతుందో తెలుసుకోండి..

మన దేశంలో విద్యుత్, రోడ్లు, నీళ్ల ప్రాజెక్టులు చేపట్టేటప్పుడు ప్రభుత్వానికి చట్టపరంగా కొన్ని ప్రత్యేక అధికారాలు ఉంటాయి. ది ఇండియన్ టెలిగ్రాఫ్ యాక్ట్, 1885 చట్టం ప్రకారం.. ప్రజా ప్రయోజనాల దృష్ట్యా ప్రభుత్వానికి లేదా లైసెన్స్ పొందిన కంపెనీలకు ప్రైవేట్ భూముల్లో స్తంభాలు నాటడానికి, వైర్లు వేయడానికి కొంతవరకు మినహాయింపులు ఉన్నాయి. ది ఎలక్ట్రిసిటీ యాక్ట్ 2003 ప్రకారం విద్యుత్ లైన్లు, ట్రాన్స్‌మిషన్ టవర్ల ఏర్పాటు కోసం భూమిని ఉపయోగించుకునే అధికారాన్ని ఈ చట్టం కల్పిస్తుంది. అయితే చట్టం ప్రభుత్వానికి, కంపెనీలకు అధికారం ఇచ్చింది కదా అని, రైతుల హక్కులను పూర్తిగా విస్మరించడానికి వీల్లేదు. ఇక్కడ కొన్ని కచ్చితమైన నియమ నిబంధనలు ఉన్నాయి.

అధికారులు లేదా కంపెనీలు పాటించాల్సిన నియమాలు

సాధారణంగా ఏ శాఖ అయినా లేదా కంపెనీ అయినా ఒక రైతు భూమి గుండా లైన్లు వేయాలనుకున్నప్పుడు సదరు భూ యజమానికి ముందస్తు సమాచారం ఇవ్వడం చట్టప్రకారం అవసరం. సదరు ప్రాజెక్టు వల్ల రైతు భూమికి లేదా పంటకు వీలైనంత తక్కువ నష్టం జరిగేలా పనులు పూర్తి చేయాల్సిన బాధ్యత ఆయా సంస్థలపై ఉంటుంది.

నష్టపరిహారం.. రైతు హక్కు..

ఒకవేళ మీ అనుమతి లేకుండా లేదా ముందస్తు నోటీసుతో మీ పొలంలో స్తంభాలు వేసినా, చట్టప్రకారం మీరు నష్టపరిహారం పొందే పూర్తి హక్కు కలిగి ఉన్నారు. టవర్లు వేసే సమయంలో లేదా వైర్లు లాగేటప్పుడు అక్కడ ఉన్న పంటలు, విలువైన చెట్లు దెబ్బతింటే వాటికి తగిన పరిహారం చెల్లించాలి. పొలం మధ్యలో పెద్ద పెద్ద ట్రాన్స్‌మిషన్ టవర్లు వేయడం వల్ల ఆ భూమి మార్కెట్ విలువ పడిపోతుంది. అలాగే అక్కడ భవిష్యత్తులో నిర్మాణాలు చేపట్టడం కుదరదు. దీనిని పరిగణనలోకి తీసుకుని కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ మార్గదర్శకాల ప్రకారం భూమి విలువలో నిర్ణీత శాతాన్ని రైతుకు పరిహారంగా ఇవ్వాలి.

అక్రమంగా స్తంభాలు పాతితే ఏం చేయాలి?

మీ పొలంలో సరైన ప్రక్రియ పాటించకుండా, అక్రమంగా లేదా బలవంతంగా టవర్లు వేశారని అనుకుంటే మీరు న్యాయం పోరాటం చేయవచ్చు.

ముందుగా స్థానిక విద్యుత్ శాఖ లేదా టెలికాం అధికారులకు రాతపూర్వకంగా మీ అభ్యంతరాన్ని తెలియజేయాలి.

ఇండియన్ టెలిగ్రాఫ్ యాక్ట్ సెక్షన్ 16 ప్రకారం.. భూ యజమాని అభ్యంతరం చెబితే, సదరు కంపెనీ జిల్లా కలెక్టర్ అనుమతి తీసుకోవాల్సి ఉంటుంది. కాబట్టి మీరు జిల్లా కలెక్టర్‌కు నేరుగా ఫిర్యాదు చేయవచ్చు. కలెక్టర్ గారు ఇరు పక్షాల వాదనలు విని, నష్టపరిహారాన్ని, రూట్‌ను ఖరారు చేస్తారు.అధికారులు స్పందించని పక్షంలో మీ ప్రాథమిక హక్కుల రక్షణ కోసం, సరైన నష్టపరిహారం కోసం సివిల్ కోర్టును లేదా హైకోర్టును ఆశ్రయించి స్టే ఆర్డర్ లేదా న్యాయపరమైన సహాయం పొందవచ్చు. కాగా చట్టం కేవలం అభివృద్ధిని మాత్రమే చూడదు.. ఆ అభివృద్ధికి మూలమైన రైతు సంక్షేమాన్ని కూడా రక్షిస్తుంది. మీ హక్కులను తెలుసుకోవడం, వాటి కోసం గళం విప్పడం మీ బాధ్యత అనేది మర్చిపోకండి.

రైతులకు వచ్చే సందేహాలు..

ప్రశ్న: నా అనుమతి లేకుండా విద్యుత్ శాఖ లేదా టెలికాం కంపెనీ నా పొలంలో టవర్లు వేయొచ్చా?
జవాబు: వేయొచ్చు. కానీ రైతుకు ముందే సమాచారం ఇవ్వాలి.

ప్రశ్న: నా పొలంలో కరెంట్ లేదా మొబైల్ టవర్ వేస్తే ఎంత నష్టపరిహారం లభిస్తుంది?
జవాబు: పంటకు నష్టం వాటిల్లితే మార్కెట్ ధర ప్రకారం పూర్తి పరిహారం చెల్లించాలి. ఒకవేళ హైటెన్షన్ టవర్లు వేస్తే ఆ భూమి విలువలో 85శాతం వరకు, వైర్లు వెళ్లే కారిడార్ పరిధిలోని భూమి విలువలో కనీసం 15శాతం వరకు పరిహారంగా ఇవ్వాల్సి ఉంటుంది.

ప్రశ్న: కంపెనీలు ఇచ్చే నష్టపరిహారం తక్కువగా ఉంటే ఏం చేయాలి?
జవాబు: ఆ పరిహారాన్ని తీసుకోకుండా నిరసన తెలపవచ్చు. వెంటనే కలెక్టర్‌కు రాతపూర్వకంగా ఫిర్యాదు చేయాలి.

# పేదల కోసం కేంద్రం అద్భుత పథకం.. ఒక్క పనితో అకౌంట్లోకి రూ.78 వేలు.. మీరూ అర్హులే..



పేదల కోసం కేంద్రం అద్భుత పథకం.. ఒక్క పనితో అకౌంట్లోకి రూ.78 వేలు.. మీరూ అర్హులే..

పేదలకు కేంద్రం మంచి అవకాశం కల్పిస్తోంది. అదేంటంటే., ఉచితంగా విద్యుత్ సౌకర్యం పొందవచ్చు. ఇంటిపై స్ఫోలార్ ప్యానెళ్లు ఏర్పాటు చేసుకోవడం వల్ల కరెంట్ బిల్లు ఎక్కువగా వస్తుందనే బాధ ఉండదు. సోలార్ ప్యానెల్స్‌కు అయ్యే ఖర్చులో ప్రభుత్వం భారీ సబ్సిడీ అందిస్తోంది.

దేశవ్యాప్తంగా ఉన్న పేదలకు ఉచితంగా విద్యుత్ అందించేందుకు కేంద్ర ప్రభుత్వం అద్భుత పథకాన్ని అమలు చేస్తోంది. దీని ద్వారా సోలార్ ప్యానెల్స్ ఇంటిపై ఏర్పాటు చేసుకుంటే కరెంట్ బిల్లు కట్టాల్సిన పనే ఉండదు. ఎలాంటి డబ్బు ఖర్చు చేయకుండా విద్యుత్‌ను ఉపయోగించుకోవచ్చు. సోలార్ ప్యానెళ్లకు అయ్యే ఖర్చుపై ప్రభుత్వం భారీ సబ్సిడీ అందిస్తోంది. ఇంతకు ఈ పథకం పేరేంటంటే.. 'ప్రధాన మంత్రి సూర్య ఘర్ యోజన'. అసలు ఈ పథకం ఏంటి..? ఎలా దరఖాస్తు చేసుకోవాలి..? మీకు ఎలాంటి ప్రయోజనాలు లభిస్తాయి? అనే విషయాలు తెలుసుకుందాం.

ప్రధాన మంత్రి సూర్య ఘర్ యోజన పథకం ఏంటి..?

ప్రధాన మంత్రి సూర్య ఘర్ యోజన పథకాన్ని కేంద్ర ప్రభుత్వం 2024లో ప్రారంభించింది. ఈ పథకం ద్వారా పేదలు ఇంటి పైకప్పుపై సోలార్ ప్యానెళ్లను ఏర్పాటు చేసుకునేందుకు భారీగా సబ్సిడీ అందిస్తోంది. సమాజంలో వెనుకబడిన వర్గాల ప్రజలు, అట్టడుగు ప్రాంతాల వారి కోసం కేంద్ర ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేస్తోంది. సోలార్ ప్యానెళ్లను ఏర్పాటు చేసుకుంటే ఎలాంటి విద్యుత్ బిల్లులు చెల్లించాల్సిన అవసరం ఉండదు. ఇలా పేదలకు ఉచిత కరెంట్ అందిస్తోంది. . 2026-27 ఆర్థిక సంవత్సరం చివరి నాటికి కోటి ఇళ్లలో సోలార్ రూఫ్‌టాప్ ప్యానెళ్లను ఏర్పాటు చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోంది. లబ్దిదారులు గరిష్టంగా 300 యూనిట్ల వరకు దరఖాస్తు చేసుకోవచ్చు. సబ్సిడీ డబ్బు నేరుగా బ్యాంకు ఖాతా ద్వారా వినియోగదారునికి చేరుతుంది. 1 కిలోవాట్ విద్యుత్ ఉత్పత్తి చేసే సోలార్ ప్యానెళ్లకు రూ.30 వేలు, 2 కిలోవాట్‌లకు రూ.60 వేలు, 3 కిలోవాట్‌లకు గరిష్టంగా రూ.78 వేల సబ్సిడీ అందుతుంది

ఎవరెవరు అర్హులంటే..?

-దరఖాస్తుదారులు భారత పౌరులై ఉండాలి
-మధ్య, దిగువ తరగతి కుటుంబానికి చెందినవారై ఉండాలి
-దరఖాస్తుదారులు సొంత ఇల్లు కలిగి ఉండాలి. సోలార్ ప్యానెళ్లను అమర్చడానికి అనువుగా ఇంటి పైకప్పు ఉండాలి
-చెల్లుబాటు అయ్యే విద్యుత్ కనెక్షన్ తప్పనిసరిగా ఉండాలి
-దరఖాస్తుదారులు సోలార్ ప్యానెళ్ల కోసం మరే ఇతర సబ్సిడీలను పొందలేరు.

# బంగారం ధరలు



| | | |
|---|---|---|
| హైదరాబాద్ | ₹13,85,000 | ₹15,08,100 |
| ముంబయి | ₹13,81,000 | ₹15,06,600 |
| న్యూఢిల్లీ | ₹13,82,500 | ₹15,08,100 |

# వ్యాపారం

## శాలరీ బ్యాంక్ అకౌంట్‌తో ఇన్ని ప్రయోజనాలు ఉన్నాయా..? సూపర్ కదా.. ఈ పని చేస్తే డబ్బులు ఆదా..



మీరు కొత్తగా ఉద్యోగంలో చేరగానే జీతం జమ చేసేందుకు శాలరీ అకౌంట్ అనేది అందిస్తూ ఉంటారు. ఒక్కో కంపెనీ ఒక్కో బ్యాంకుతో డీల్ కుదుర్చుకుని ఉద్యోగులకు శాలరీ అకౌంట్‌ను ఇప్పిస్తూ ఉంటాయి. అయితే సాధారణ అకౌంట్ కాదు. దీని వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయి. ాఏదైనా కంపెనీలో ఉద్యోగంలో చేరితే జీతం జమ చేసేందుకు శాలరీ అకౌంట్ అనేది అందిస్తూ ఉంటారు. ఏదైనా బ్యాంకుతో కంపెనీ ఒప్పందం చేసుకుని జీతం అకౌంట్లను తమ ఉద్యోగులకు ఓపెన్ చేయిస్తూ ఉంటుంది. అయితే కేవలం జీతం డబ్బులు విత్‌డ్రా చేయడానికి, ఖర్చు చేయడానికి మాత్రమే ఈ అకౌంట్ ఉపయోపడుతుందని చాలామంది అనుకుంటారు. అయితే ఈ ఖాతాతో ఉన్న బెనిఫిట్స్, ఫీచర్ల గురించి చాలా తక్కువ మందికి మాత్రమే తెలుసు. బ్యాంకులు ఈ ప్రయోజనాల గురించి ఉద్యోగులకు ఓపెన్‌గా చెప్పు. దీనివల్ల శాలరీ అకౌంట్ కలిగి ఉన్నవారు ఈ సదుపాయాలను సద్వినియోగం చేసుకోలేకపోతున్నారు. మీ జీతం నేరుగా మీ బ్యాంకు ఖాతాలో జమ అవుతున్నట్లయితే.. మీకు జరిగే లాభాలేంటి అనే విషయాలు ఇందులో చూద్దాం.

మినిమం బ్యాలెన్స్ అవసరం లేదు

-శాలరీ అకౌంట్‌కు ఉన్న అతిపెద్ద ప్రయోజనం ఏమిటంటే.. అకౌంట్లో మినిమం బ్యాలెన్స్ మెయింటైన్ చేయాల్సిన అవసరం లేదు. మీ అకౌంట్లో జీరో ఉన్నా బ్యాంకులు ఎటువంటి జరిమానాలు విధించవు. అంతేకాకుండా చాలా బ్యాంకులు ఓవర్‌డ్రాఫ్ట్ సౌకర్యాన్ని కూడా అందిస్తున్నాయి. దీని వల్ల మీ అకౌంట్లో డబ్బులు లేకపోయినా ఒక నిర్దిష్ట పరిమితి వరకు నిధులను ఉపసంహరించుకోవచ్చు. అనుకోని ఖర్చులు, అత్యవసర పరిస్థితులలో ఈ ఫీచర్ బాగా ఉపయోడపడుతూ ఉంటుంది.

సులువుగా రుణం పొందవచ్చు..

జీతం అకౌంట్ ఉన్నవారి ఆదాయ రికార్డులు బ్యాంకు దగ్గర అందుబాటులో ఉంటాయి. దీంతో వీరిని తక్కువ రిస్క్ ఉన్న కస్టమర్లుగా బ్యాంకులు పరిగణిస్తాయి. దీనివల్ల పర్సనల్ లోన్, హోం లోన్, వెహికల్ లోన్ వంటి సేవలను పొందడం సులభం అవుతుంది. వీరికి సాధారణ కస్టమర్లతో పోలిస్తే వడ్డీ రేట్లు కూడా మెరుగ్గా ఉంటాయి.

డెబిట్ కార్డులు, చెక్‌బుక్ ప్రయోజనాలు

చాలా బ్యాంకులు శాలరీ అకౌంట్‌కు ఉచిత డెబిట్ కార్డు, చెక్‌బుక్‌ను అందిస్తాయి.

## మీకు ఆయుష్మాన్ భారత్ కార్డు ఉందా..? ఈ తప్పులు చేస్తే కార్డు రద్దు..




కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఆయుష్మాన్ భారత్ పథకం ద్వారా మీరు ప్రయోజనం పొందాలంటే కొన్ని షరతులు ఉన్నాయి. మీరు ఏమైనా తప్పులు చేస్తే కార్డ్ రద్దు లేదా బ్లాక్ అయ్యే అవకాశం ఉంటుంది. దీంతో దరఖాస్తు ఫారం నింపేటప్పుడు చాలా జాగ్రత్తగా ఉండాలి.కేంద్ర ప్రభుత్వం ఆయుష్మాన్ భారత్ పథకాన్ని అమలు చేస్తోన్న విషయం తెలిసిందే. ఈ పథకం ద్వారా ఆర్థికంగా వెనుకబడిన, తక్కువ ఆదాయం గల కుటుంబాలకు రూ.5 లక్షల వరకు ఉచిత వైద్యాన్ని అందిస్తోంది. దేశవ్యాప్తంగా ఉన్న ప్రైవేట్ ఆస్పత్రుల్లో ఉచితంగా ట్రీట్‌మెంట్ చేయించుకోవచ్చు. కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన అర్హతా ప్రమాణాల ఆధారంగా గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని నిర్దిష్ట కుటుంబాలు ఈ పథకం పరిధిలోకి వస్తాయి. ఎప్పటినుంచో ఈ పథకం అమలు అవుతుండగా.. ఎంతోమంది లబ్ది పొందుతున్నారు. కోట్లాది మంది ఆయుష్మాన్ భారత్ హెల్త్ కార్డులు కలిగి ఉన్నారు.

ఈ పథకం కింద అర్హులైన కుటుంబాలు సంవత్సరానికి రూ. 5 లక్షల వరకు ఉచిత వైద్య ప్రయోజనాలను పొందవచ్చు. మీరు ఈ కార్డు కోసం ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ రెండింటిలోనూ దరఖాస్తు చేసుకోవచ్చు. ఆన్‌లైన్‌లోనే మీరు కార్డును డౌన్ లోడ్ చేసుకోవచ్చు.

ఈ పథకం నిబంధనల ప్రకారం 70 సంవత్సరాల కంటే ఎక్కువ వయస్సు ఉన్న ఎవరైనా ఈ పథకం ప్రయోజనాలను ఎలాంటి ఆంక్షలు లేకుండా పొందవచ్చు. మీ వయస్సు 70 సంవత్సరాల కంటే తక్కువ ఉంటే అనేక షరతులను నెరవేర్చాల్సి ఉంటుంది. లేకపోతే మీ కార్డు రద్దు అయ్యే అవకాశం ఉంటుంది. మీరు ఆఫ్‌లైన్ లేదా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకుంటుంటే ఫారమ్‌ను సరిగ్గా నింపాలి. మీరు తప్పుడు సమాచారం అందిస్తే.. భవిష్యత్తులో మీ కార్డు రద్దయ్యే అవకాశం ఉంటుంది. ఆధార్ కార్డులో మీరు ఇచ్చిన మీ పేరు, తండ్రి పేరు, కార్డు నంబర్ వంటి సమాచారం సరిపోలకపోతే కార్డు బ్లాక్ అయ్యే ఛాన్స్ కూడా ఉంటుంది. ఇర రేషన్ కార్డులో ఇచ్చిన అడ్రస్, ఆధార్ కార్డులో ఇచ్చిన అడ్రస్ ఒకేలా ఉండాలి. లేకపోతే కార్డు రద్దు అయ్యే అవకాశముంటుంది. ఇక మీ కుటుంబంలో ఎవరైనా ప్రభుత్వ ఉద్యోగి అయినా, ఇన్‌కమ్ ట్యాక్స్ చెల్లిస్తున్నా. మీ కుటుంబం బలహీన లేదా అసంఘటిత కార్మిక వర్గానికి చెందకపోతే ఈ పథకానికి అనర్హులు.. ఒకసారి దరఖాస్తు చేసుకునేముందు మీ అర్హతలను ఒకసారి పరిశీలించుకోండి. ఆ తర్వాతనే దరఖాస్తు చేసుకోండి.

# క్రీడలు

## కోహ్లీ, రోహిత్ కాదు మావ.. నన్ను భయపెట్టిన భారత బ్యాటర్ అతనే! ఆర్చర్ షాకింగ్ స్టేట్మెంట్



ప్రపంచ క్రికెట్‌లో అత్యంత వేగవంతమైన బౌలర్లలో ఒకడైన జోఫ్రా ఆర్చర్, తనకు అత్యంత కఠినమైన బ్యాటర్ టీమిండియా ప్లేయర్ కేఎల్ రాహుల్ అని వెల్లడించాడు. కోహ్లీ, రోహిత్ శర్మ కాదు, కేఎల్ రాహుల్ తన బౌలింగ్‌ను ఎప్పుడూ సులభంగా ఎదుర్కొనేవాడని ఆర్చర్ తెలిపాడు.ప్రపంచ క్రికెట్‌లో చాలా మంది బౌలర్లకు కనీసం ఒక్క బ్యాటర్‌కైనా బౌలింగ్ వేయడం కష్టంగా ఉంటుంది. ఎంత మంచి బాల్ వేసినా అతను కొట్టేస్తాడు, నా బౌలింగ్‌లో చాలా ఈజీగా ఆడేస్తాడు.. వీడికి బౌలింగ్ చేయడం కష్టం రా బాబు అనే వాళ్లు చాలా మందే ఉన్నారు. సందర్భం వచ్చినప్పుడు తాము ఎదుర్కొన్న అత్యంత కఠినమైన బౌలర్, బ్యాటర్ గురించి ఆటగాళ్లు వెల్లడిస్తుంటారు. తాజాగా ఇంగ్లాండ్ ఫాస్ట్ బౌలర్ జోఫ్రా ఆర్చర్ కూడా ఈ విషయంపై స్పందించాడు. ప్రపంచ క్రికెట్‌లో తన వేగంతో అనేకమంది బ్యాటర్లను భయపెట్టిన బౌలర్ ఆర్చర్, అలాంటి ఆర్చర్‌కు మాత్రం ఓ బ్యాటర్ అంటే భయం. అతనికి బౌలింగ్ చేయడం చాలా టఫ్ అంటూ ఆర్చర్ వెల్లడించాడు. పైగా అతను టీమిండియా ప్లేయర్. అయితే చాలా మంది కోహ్లీనో, రోహిత్ శర్మ అనో అనుకుంటారు. కానీ ఆర్చర్‌ను భయపెట్టింది వాళ్లిద్దరూ కాదు. క్లాసీ బ్యాటర్ కేఎల్ రాహుల్. చాలా స్కిల్ ఉన్న బ్యాటర్ అనే పేరు రాహుల్‌కి ఉంది. ఎలాంటి బౌలింగ్‌నైనా ఈజీగా ఎందుర్కొంటాడు. రాహుల్ తన ప్రైమ్ టైమ్‌లో తనను ఇబ్బంది పెట్టాడని ఆర్చర్ తెలిపాడు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆర్చర్ ఈ విషయాన్ని వెల్లడించాడు. నిజానికి ఇప్పుడే కాదు.. ఓ ఆరేళ్ల క్రితం కూడా ఆర్చర్ రాహుల్ గురించి చెప్పాడు. తాను బౌలింగ్ చేసిన టీ20 బ్యాట్స్‌మెన్‌లలో కేఎల్ రాహుల్ అత్యంత కఠినమైన బ్యాటర్ అని ఆర్చర్ వెల్లడించాడు. 2018, 2019 ఐపీఎల్ సీజన్లలో రాహుల్ కింగ్స్ ౹× పంజాబ్ తరఫున ఆడుతూ తన కెరీర్ పీక్ ఫామ్‌లో ఉన్నాడు. ఆ సమయంలో రాహుల్‌కు బౌలింగ్ చేయడం చాలా కష్టంగా ఉండేదని ఆర్చర్ పేర్కొన్నాడు. 2018 ఐపీఎల్‌లో 38వ మ్యాచ్‌లో రాహుల్ ఆర్చర్‌ను ఎదుర్కొన్నాడు, ఆ మ్యాచ్‌లో 54 బంతుల్లో 84 పరుగులు చేసి నాటౌట్‌గా ఉంటూ పంజాబ్‌ను ఒంటి చేత్తో గెలిపించాడు రాహుల్. తన ఇన్నింగ్స్‌లో రాహుల్ ఆర్చర్ బౌలింగ్‌లో రెండు సిక్సర్లు, మూడు బౌండరీలు బాదాడు. చివరి ఓవర్‌లో కూడా రాహుల్ ఆటను ముగించి, ఎనిమిది బంతులు మిగిలి ఉండగానే పంజాబ్‌కు ఆరు వికెట్ల విజయాన్ని అందించాడు.

## టీమిండియాలోకి వండర్ కిడ్.. రోహిత్ శర్మ అరంగేట్రం చేసిన మైదానంలోనే వైభవ్ సూర్యవంశీ ఎంట్రీ




: టీమిండియా యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ ఐర్లాండ్ పర్యటనలో అంతర్జాతీయ అరంగేట్రానికి సిద్ధమయ్యాడు. విశేషమేమిటంటే రోహిత్ శర్మ 2007లో డెబ్యూ చేసిన బెల్ఫాస్ట్ మైదానంలోనే వైభవ్ కూడా తన తొలి మ్యాచ్ ఆడే అవకాశం ఉండటం ఇప్పుడు క్రికెట్ అభిమానుల్లో భారీ ఆసక్తిని రేకెత్తిస్తోంది.

భారత క్రికెట్ జట్టులో సరికొత్త సంచలనం నడుస్తోంది. అఫ్ఘానిస్థాన్‌తో స్వదేశంలో జరిగిన వన్డే సిరీస్‌ను క్లీన్‌స్వీప్ చేసిన తర్వాత.. టీమిండియా ఇప్పుడు ఐర్లాండ్ పర్యటనకు సిద్ధమైంది. ఈ పర్యటనలో భారత్ రెండు మ్యాచ్‌ల టీ20 సిరీస్ ఆడనుంది. ఈ సిరీస్ కోసం ఎంపిక చేసిన జట్టులో 15 ఏళ్ల యువ బ్యాటర్ వైభవ్ సూర్యవంశీకి చోటు దక్కింది. ఈ పర్యటన ద్వారా టీమిండియాకు కొత్త టీ20 కెప్టెన్ లభించడంతో పాటు, వైభవ్ సూర్యవంశీ అంతర్జాతీయ క్రికెట్లోకి అరంగేట్రం చేయబోతున్నాడు. ఇటీవల ముగిసిన ఐపీఎల్ 2026 సీజన్‌లో వైభవ్ సూర్యవంశీ అద్భుతమైన ఆటతీరుతో కళ్లు చెదిరే ప్రదర్శన చేశాడు. సీజన్ మొత్తం మీద లీగ్‌లో ఏకంగా 700 కంటే ఎక్కువ పరుగులు బాది అందరి దృష్టిని ఆకర్షించాడు. అతనిలోని పవర్‌ఫుల్ హిట్టింగ్ సామర్థ్యాన్ని గుర్తించిన సెలెక్టర్లు.. రాబోయే ఐర్లాండ్ పర్యటనతో పాటు ఆ తర్వాత జరగబోయే ఇంగ్లాండ్ పర్యటనకు సంబంధించిన టీ20 జట్టుకు కూడా వైభవ్‌ను ఎంపిక చేశారు. ఐర్లాండ్‌తో జరిగే మ్యాచ్‌లో అతనికి ప్లేయింగ్ ఎలెవన్‌లో చోటు దక్కితే క్రికెట్ ప్రపంచంలో సరికొత్త చరిత్ర క్రియేట్ అవ్వనుంది. అరంగేట్రంలో ఒక ఆసక్తికరమైన కాకతాళీయం దాగి ఉంది. వైభవ్ సూర్యవంశీ తన కెరీర్ లో మొదటి అంతర్జాతీయ మ్యాచ్‌ను ఐర్లాండ్‌లోని బెల్ఫాస్ట్ నగరంలో ఉన్న సివిల్ సర్వీస్ క్రికెట్ క్లబ్ మైదానంలో ఆడబోతున్నాడు. సరిగ్గా 19 ఏళ్ల క్రితం అంటే 2007వ సంవత్సరంలో భారత దిగ్గజ బ్యాటర్ రోహిత్ శర్మ కూడా తన అంతర్జాతీయ కెరీర్ తొలి వన్డే మ్యాచ్‌ను ఇదే బెల్ఫాస్ట్ మైదానంలో ఐర్లాండ్‌పైనే ఆడాడు. దీంతో రోహిత్ కెరీర్ ప్రారంభమైన పిచ్ పైనే వైభవ్ కెరీర్ కూడా ప్రారంభం కానుండటం విశేషం.రోహిత్ శర్మ 2007లో బెల్ఫాస్ట్‌లో డెబ్యూ చేసినప్పుడు అతనికి బ్యాటింగ్ చేసే అవకాశం రాలేదు. ఆ మ్యాచ్‌లో ఐర్లాండ్ నిర్దేశించిన 194 పరుగుల లక్ష్యాన్ని భారత్ ఓపెనర్లు సౌరవ్ గంగూలీ, గౌతమ్ గంభీర్ అద్భుత ఇన్నింగ్స్‌ల సహాయంతో ఒకే ఒక్క వికెట్ కోల్పోయి ఛేదించడంతో రోహిత్ నాన్-బ్యాటింగ్ డెబ్యూగా మిగిలిపోయింది. కానీ వైభవ్ సూర్యవంశీ విషయంలో అలా జరగదు. ఎందుకంటే వైభవ్ జట్టులో స్పెషలిస్ట్ ఓపెనర్‌గా బరిలోకి దిగుతున్నాడు. కాబట్టి మొదటి మ్యాచ్‌లోనే అతనికి బ్యాటింగ్ చేసే పూర్తి అవకాశం లభిస్తుంది.భారత్ మరియు ఐర్లాండ్ జట్ల మధ్య రెండు మ్యాచ్‌ల టీ20 సిరీస్ జరగనుంది. ఇందులో భాగంగా మొదటి టీ20 మ్యాచ్ జూన్ 26న, రెండో టీ20 మ్యాచ్ జూన్ 28న జరగనున్నాయి. ఈ రెండు మ్యాచ్‌లకు కూడా బెల్ఫాస్ట్ మైదానమే ఆతిథ్యం ఇవ్వనుంది. బెల్ఫాస్ట్ పిచ్ కండిషన్స్ వైభవ్ సూర్యవంశీ ఆడే సూపర్ ఫాస్ట్ ఆటతీరుకు సరిగ్గా సరిపోతాయని టెక్నికల్ విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ మ్యాచ్‌లలో కనుక వైభవ్ రాణిస్తే అతని అంతర్జాతీయ కెరీర్‌కు తిరుగులేని ఆరంభం లభిస్తుంది.

# రైతులకు కేంద్రం భారీ ఊరట..




కిసాన్ క్రెడిట్ కార్డ్ పథకాన్ని ఆర్బీఐ ఎప్పటినుంచో అమలు చేస్తోంది. ఈ పథకం ద్వారా రైతులకు తక్కువ వడ్డీకే రుణాలు అందిస్తోంది. అయితే ఎప్పటికప్పుడు ఈ స్కీమ్‌లో ప్రభుత్వం మార్పులు చేస్తూ వస్తోంది. అందులో భాగంగా మరోసారి ఆర్బీఐ నిబంధనలను సవరించింది.

దేశంలోని రైతులకు పంట సాగు కోసం తక్కువ వడ్డీ రేటుకే బ్యాంకుల నుంచి రుణం అందించేందుకు కిసాన్ క్రెడిట్ కార్డ్ పథకాన్ని ప్రారంభించిన విషయం తెలిసిందే. ఈ పథకం ద్వారా రూ.3 లక్షల వరకు రుణం అందిస్తోంది. సకాలంలో లోన్ చెల్లించినవారికి వడ్డీలో రాయితీ అందిస్తోంది. అంతేకాకుండా ఎలాంటి తాకట్టు అవసరం లేకుండానే ఈ రుణం అందిస్తోంది. ఎప్పటినుంచో ఈ పథకం వర్తింపచేస్తుండగా.. తాజాగా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కిసాన్ క్రెడిట్ కార్డ్ పథకంలో మార్పులు చేసింది. గతంలో ఉన్న రూల్స్‌ను మార్చింది. కొత్త నిబంధనల గురించి ఇక్కడ తెలుసుకుందాం.

**కొత్త రూల్స్ ఇవే**

ఆర్‌బీఐ కమర్షియల్ బ్యాంక్స్- కిసాన్ క్రెడిట్ కార్డ్ స్కీమ్ డైరెక్షన్స్, 2026 పేరుతో కొత్త గైడ్‌లైన్స్‌ను జారీ చేసింది. 2027 జనవరి 1వ తేదీ నుంచి అమల్లోకి వస్తాయని తెలిపింది.ఈ ఏడాది ఫిబ్రవరిలో కేసీసీ పథకంపై ఆర్‌బీఐముసాయిదా మార్గదర్శకాలు విడుదల చేసింది. దీనికి అనుగుణంగా ఇప్పుడు కొత్త నిబంధనలు రిలీజ్ చేశారు. వివిధ వర్గాల నుంచి వచ్చిన సూచనల అనంతరం రిజర్వ్ బ్యాంక్ అనేక నిబంధనలను కొనసాగిస్తూనే.. ఈ గైడ్‌లైన్స్ ఖరారు చేసింది. ఈ పథకం కింద పూచీకత్తు లేకుండా ఇస్తున్న రుణ పరిమితిని పెంచాలనే ప్రతిపాదనను కూడా ఆర్బీఐ పరిశీలించింది. కానీ 2024 డిసెంబర్‌లోనే ఈ పరిమితిని పెంచింది. దీంతో ఇప్పుడు మరోసారి లోన్ లిమిట్ పెంచేందుకు ఆర్బీఐ ఆసక్తి చూపలేదు. వ్యవసాయ అనుబంధ కార్యకలాపాలతో పాటు వ్యవసాయానికి రూ. 2 లక్షల వరకు అందించే రుణం ఎలాంటి పూచీకత్తు, మార్జిన్ మనీ అడగూడదని బ్యాంకులను ఆర్బీఐ ఆదేశించింది. రూ. 2 లక్షలకు మించిన రుణాల విషయంలో నిబంధనలు పాటిస్తూనే బ్యాంకులు తమ అంతర్గత రుణ విధానాలకు అనుగుణంగా పూచీకత్తు, మార్జిన్ అవసరాలను నిర్ధారించుకోవాలని సూచించింది.

**బ్యాంకులకు కీలక ఆదేశాలు జారీ**

పంటలు లేదా పశువులను తాకట్టు పెట్టి రికవరీ ఒప్పందాలతో తీసుకున్న కేసీసీ రుణాలకు కేంద్ర బ్యాంకు అదనపు ఉపశమనం కల్పించింది. ఇలాంటి పరిస్థితుల్లో రూ. 3 లక్షల వరకు ఉన్న రుణాలకు బ్యాంకులు భద్రత అవసరాలను పాటించాలని సూచించింది. పంట సాగు, దాని అనుబంధ వ్యవసాయ కార్యకలాపాల కోసం మంజూరు చేసిన స్వల్పకాలిక రుణ పరిమితులను బ్యాంకులు ఎప్పటికప్పుడు సమీక్షించి పునరుద్ధరించాలని ఆర్బీఐ కోరింది. రుణ పరిమితులు రుణగ్రహీతల అవసరాలకు, మారుతున్న వ్యవసాయ పరిస్థితులకు అనుగుణంగా ఉండేలా చూసుకోవాలని, ప్రతి బ్యాంకు తమ రుణ విధానానికి అనుగుణంగా ఈ సమీక్షలను నిర్వహించాలని రిజర్వ్ బ్యాంక్ ఆదేశాలు జారీ చేసింది.

# పీఎం కిసాన్ నగదు మీ అకౌంట్లో పడలేదా..?

# ఈ నెంబర్‌కు ఫిర్యాదు చేస్తే మీ ప్రాబ్లం క్లియర్..



జూన్ 20వ తేదీన పీఎం కిసాన్ నిధులను కేంద్రం విడుదల చేసింది. దీంతో లబ్ధిదారులైన రైతుల బ్యాంక్ ఖాతాల్లో రూ.2 వేలు జమ అయ్యాయి. అయితే ఈ పథకం నిధులు మీ అకౌంట్లో పడకపోతే సులువుగా ఫిర్యాదు చేయవచ్చు. కారణాలు ఏంటనేది తెలుసుకోవచ్చు.ప్రధాని నరేంద్ర మోదీ జూన్ 20వ తేదీన పీఎం కిసాన్ సమ్మాన్ నిధి పథకం నిధులను విడుదల చేసిన విషయం తెలిసిందే. 23వ విడత కింద ఒక్కో లబ్ధిదారుడి అకౌంట్లో రూ.2 వేల చొప్పున విడుదల చేశారు. 2026-27వ ఆర్థిక సంవత్సరానికి సంబంధించి తొలి విడుదల నగదును కేంద్రం జమ చేసింది. పశ్చిమ బెంగాల్‌లోని తారకేశ్వర్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో మోదీ ఈ నిధులను విడుదల చేశారు. దేశవ్యాప్తంగా 9.44 కోట్లకుపైగా రైతుల బ్యాంక్ ఖాతాల్లో రూ.18,880 కోట్లకుపైగా జమ చేశారు. దీంతో ఈ నిధులు ఇప్పటికే లబ్ధిదారుల బ్యాంక్ అకౌంట్లో పడ్డాయి. పీఎం కిసాన్ పథకం కింద అర్హులైన రైతులకు ఏటా రూ.6 వేల ఆర్థిక సహాయం అందిస్తోన్నారు. రూ. 2 వేల చొప్పున మూడు వాయిదాల్లో అందిస్తున్నారు. ప్రతి నాలుగు నెలలకు ఒకసారి లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలకు నేరుగా వేస్తున్నారు.

**ఈ మిస్టేక్స్ చేస్తే..**

పీఎం కిసాన్ లబ్ధిదారుల జాబితాలో మీ పేరు ఉండి మీకు నిధులు రాలేదా.. అయితే మీరు ఫిర్యాదు చేయవచ్చు. పీఎం కిసాన్ డబ్బులు అందకపోవడానికి అనేక కారణాలు ఉండవచ్చు. ఇ-కేవైసీ పూర్తి చేయకపోవడం, భూమి రికార్డులను ధృవీకరించకపోవడం, దరఖాస్తులో తప్పుడు వ్యక్తిగత లేదా బ్యాంకు వివరాలు అందించడం లాంటి కారణాలతో ఆగిపోయే అవకాశముంది. దీంతో కారణం ఏంటనేది తెలుసుకుని మీ సమస్యను పరిష్కరించుకుంటే నగదు వెంటనే జమ అవుతాయి. ఇంతకు ఎలా ఫిర్యాదు చేయాలనే విషయాలు ఒకసారి చూద్దాం.

లబ్ధిదారుల జాబితాలో మీ పేరు ఉంది అకౌంట్లో డబ్బులు పడకపోతే మీరు ఫిర్యాదు చేయాలి. కారణం తెలుసుకోవడానికి మీరు 18001801551 టోల్ ఫ్రీ నంబర్‌కు కాల్ చేయాలి. సిబ్బంది మీ వివరాలు తెలుసుకుని కారణం ఏంటనేది చెబతారు. ఆ సమస్యను పరిష్కరించుకుంటే మీ ఖాతాల్లో డబ్బులు పడే అవకాశముంటుంది. ఈ కేవైసీ, అప్లికేషన్ అప్‌డేట్‌ల సహాయం కోసం మీరు మీ సమీపంలోని కామన్ సర్వీస్ సెంటర్‌ను సందర్శించవచ్చు. ఆ తర్వాత జ్ఞా+=ూమీ పోర్టల్‌లో ఫిర్యాదు చేయండి. ఒక్కో ఫిర్యాదుకు రుసుము రూ. 50 చెల్లించాలి. మీ వివరాలు సమర్పించి ఫిర్యాదు చేయాలి. అధికారులు ఫిర్యాదును స్వీకరించి పరిశీలిస్తారు. అనంతరం సమస్య ఏంటి.. పరిష్కారం వివరాలను మీ దృష్టికి తీసుకొస్తారు. ఇక ఆఫ్‌లైన్‌లో సమీపంలోని రైతు సేవా కేంద్రం, వ్యవసాయశాఖ అధికారులను సంప్రదించి కారణం ఏంటనేది తెలుసుకోవచ్చు. కాగా కొంతమందికి అర్హత లేకపోయినా తప్పుడు మార్గాల్లో పీఎం కిసాన్ పొందుతున్నట్లు విచారణలో తేలింది.

Printed, Published and Owned by J BHASKER, and Printed at Sunday Printing Press, H.No.361, Bhagyalaxmi Colony, Quthbullapur, MEDCHAL MALKAJGIRI, Telangana- 500054. and Published from H.No.3-87, Gangaram, Marepalli, Kondapur, SANGAREDDY, TELANGANA - 502306.. Editor: J BHASKER. PRGI NO : TGTEL/25/A3369 Email: samastaprakshalanam@gmail.com. Phone No: 9959479375, 9398191920.